అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 2-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 345 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

భ్రమలు కల్పించడానికే...



- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టి, ఓటర్లను భ్రమల్లో పెట్టేదిగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విమర్శించింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్‌ను రూపొందించారని తెలిపింది. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి ప్రయోజనం కల్పించే బడ్జెట్ కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత బడ్జెట్ ...11లో


నిరాశపరిచిన నిర్మలమ్మ బడ్జెట్




అప్పులు - పన్నులే ఆదాయ వనరులు


ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ నిరాశ కలిగించింది. రూ.47.65 లక్షల కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను రూపొందించగా అందులో అత్యధికంగా రక్షణ శాఖకు రూ.6.2 లక్షల కోట్లు కేటాయించారు. ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ఊరట లభించలేదు. గ్రామీణ ఉపాధి హామీ వంటి ముఖ్యమైన పథకాలకు కేటాయింపుల్ని నామమాత్రంగానే పెంచారు. మధ్యంతర బడ్జెట్‌లో ఎన్నికల తాయిలాలు కూడా ప్రకటించకపోవడంతో చప్పగా ఉంది. మరోవైపు దేశంపై అప్పుల భారం రోజురోజుకూ పెరిగిపోతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.168,72,554.17 కోట్ల మేర రుణాలు చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేశారు. ఈ రుణ భారం వచ్చే ఆర్థిక సంవత్సరం చివరికి రూ.183,67,132.46 కోట్లకు చేరుతుందని నిర్మలా సీతారామన్ అంచనా. వీటిలో 2025 మార్చి 31 నాటికి అంతర్గత రుణాలే రూ.177,92,204 కోట్లు ఉంటాయని చెబుతున్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్ను రేట్లలోనూ, ఎగుమతి, దిగుమతి సుంకాల్లోనూ బడ్జెట్‌లో ఎలాంటి మార్పులూ చేయలేదు.

- వేతన జీవులకు లభించని ఊరట
- కీలక రంగాలకు అరకొర నిధులు
- ఉద్యోగ కల్పన ఊసే లేదు
- ఎన్నికల తాయిలాలూ లేవు
- నామమాత్రపు హామీలతో సరి



న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీజేపీకే పట్టం కడతారన్న నమ్మకంతో ఆర్థిక మంత్రి ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రధానంగా నాలుగు వర్గాలపై దృష్టి సారించారు. తన దృష్టిలో ఈ నాలుగే అతి పెద్ద కులాలని ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకొని పేదలు, మహిళలు, యువత, రైతుల కోసం కొన్ని పథకాలు, కార్యక్రమాలు ప్రకటించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని పలు సర్వేలు చెబుతున్నప్పటికీ దానిపై ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఉపాధి ...11లో





తెలంగాణకు గుండుసున్నా..

- విభజన హామీల ఊసేలేని కేంద్ర బడ్జెట్
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారం ఉక్కుకు దిక్కేలేదు
- ఎన్నికల వేళా రాష్ట్రానికి రిక్తహస్తమే వివరాలు 10లో

పెరిగిన దేశం అప్పు

- ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లు పెరిగిన రుణం

వివరాలు 3లో

కేంద్ర పన్నుల్లో వాటా కింద తెలంగాణకు రూ.25,639 కోట్లు

- ఏపీకి రూ.49,364 కోట్లు

మోడీ మార్క్ 'అభివృద్ధి నమూనా' !



- పేదలను పీల్చి పిప్పిచేస్తూ ధనవంతులను మరింత సంపన్నులను చేస్తున్నారు : సీపీఐ(ఎం) విమర్శ

న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ గురించి ఎంతలా గొప్పలు చెప్పినా 2024-25 సంవత్సరానికి కేంద్రం గురువారం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ దేశ కార్మికవర్గం ఎదుర్కొంటున్న దుర్భరమైన ఆర్థిక పరిస్థితులను బహిర్గతం చేసింది. ధనవంతులను మరింత సంపన్నులుగా, పేదలను మరింత నిరుపేదలుగా తయారుచేసేందుకు దుర్మార్గపూరితమైన మోడీ ప్రభుత్వ మార్క్ 'అభివృద్ధి' నమూనా ...10లో

భారత భవిష్యత్‌ను రూపొందించే బడ్జెట్ : ప్రధాని మోడీ



"మధ్యంతర బడ్జెట్ అభివృద్ధి చెందిన భారతదేశ (డెవలప్డ్ ఇండియా) పునాదిని బలోపేతం చేసే హామీని అందిస్తుంది. యువత, పేద, మహిళలు, రైతులు అనే డెవలప్డ్ ఇండియా నాలుగు స్తంభాలకు సాధికారతనిస్తుంది. ఇది భారత భవిష్యత్‌ను రూపొందించే బడ్జెట్. ఈ బడ్జెట్‌లో మొత్తం వ్యయం చారిత్రకంగా రూ.11,11,111 కోట్లకు పెరిగింది. బడ్జెట్ 21వ శతాబ్దపు ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో పాటు భారత్‌లోని యువతకు లక్షలాది కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది"

శ్వేత పత్రాన్ని స్వాగతిస్తున్నాం : చిదంబరం



2014కు ముందు ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగంపై ప్రభుత్వం శ్వేత పత్రంతో ముందుకు వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సందర్భంలో అన్నారు. అయితే, శ్వేత పత్రాన్ని స్వాగతిస్తున్నామనీ, అది వచ్చినపుడు దానిపై స్పందిస్తామని చిదంబరం తెలిపారు.

ఇది బీజేపీ ఫేర్‌వెల్ బడ్జెట్ : అఖిలేశ్ యాదవ్



ఇది బీజేపీ ప్రభుత్వ ఫేర్‌వెల్ బడ్జెట్ అని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పీ) అధినేత, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ అన్నారు. దశాబ్ద కాలం పాలనలో ప్రజా వ్యతిరేక బడ్జెట్‌లతో కేంద్రం షేమ్‌ఫుల్ రికార్డును సృష్టించిందని విమర్శించారు. ఈ రికార్డు బ్రేక్ కాదనీ, ఎందుకంటే సానుకూల ప్రభుత్వం ఏర్పాటయ్యే సమయం ఆసన్నమైందని తెలిపారు.

కేఆర్ఎంబీ చేతికి సాగర్, శ్రీశైలం !

తెలంగాణ, ఏపీ అంగీకారం

- 50 శాతం వాటాకు కట్టుబడి ఉన్నాం : తెలంగాణ ఈఎన్సీ మురళీధర్
- అప్పగింతకు ఓకే: ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పగిస్తూ తెలంగాణ, ఏపీ అంగీకరించాయి. కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశం జరిగింది. ఇందులో కేఆర్ఎంబీ అధికారులు తెలంగాణ, ఏపీ సాగునీటి శాఖ ఈఎన్సీలు పాల్గొన్నారు. దాదాపు రెండు గంటలపాటు భేటీ సాగింది. ఈ భేటీలో కష్ణాబోర్డు ప్రాజెక్టుల ఆపరేషన్‌కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒప్పుకున్నాయి. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీదే నిర్ణయమని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు తమ తమ ప్రభుత్వాల అభిప్రాయాలు తెలియజేసినట్టు తెలిసింది. ఇరు రాష్ట్రాల మధ్య ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు బోర్డు ప్రత్యేక దృష్టిపెట్టనుంది. సాగర్‌ను తెలంగాణ సిబ్బంది, శ్రీశైలంను ఏపీ సిబ్బంది ద్వారా బోర్డు పర్యవేక్షణ చేయనుంది. ఈమేరకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

బోర్డుకు లేఖలు రాశాం : తెలంగాణ ఈఎన్సీ మురళీధర్

ఈ సందర్భంగా తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ...11లో

త్వరలో మరో రెండు గ్యారంటీలు

అమలుకు ఓటాన్ అకౌంట్లోనే నిధుల కేటాయింపు

- అర్హులందరికీ లబ్ది చేకూరేలా పథకాల అమలు
- అర్హులెవ్వరికీ నష్టం జరగకుండా చర్యలు : ప్రజా పాలన దరఖాస్తుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామనీ, త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం హైదరాబాద్ సచివాలయంలో క్యాబినేట్ సబ్ కమిటీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. వీటి అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ...11లో

నేడు ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి



- సీఎం హోదాలో తొలిసారి జిల్లా పర్యటన
- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ సమాయత్తం వివరాలు 11లో

కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనే నేను..



- ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్... గజ్వేల్ ఎమ్మెల్యేగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ సీఎం... వీల్‌చైర్‌లో వస్తారని అందరూ భావించారు. కానీ ఆయన కారు దిగి, చేతికర్ర సాయంతో స్పీకర్ ...10లో

కదంతొక్కిన విద్యార్థి లోకం



- ఎన్ఈపీని తిరస్కరించాలి, విద్యరంగాన్ని కాపాడాలి
- ర్యాలీని ప్రారంభించిన మంత్రి ఉదయనిధి స్టాలిన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ని వ్యతిరేకిస్తూ తమిళనాడులోని చెన్నైలో విద్యార్థి లోకం కదంతొక్కారు. దేశంలోని దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం 'ఎన్ఈపీని ...10లో

నేటి నుంచే ప్రత్యేక పాలన

గెజిటెడ్ అధికారులకు బాధ్యతల అప్పగింత


- ముగిసిన సర్పంచుల పదవీకాలం
- ప్రత్యేకాధికారులకు, గ్రామ కార్యదర్శులకు జాయింట్ చెక్‌పవర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని 12,679 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పాలన అమల్లోకి రానున్నది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ప్రత్యేకాధికారులను నియమిస్తున్నట్టు ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ ఆఫీసర్లను నియమిస్తూ గ్రామాల వారీగా జాబితాను కలెక్టర్లు విడుదల చేశారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారి జాబితాలో తహశీల్దార్లు, డిప్యూటీ, నాయబ్ తహశీల్దార్లు, ఎమ్‌పీడీఓ, ఎమ్‌పీఓ, ఏఈ(పీఆర్), డిప్యూటీ ఈఈ(పీఆర్), తహశీల్దార్లు, ఎమ్ఏఓ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు(వెటర్నరీ డాక్టర్లు), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఐబీ ఏఈఈ, డీఈఈలు, మిషన్ భగీరథ అధికారులు, ఎమ్ఈఓలు ఉన్నారు. అన్ని గ్రామాలకు గెజిటెడ్ అధికారులను నియమించే వెసులుబాటు లేకపోవడంతో రెండు, మూడు గ్రామాలకు ఒక అధికారిని నియమించారు. మేజర్ గ్రామ పంచాయతీలకు ఎక్కువగా ఎమ్‌పీడీఓలు, తహసీల్దార్లు, పంచాయతీరాజ్ శాఖ మండల అధికారి ఉన్నారు. ప్రత్యేకాధికారులకు, గ్రామ కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్ ఉంటుంది. సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి ఒకటో తేదీతో ముగిసిన విషయం తెలిసిందే. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018లో సెక్షన్ 136(3)(3) ప్రకారం శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారులు పాలనాధికారాలను కలిగి ఉంటారు. సర్పంచుల నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన డిజిటల్ కీలు, చెక్కుబుక్కులను, ఇతర రికార్డులను గ్రామ కార్యదర్శులు గురువారం సాయంత్రమే స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా రికార్డులు, డిజిటల్ కీలు ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం ...10లో

ప్రమాణస్వీకారంలో ఆలస్యమెందుకు?



జార్ఖండ్ గవర్నర్‌పై కాంగ్రెస్ మండిపాటు

- బీహార్‌లో గంటల్లోనే చేయించారు కదా అని నిలదీత

న్యూఢిల్లీ : జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా ఛాంపై సొరేన్‌తో ప్రమాణస్వీకారం చేయించడంలో జరుగుతున్న జాప్యంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పొరుగున ఉన్న బీహార్‌లో నితీష్ కుమార్‌తో ప్రమాణస్వీకారం చేయించడంలో ప్రదర్శించిన వేగం జార్ఖండ్‌లో ఎందుకు కన్పించడం లేదని ప్రశ్నించింది. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీ గురువారం విలేకరులతో మాట్లాడుతూ 'హేమంత్ సొరేన్ ఎన్డీఏలో చేరి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది. బీజేపీ వాషింగ్ మిషన్లో ఆయన శుభ్రపడే వారు. ప్రపంచంలోనే అత్యంత పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాన్ని మన దేశంలో బీజేపీ స్థాపించింది. అక్కడ ఒకే ఒక అంశంపై పీహెచ్‌డీలు, పోస్ట్ డాక్టరేట్లు ఇస్తారు. అదేమంటే ఎన్నికైన ప్రభుత్వాలను ఎలా కూల్చేయాలి, ఎన్నికైన ప్రభుత్వాలను ఎలా మైనారిటీలో పడేయాలి, ఫిరాయింపుల్ని ఎలా ప్రోత్సహించాలి, ఈ చర్యలకు ఎలా ప్రేరణ కలిగించాలి అనేదే ఆ అంశం' అని ఎద్దేవా చేశారు.

హేమంత్ సొరేన్ రాజీనామా అనంతరం జార్ఖండ్‌పై అనేక గంటలుగా నిశ్శబ్దత ...11లో



అరెస్టును సవాలు చేస్తూ..

- సుప్రీం తలుపు తట్టిన సోరేన్
- నేడు విచారణ

న్యూఢిల్లీ : భూ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తనను అరెస్ట్ చేయడాన్ని సవాలు చేస్తూ జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యవసరంగా విచారణ జరపాలని సొరేన్ తరపు వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును అభ్యర్థించారు. సొరేన్ పిటిషన్‌పై ...11లో

ప్రజల ఆశయాలు.. ఆకాంక్షలే లక్ష్యం

మంత్రి సీతక్క

నవతెలంగాణ-హాజీపూర్

ఓట్ల కోసం, అధికారం కోసం బీఆర్ఎస్ తరహాలో కుటిల రాజకీయాలు చేయబోమని, ప్రజల ఆకాంక్షలు, ఆశయా లను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మహిళా, శిశు సంక్షేమ, పంచా యతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అనసూయ అన్నారు. ఇంద్రవెల్లిలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్తూ గురువారం మార్గమధ్యలో మంచిర్యాల లోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో మంత్రి మీడియా సమావేశం లో మాట్లాడారు. ప్రజల సమస్యలను పరి ష్కరించాల్సిన కేసీఆర్ హంగు,ఆర్భాటాల కు.. దేశ రాజకీయాలు అంటూ హంగామా చేశారని విమర్శించారు. ప్రగతి భవన్, సెక్రటేరియెట్ లాంటి సౌదాలు నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశార న్నారు. మారుమూల గ్రామాల్లో, తండాల్లో, ఆదివాసీ ప్రాంతాల్లో వారి జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకునే ప్రయత్నం చేయలేదని విమ ర్శించారు. కోదండరామ్ లాంటి ఉద్యమ కారునికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఎందుకు అక్కసు వెల్ల గక్కుతున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో సాగర హారంలో లక్షలాది మందిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఆంధ్ర పాలకుల గుండెల్లో దడ పుట్టించింది కోదండరామ్ కాదా అని నిలదీశారు. తెలంగాణ త్యాగధనులను వాడుకొని వదిలిపెట్టే తత్వం బీఆర్ఎస్‌ది అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి ఉండేదని..



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదో తేదీలోపే అందరికీ జీతాలు ఖాతాలో పడుతున్నాయని చెప్పారు. ప్రశ్నించే తెలంగాణ ఉద్యమ కారుల గొంతు నొక్కడంతోపాటు ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పేరును శాశ్వతంగా రూపుమాపడానికి కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి చేతులు కాల్చుకున్నారన్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు.. నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి అమీర్‌పేట్ ధరంకరం రోడ్డులో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో కారు డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్విఫ్ట్ డిజైర్ కారులో సునీల్ అనే వ్యక్తి, సోదరుడు, స్నేహితునితో కలిసి అమీర్‌పేట్ గురుగోవింద్ స్టేడియం నుంచి ప్రధాన రహదారి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సునీల్ ఒక్కసారిగా పొర పాటున హ్యాండ్ బ్రేక్ వేశాడు. దాంతో వేగంగా ఉన్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఆటో డ్రైవర్‌తోపాటు అందులో ఉన్న వ్యక్తులకు, కారు



డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారందరినీ సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలిం చారు. ఘటన స్థలానికి చేరుకున్న సంజీవ రెడ్డినగర్ పోలీసులు.. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పశుసంవర్ధక కార్యాలయానికి తాళం

గొర్రెల పంపిణీ చేపట్టాలని లబ్దిదారుల డిమాండ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డీడీలు చెల్లించి, రెండెండ్లు కావస్తున్నా పంపిణీ మాత్రం చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు గణేష్ మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల కోసం డీడీలను చెల్లించినా ఇప్పటి వరకు తమకు యూనిట్లను కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింద న్నారు. వెంటనే తమ సమస్యను పరిష్కరించేలా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లికి వచ్చే సీఎం రేవంత్‌రెడ్డికి తమ సమస్యలను విన్నవిస్తామని తెలిపారు. అయినా ఎలాంటి స్పందన రాకుంటే అవరసమైతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, ఆందోళన విషయం తెలుసుకున్న జేడీ సుధాకర్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. డీడీలు చెల్లించిన వారికి యూనిట్లను మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం వద్ద ఈ విషయం పెండింగ్‌లో ఉందని, అక్కడి నుంచి సమాధానం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేయడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘువీర్, హన్మండ్లు యాదవ్, నాయకులు గణేష్, ప్రఫూల్ యాదవ్, రాముయాదవ్, వేణుగోపాల్ యాదవ్, రవికాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రిటైల్ బంక్‌లుగా.. కన్జ్యూమర్ పెట్రోలు బంక్‌లు

పార్లమెంటు ఎన్నికలకు ముందే ప్రారంభం కానున్న పీఏసీఎస్ పెట్రోల్ బంక్‌లు

ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ ఎత్తుగడ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఏడాదిన్నర కాలంగా మూతబడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కన్జ్యూమర్ పెట్రోల్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో రైతుల ఓట్లను రాబట్టుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. కేంద్ర సహకార సంఘాల శాఖ మంత్రి అమిత్ షా 'సహకార సమృద్ధి యోజన' పథకం కింద కన్జ్యూమర్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నష్టాల్లో కూరుకుపోయిన వ్యవసాయ సహకార సంఘాలను లాభాల బాటలో నడిపించడం కోసమే ఆప్కాబ్ పెట్రోల్ బంక్‌ల స్థాపన వైపు వ్యవసాయ సహకార సంఘాలను ప్రోత్సహిస్తున్నట్టుగా కేంద్రం చెబుతోంది.

ఈ నేపథ్యంలో ఆప్కాబ్ కృషి మేరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 300 పీఏసీఎస్‌లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థాన్ నారాయణపురం, మోత్కూర్, చందుపట్ల, అమ్మనబోలు, పోచంపల్లి, రామన్నపేటతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 20 సహకార సంఘాలు పెట్రోల్ బంక్‌లను స్థాపించాయి. వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఉపయోగించే ట్రాక్టర్, మోటార్ సైకిళ్లకు రిటైల్ బంకుల కంటే ఒక రూపాయి తక్కువ ధరకే డీజిల్, పెట్రోల్ సరఫరా చేయనున్నట్టు ఆయా సహకార సంఘ అధ్యక్షులు చెప్పారు. కానీ బంక్‌ల నిర్వహణ కొనసాగేటప్పటికీ రిటైల్



బంక్‌లకు వచ్చే ధర కంటే పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కన్జ్యూమర్ బంక్ నిర్వాహకులు అదనపు ధరకు డీజిల్, పెట్రోల్ కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక నష్టాలకు గురైన సహకార సంఘాలు నడపలేని స్థితిలో ఏడాదిన్నర కాలంగా మూతపడి ఉన్నాయి. తాజాగా పార్లమెంట్ ఎన్నికలకు ముందే వాటిని ప్రారంభించాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.

అతి త్వరలో తిరిగి ప్రారంభిస్తాం



వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్జ్యూమర్ పెట్రోల్ బంక్‌లను రిటైల్ బంక్‌లుగా మార్చాలని ఏడాదిన్నర కాలంగా కేంద్ర ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్ర సహకార సమృద్ధి యోజన పథకం తీసుకువచ్చింది. ఆయాశాకాధికారులకు సైతం ఆదేశాలు పంపింది. మూతపడ్డ పీఏసీఎస్ బంకులు తొందరలోనే తెరుచుకుంటాయి.

జక్కిడి జంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్, నారాయణపురం

6న జీఆర్ఎంబీ భేటి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గోదావరి నదీ యాజ మాన్య బోర్డు (జీఆర్ఎంబీ) 15వ సమావేశం ఈనెల ఆరు న హైదరాబాద్‌లో జరగ నుంది.

ఈమేరకు గురువారం జీఆర్ఎంబీ సభ్య కార్యదర్శి తెలంగాణ సాగునీటి శాఖకు నోటీసులు పంపారు. ఇప్పటికే ప్రతిపాదించిన ఏజెండాపై సమావేశంలో చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు.

జలసౌధలో ఉదయం 11 గంటలక సమావేశం ప్రారంభమవుతుందని సభ్యకార్యదర్శి నోటీసుల్లో పేర్కొన్నారు.

శ్రామిక మహిళా హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి

ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

- వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ (సీఐటీయూ) జాతీయ కన్వీనర్ ఏఆర్ సింధు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కనీస వేతనాలు, నిరుద్యోగం, అధిక ధరల వంటి సమస్యలతో దేశంలోని శ్రామిక మహిళా హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని, ఈ వినాశకర విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ (సీఐటీయూ) జాతీయ కన్వీనర్ ఏఆర్ సింధు పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని బాలవికాస్ లో జరిగిన సీఐటీయూ జాతీయ వర్కింగ్



కమిటీ సమావేశాల సందర్భంగా నిర్వహించిన వర్కింగ్ ఉమెన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పని ప్రదేశాలన్నిటిలోనూ విస్తృతంగా జరపాలని కోరారు.

ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం శ్రామిక మహిళల జీవితాలను ప్రభావితం చేస్తున్న సమస్యలను పక్కదారి పట్టిం చేందుకు హిందూ మతతత్వవాదాన్ని, భావోద్వేగాలను, వైషమ్యాలను రెచ్చగొడు తోందని విమర్శించారు. మనువాదంతో మహిళల హక్కులకు భంగం కలిగిస్తున్న దన్నారు. ఈ పరిస్థితుల్లో ఐక్యతతో భవిష్య పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళలకు పిలుపునిచ్చారు. నర్సికొట్టే అమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జాతీయ అధ్యక్షులు కే.హేమలత, జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, జాతీయ కోశాధికారి ఎం.సాయి బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జే.వెంకటేష్, రాగుల రమేష్, తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా నాయకులు ఎస్‌వీ రమ, పి.జయలక్ష్మి, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు టి.ఉప్పలయ్య, గాదె ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల ఆఫీసులకు మంత్రి పొంగులేటి

సీపీఐ, టీడీపీ, ప్రజాపంథా కార్యాలయాల సందర్శన

- అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతిచ్చినందుకు కృతజ్ఞతలు
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ మద్దతు కోసం విజ్ఞప్తి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పార్టీల కార్యాలయాలను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఆయా పార్టీల నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఖమ్మంలోని సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, టీడీపీ కార్యాలయాలను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకూ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం నిద్రపోకుండా పనిచేసిన పలు పార్టీల కార్యకర్తల పనితీరు, వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. తమకు సహకరించిన వాళ్లను మరిచిపోమని, ప్రజల అవసరం కోసం తామెప్పుడు తమతోనే ఉంటామని తెలిపారు. చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని స్పష్టం చేశారు. వందకు వందశాతం అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. అంతకుముందు టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఆయనతో కలిసి పార్టీ కార్యాలయాలకు వెళ్లారు. పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చావా శివరామకృష్ణ, బర్రా రాజశేఖర్, మహ్మద్ జావీద్, బాగం హేమంతరావు, మౌలాన, పోటు రంగారావు, గోకినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మేడారం జాతర నేపథ్యంలో

పర్యావరణ రుసుం నిలిపివేత: మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడారం జాతరకు నేపథ్యంలో ఏటూరు నాగారం అభయారణ్యంలో వాహనాల నుంచి వసూలు చేసి పర్యావరణ రుసుము(ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఫీజు)ను ఫిబ్రవరి రెండో తేదీ నుంచి 29 తేదీ వరకు నిలిపేస్తున్నట్టు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గురువారం ఈ నేపథ్యంలోనే ఏటూరు నాగారం అభయారణ్యంలో పర్యావరణ రుసుంను వసూలు చేయొద్దని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎమ్.సి.పర్గెయిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా అటవీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది.

పర్యావరణ రుసుము మినహాయింపు వల్ల జాతరకు వచ్చే వాహనాల రద్దీని నియంత్రించేందుకు కొంత మేర దోహపడనున్నది. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం మీదుగా వెళ్లే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తున్నది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్‌ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తున్నది. అయితే వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపే యనున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలనీ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

సబ్సిడీలకు కోతలు

ఆహారం, గ్యాస్, పెట్రోల్, యూరియా వంటి ఎరువులకు తగ్గిన కేటాయింపులు





అంగన్‌వాడీలు, పంట బీమాకు కోత
ఉపాధి హామీ, పీఎం కిసాన్‌కు పెంపు లేదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర బడ్జెట్‌లో సామాన్య, పేదలు, రైతులకు సంబంధించిన వాటిపై కేంద్ర ప్రభుత్వం కోత విధించింది. ఆహారం, వంటగ్యాస్, పెట్రోలియం, యూరియా వంటి ఎరువులకు బడ్జెట్ కేటాయింపులు తగ్గాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో సామాన్య, పేద ప్రజలకు ఎటువంటి ఉపశమనం కలగలేదు. పైగా ఆయా వర్గాలకు సంబంధించిన రంగాల కేటాయింపుల్లో కోత విధించారు. ఆహారానికి సంబంధించి 2022-23 బడ్జెట్‌లో రూ.2,72,802 కోట్లు కేటాయించగా, 2022-23లో దాన్ని రూ.2,12,332 కోట్లకు తగ్గించారు. దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.2,05,250 కోట్లకు తగ్గించారు. ప్రజా పంపిణీకి 2023-24లో రూ 137.36 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.106.73 కోట్లకు తగ్గించారు. గ్యాస్ సబ్సిడీకి 2023-24లో రూ 12,240 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.11,925.01 కోట్లకు తగ్గించారు.

పెట్రోలియంకు సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.12,240 కోట్లు కేటాయించగా, దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.11,925 కోట్లకు తగ్గించారు. రైతులకు సంబంధించిన ముఖ్యమైన ఎరువులకు 2022-23 బడ్జెట్‌లో రూ. 2,51,339 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ.1,88,894 కోట్లకు తగ్గించారు. దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.1,64,000 కోట్లకు తగ్గించారు. అందులోనూ యూరియాకు 2022-23 బడ్జెట్‌లో రూ.1,65,217 కోట్లు కేటాయించగా, 2023-24లో దాన్ని రూ.1,31,100 కోట్లకు తగ్గించారు. 2024-25 బడ్జెట్‌లో రూ.1,19,000 కోట్లకు తగ్గించారు. పంటల బీమా పథకానికి సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.15,000 కోట్లు కేటాయించగా, దాన్ని 2024-25 బడ్జెట్‌లో రూ.14,600 కోట్లకు తగ్గించారు.

నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్ హెచ్ఎం)కు కేటాయింపులే లేవు. స్మార్ట్ సిటీలకు 2023-24లో రూ 13,200 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.10,400 కోట్లకు తగ్గించారు. అంగన్‌వాడీలకు 2023-24లో రూ 21,523 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.21,200 కోట్లకు తగ్గించారు. అంటే రూ. 323 కోట్లు తగ్గించారు. మహిళా భద్రత పథకాల కేటాయింపుల్లో భారీ కోత విధించారు. 2023-24లో రూ 1,009 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.155 కోట్లకు తగ్గించారు.

ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులకు సంబంధించి 2023-24 బడ్జెట్‌లో రూ.34,354 కోట్లు కేటాయించగా, దాన్ని సవరించిన అంచనాల్లో రూ.32,800 కోట్లకు తగ్గించారు. 2024-25 బడ్జెట్‌లో రూ.31,107 కోట్లకు తగ్గించారు. అంటే రూ.3,247 కోట్లు తగ్గించారు. కోల్ ఇండియా లిమిటెడ్‌కు భారీ కోత పడింది. 2023-24లో రూ 16,500 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.15,500 కోట్లకు తగ్గించారు. ఎన్ఎల్సి ఇండియా లిమిటెడ్‌కు 2023-24లో రూ 2,880 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2,429 కోట్లకు తగ్గించారు.

సాంస్కృతిక పథకాలకు 2023-24లో రూ 808.77 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.520.24 కోట్లకు తగ్గించారు. అకాడమీ, మ్యూజియంలకు బడ్జెట్‌లో కోత విధించారు. అకాడమీలకు సంబంధించి 2023-24లో రూ.435.45 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.389.37 కోట్లకు తగ్గించారు. మ్యూజియంలకు సంబంధించి 2023-24లో రూ 389.40 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.373.70 కోట్లకు తగ్గించారు. పిఎంకిసాన్, ఉపాధి హామీకి ఎటువంటి పెంపుదల లేదు. గతంలో కేటాయించిన వాటినే కాపీ, పేస్టు చేశారు.

పెరిగిన దేశం అప్పు

ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లు పెరిగిన రుణం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రభుత్వ హయాంలో అప్పు విపరీతంగా పెరిగిపోతున్నది. ఆరేండ్లలో దాదాపు రూ.82 లక్షల కోట్లకు అప్పు పెరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ అప్పులు బహిర్గతమయ్యాయి. 2024 మార్చి 31 నాటికి రూ.168,72,554.16 కోట్లు అప్పు ఉంటే, 2025 మార్చి 31 నాటికి అది కాస్తా రూ. 183,67,132.46 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసింది. అంటే ఏడాదిలోనే రూ.14,94,577.85 కోట్ల అప్పు పెరుగుతుందని ప్రభుత్వ బడ్జెట్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 2019-20లో రూ.101,98,173.64 కోట్ల అప్పు ఉంటే, అదికాస్తా 2024-25 నాటికి రూ.183,67,132.46 కోట్లకు పెరగనున్నది. అంటే, రూ.81,68,958.81 కోట్ల అప్పు పెరిగింది.



2024 మార్చి 31 నాటికి..

దేశీయ అప్పు	: రూ.163,35,070.06 కోట్లు
విదేశీ అప్పు	: రూ.5,37,484.10 కోట్లు
మొత్తం	: రూ.168,72,554.16 కోట్లు

2025 మార్చి 31 నాటికి..

దేశీయ అప్పు	: రూ.177,92,204.95 కోట్లు
విదేశీ అప్పు	: రూ.5,74,927.51 కోట్లు
మొత్తం	: రూ.183,67,132.46 కోట్లు

ఆరేండ్లలో పెరిగిన అప్పుల వివరాలు

ఏడాది	అప్పు (కోట్లల్లో)
2019-20	రూ.101,98,173.64
2020-21	రూ.120,58,987.40
2021-22	రూ.135,45,605.78
2022-23	రూ. 152,23,605.78
2023-24	రూ.168,72,554.16
2024-25	రూ.183,67,132.46

కేంద్ర పన్నుల్లో వాటా కింద

తెలంగాణకు రూ.25,639 కోట్లు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర పన్నుల్లో వాటా కింద తెలంగాణకు రూ.25,639 కోట్లు రానున్నాయి. అందులో కార్పొరేట్ పన్ను రూ.8,051.77 కోట్లు, ఆదాయపు పన్ను రూ.8,872.10 కోట్లు, సంపద పన్ను - 0.26 కోట్లు, సెంట్రల్ జీఎస్టీ రూ.7,838.82 కోట్లు, కస్టమ్స్ రూ.523.20 కోట్లు, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ రూ.312.84 కోట్లు, సర్వీస్ టాక్స్ రూ.0.86 కోట్లు, ఇతర పన్నులు, డ్యూటీలు కలిపి రూ.40.51 కోట్లు తెలంగాణకు రానున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌కు.. రూ.49,364 కోట్లు



ఆంధ్రప్రదేశ్‌కు రూ.49,364.61కోట్లు (4.047శాతం) రానుంది. అందులో కార్పొరేట్ పన్ను రూ.15,502.14 కోట్లు, ఆదాయపు పన్ను రూ.17,081.54 కోట్లు, సంపద పన్ను - 0.50 కోట్లు, సెంట్రల్ జీఎస్టీ రూ.15,092.15 కోట్లు, కస్టమ్స్ రూ.1,007.31 కోట్లు, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ రూ.602.32 కోట్లు, సర్వీస్ టాక్స్ రూ.1.66 కోట్లు, ఇతర పన్నులు, డ్యూటీలు కలిపి రూ.77.99 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నాయి. అలాగే.. కేంద్ర పన్నుల్లో ఉత్తరప్రదేశ్ (రూ. 2,18,816.84 కోట్లు), బీహార్ (రూ. 1,22,685.76 కోట్లు), మధ్యప్రదేశ్ (రూ.95,752.96 కోట్లు), పశ్చిమ బెంగాల్ (రూ. 91,764.26 కోట్లు), మహారాష్ట్ర (రూ. 7,053.69 కోట్లు), రాజస్థాన్ (రూ. 73,504.11 కోట్లు) రాష్ట్రాలకు అత్యధిక వాటా వెళ్తుంది.



కేటాయింపులు ఇలా..

- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వేశాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు
- ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు
- కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు
- ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు
- సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు
- సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు
- గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు

బడ్జెట్‌పై ఐద్వా అసంతృప్తి

మహిళా సాధికారతపై మోసపూరిత ప్రకటనలని విమర్శ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ పట్ల ఐద్వా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇది, ఎన్నికల ముందు ప్రచార పత్రం తప్ప మరొకటి కాదని విమర్శించింది. మహిళా సాధికారతలో విజయాల గురించి ఈ ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న ప్రచారాన్ని మహిళల ఉపాధి అవకాశాలు క్షీణించడం, కొనసాగుతున్న ఆర్థిక దుస్థితి, పెరుగుతున్న ఆకలి వంటి వాటిల్లో చూడాలని ఐద్వా పేర్కొంది. ఇవన్నీ కలిసి మహిళల జీవితాల్లో అంతులేని కష్టాలను నింపుతున్నాయని పేర్కొంది. ఆర్థిక మంత్రి వాస్తవిక పరిస్థితులను గమనంలోకి తీసుకోవాలని, మహిళలను మోసం చేయడాన్ని ఆపాలని ఐద్వా కోరింది. 2014-2021 మధ్య కాలంలో మహిళా కార్మికుల ఆత్మహత్యలు 137శాతం పెరిగాయని తెలిపింది. మహిళల సాధికారత అనేది పెట్టుబడులపై కాదని, ఫలితాలపై ఆధారపడి వుంటుందని ఆర్థిక మంత్రి వ్యాఖ్యానించారని, అంటే దానర్థం మహిళాభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు కీలకం కాదని చెప్పకనే చెబుతున్నారని విమర్శించింది. మహిళా లబ్దిదారుల సంఖ్య గణనీయంగా వున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ గురించి అస్సలు ప్రస్తావనే లేదని, ఈ పథకాన్ని మొత్తంగా నిలిపివేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని స్పష్టమవుతోందని ఐద్వా పేర్కొంది. గత బడ్జెట్‌లో ప్రకటించిన బాలికల పొదుపు మొత్తాల పథకం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. పైగా జన ధన్ పథకంలో మోసాల గురించి కాగ్ బట్టబయలు చేసింది. అటువంటపుడు ఈ పథకాల గురించి మహిళా సాధికారత అంటూ ఈ ప్రభుత్వం చేసుకునే ప్రచారం ఏ మాత్రమూ సరికాదని ఐద్వా పేర్కొంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, మూడుసార్లు తలాక్ బిల్లును ఆమోదించడాన్ని నారీ శక్తిగా ప్రభుత్వం చెప్పుకుంటోంది. గతంలో వీటిపై ఐద్వా తీవ్రమైన విమర్శలు చేసిందని, ఇకపై కూడా ఈ ప్రభుత్వ మహిళా వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేస్తామని తెలిపింది. రాబోయే ఎన్నికల్లో ఈ నిరంకుశ, మనువాదీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజాతంత్ర శక్తులు, మహిళలు ఏకం కావాలని పిలుపిచ్చింది.

అబద్ధాల బడ్జెట్ : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగంపై అబద్దాలతో కూడిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ఉన్నత విద్యారంగంలో 28 శాతం విద్యార్థినీల నమోదు పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజినీరింగ్, మెడికల్ విభాగాల్లో వారి చేరిక 43 శాతంగా ఉందనడం హాస్యాస్పదంగా ఉందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అధికారం చేపట్టాక విద్యార్థినీలు చదువులకు దూరమయ్యారని విమర్శించారు. కేంద్రం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, కేంద్రీయ పాఠశాలల్లో, నవోదయాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి ఎనిమిది కోట్ల మందిని స్కిల్ యువతగా తీర్చిదిద్దామన్నారని వివరించారు. పదేండ్లలో ఎన్ని లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో కేంద్రం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నూతన ఐటీఐలు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేసినట్టు గొప్పలు చెప్పారని తెలిపారు. కానీ ఆయా కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వమే 390కి పైగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులిచ్చి ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసిందని తెలిపారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూళ్లను ఏర్పాటు చేసినట్టు చెప్పిన దేశంలో నూతన విద్యాసంస్థలు ఎక్కడా ప్రారంభం కాలేదని విమర్శించారు. నూతన విద్యావిధానికి అనుగుణంగా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లేవని పేర్కొన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పజెప్పే కుట్రలు చేస్తున్నదని తెలిపారు. దేశంలో విద్యాప్రమాణాలు పెరగాలంటే బడ్జెట్ కేటాయింపులు పెరగాలని సూచించారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్రబడ్జెట్ : ఏఐఎస్ఎఫ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా 2.61 శాతమే కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ఈ నిధులు ఏమాత్రం సరిపోవని తెలిపారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ట్రిపుల్‌ఐటీ, ఐఐటీ, ఐఐఎంతోపాటు జిల్లాకో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఉన్నా ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదని విమర్శించారు. తెలంగాణ పట్ల బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఇంకోవైపు నాణ్యమైన విద్య అందిస్తామంటూ అబద్ధపు మాటలు చెప్తూ విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటికరణ, కాషాయీకరణ చేసే దిశగా నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. దేశంలో విదేశీ ప్రయివేట్ వర్సిటీలకు అనుమతులివ్వడం సరైంది కాదని తెలిపారు. దేశం, ధర్మం అనే మోడీ ప్రభుత్వం విదేశీ వర్సిటీలకు ప్రోత్సాహం అందించి దేశీయ వర్సిటీల అభివృద్ధికి ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు.

అబద్ధాల పుట్ట బడ్జెట్ !

సీఐటీయూ విమర్శ

న్యూఢిల్లీ : మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అబద్ధాల పుట్ట అని, ప్రైవేటీకరణ కోసం బరి తెగించి చేసిన ప్రయత్నమని సీఐటీయూ విమర్శించింది. ప్రజల ఆదాయాలు 50శాతం పెరిగాయని, ద్రవ్యోల్బణం ఒక మోస్తరు స్థాయికి చేరుకుందంటూ చెప్పుకోవడం ద్వారా తిరిగి అధికారంలోకి రావడానికి చేసిన ప్రయత్నంగా వుందని విమర్శించింది. ఈ మేరకు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక ప్రకటన జారీ చేశారు. నిజానికి వాస్తవిక పరిస్థితులు భిన్నంగా వున్నాయని, నిత్యావసరాల ధరలు పెరుగుతునే వున్నాయని, నిరుద్యోగం పెచ్చరిల్లిందని విమర్శించింది. తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికే పోరాడుతున్న సామాన్యుల్లో విశ్వాసాన్ని పాదుగొల్పడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని విమర్శించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు మోడీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారని, రూ.4.09లక్షల కోట్ల మేరకు ప్రైవేటీకరణ జరిగిందని, దేశ చరిత్రలోనే ఇది అత్యంత ఎక్కువని విమర్శించింది. ఈ సంవత్సరంలో రూ.30వేల కోట్ల మేరకు పెట్టుబడులను ఉపసంహరించాలని లక్ష్యంగా పెట్టుకోగా 2025లో ఈ లక్ష్యం 50వేల కోట్లకు పెరిగిందని సిఐటియు విమర్శించింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ప్రైవేటుకు ద్వారాలు తెరిచారని, రూ.లక్ష కోట్లతో కార్పస్‌ను ఏర్పాటు చేశారని విమర్శించింది. వినూత్న ఆవిష్కరణల ముసుగులో ప్రైవేటు రంగానికి 50ఏళ్ళ పాటు వడ్డీ లేని రుణాలు అందించేందుకే ఈ చర్యలని విమర్శించింది. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్యవాదం భావనను సమూలంగా ధ్వంసం చేసేందుకే ఒకపక్క మోడీ సర్కార్ ప్రయత్నిస్తుండగా, మరోవైపు రాబోయే తరం సంస్కరణలు చేపట్టడానికి అవసరమైన బ్లూ ప్రింట్‌ను రాష్ట్రాలతో చర్చించి రూపొందిస్తామని బడ్జెట్‌లో చెప్పడం హాస్యాస్పదంగా వుందని సిఐటియు విమర్శించింది. గత పదేళ్ళ మోడీ సర్కార్ పనితీరును చూసినట్లైతే, ఇది కార్మిక, కర్షక, ప్రజా, జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోందని తపన్‌సేన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తంగా చూసినట్లైతే కార్మికులు, రైతాంగం, సామాన్యులకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి సానుకూల చర్యలు లేవని విమర్శించారు. ఈ నేపథ్యంలో, సంయుక్త కిసాన్ మోర్చా, సీఐటీయూల పిలుపు మేరకు ఈ నెల 16న జరగనున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా సిఐటియు తన అనుబంధ సంఘాలకు, సభ్యులకు పిలుపిచ్చింది.

సంపాదకీయం

జనం చెవుల్లో 'కమలం' పూలు

యాభై ఆరు అంగుళాల ఛాతి ఉందో లేదో తెలీదు గానీ, ఉన్నదాని నిండా గుండె నిబ్బరం ఉన్నట్టుంది. హిండెన్‌బర్గ్ నివేదిక టాయిలెట్ పేపర్ అయింది. కాగ్ నివేదికల నుండి కాచుకొస్తున్న తీరు చూసి ఆధునిక ప్రజాస్వామ్య దేశాలు ముక్కున వేలేసుకుంటున్నాయి. దేవుళ్ళను తన పక్కనే కొలువు తీర్చుకున్న తర్వాత ఈవీఎమ్‌లు కాషాయ శోభతో అలరారడం గ్యారంటీ అనే ధైర్యం ఉన్నది. ఇక బడ్జెట్‌లో ముక్కలో బొక్కలో విసరాల్సిన అవసరమేముంటుందని మోడీ బృందం భరోసా.

దానికి తగ్గట్టుగానే నిన్నటి నిర్మలమ్మ 'మధ్యంతర పద్దు' ఉంది. 2022 -23 కంటే 2023 -24 రెవెన్యూ ఆదాయం 13.3 శాతం పెరిగినా ద్రవ్యలోటు తగ్గించడం పేర గత ఏడాది బడ్జెట్ అంచనాల కంటే కేంద్ర ప్రభుత్వ ఖర్చు కుదించి వేయబడింది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్య, సాంఘిక సంక్షేమంపైనా, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పీఎం కృషి సించాల్ యోజన వంటి వాటిపై గత బడ్జెట్ సంఖ్యలకంటే తక్కువే కేటాయించారు. ఆహార సబ్సిడీ, ఎరువులు, సబ్సిడీ, ఉపాధి హామీ నిధులన్నీ 2022 - 23 కంటే తగ్గించి వేయబడ్డాయి. జీడీపీ వృద్ధి 7.3 శాతం ఉంటుందనేది భూమ్మీదుండే అంచనా వేశారా? అనే సందేహం రాకతప్పదు. సర్కారు వారి అంచనా ప్రకారం ద్రవ్యోల్బణం 1.6 శాతం ఉంటుందని అంచనా. వాస్తవానికి వినిమయ ధరల సూచీపై ఆధార పడ్డ ద్రవ్యోల్బణం 6 శాతం, దీన్లో ఆహార ద్రవ్యోల్బణం పది శాతం దాటింది.

అంకెలు, సంఖ్యలు ఎలా ఉన్నా, అయోధ్య దెబ్బతో దేశంలో రామనామం కంటే మోడీ నామస్మరణే మిన్నంటిన వేళ ఓట్లేసే సామాన్యులను భక్తి రసంలో ముంచెత్తి, మైనార్టీలను కత్తులతో కంట్రోల్‌లో పెడితే ఈడీ, సీబీఐతో ప్రతిపక్షాలను బెదిరించి, మళ్లీ గట్టెక్కాలనుకునే ఆత్రుతతో ఉన్న కమలనాథులకు ఇదే చివరి బడ్జెట్ చేయాలి.


ఇప్పటికే దేశంలో వృద్ధి 'K' ఆకారంలో అంటే పేదలు మరింత పేదలవుతూంటే ధనికులు మరింత ధనికులౌతున్నారని అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్తున్నది నిజమని ఈ మధ్యంతర బడ్జెట్ మరింత రుజువు చేసింది. మోడీ బృందానికేమైనా భవిష్యత్ కన్పడే ఈ పద్దు తయారు చేశారో లేదో తెలియదు గానీ వీరి ప్రగల్భాలకి పరాకాష్టగా ఈ మధ్యంతర బడ్జెట్‌ను నిర్మలమ్మ ప్రజెంట్ చేసింది. 1950 నుండి 2014 వరకు ఒకటిగానూ, 2014 నుండి ఈ పదేండ్ల "అభివృద్ధి" ఒకటిగానూ విడగొట్టి పద్దులు లెక్క కట్టారు. 2023- 24 దేశ అభివృద్ధి 3.7 లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని, రానున్న ఐదేండ్లలో ఇది ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని చెప్తున్నారు. 2030 నాటికి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరిస్తుందని పేర్కొన్నారు. 2014 నాటికి ప్రపంచ దేశాల్లో అట్టడుగు ఐదు దేశాల్లో ఒకటిగా ఉన్న భారతదేశం మోడీ వల్ల ఈ స్థాయికి పెరిగిందని చెప్పుకుంటున్నారు. పెరగటం మంచిదే కావచ్చు, దాని వల్ల సామాన్యులకు ఒరిగేదేంటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వాళ్ల ఊర్లో మిరియాలు తాటికాయలంత ఉంటాయని చెప్తే జనం తాము చెవుల్లో పెట్టిన కమలం పూల వల్ల నమ్మి తీరతారనే అతి విశ్వాసంలో ఉన్నారు కాషాయ నేతలు.



ప్రభుత్వ రంగ పరిశ్రమలను ధ్వంసం చేయడంలో తామే మొనగాళ్లమని చెప్పుకుంటూ రూ.4.09 లక్షల కోట్ల ప్రభుత్వ రంగ షేర్‌లను అమ్మేశామని నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. 2025లో మరో రూ.50 వేల కోట్ల షేర్లను అమ్మేస్తారట. దేశాన్ని, దేశంలో 75 ఏండ్ల పాటు నిర్మించిన ఆస్తులను అమ్మేయడం కూడా ఘనకార్యంగా చెప్పుకోవడం మోడీ ప్రభుత్వానికే చెల్లింది. అటు రాష్ట్రపతి ప్రసంగంలోనూ, ఇటు నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగంలోనూ మోడీ లక్ష్యాలు యువత, మహిళలు, రైతులు, పేదల గురించి నామస్మరణం చేశారు. పేదరికాన్ని నిర్మూలించేశామని చెప్పుకోవడానికి ఈ పాలకులకు నోరెలా వచ్చిందో అర్థం కాదు. ఐక్యరాజ్యసమితి పేదరిక సూచీలో భారత దేశ స్థితి అధ్వాన్నంగా ఉందన్న విషయం మన కళ్లెదుటే ఉంది. ఐఎల్ఓ లెక్క ప్రకారం మన దేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో నిజ వేతనాలు పడిపోవడాన్ని లెక్క తేలిస్తే ఇక పేదరికం ఎలా పడిపోయిందో ఈ పాలకులే చెప్పాలి. నాడు వస్తూ వస్తూ తెలంగాణాకు అన్యాయం చేసిన బీజేపీ నేడు పోతూ పోతూ కూడా దాన్నే కొనసాగించింది. విభజన హామీల ఊసే లేదు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కలికానికి కూడా కానరావు.

అంకెలు, సంఖ్యలు ఎలా ఉన్నా, అయోధ్య దెబ్బతో దేశంలో రామనామం కంటే మోడీ నామస్మరణే మిన్నంటిన వేళ ఓట్లేసే సామాన్యులను భక్తిరసంలో ముంచెత్తి, మైనార్టీలను కత్తులతో కంట్రోల్‌లో పెడితే ఈడీ, సీబీఐతో ప్రతిపక్షాలను బెదిరించి, మళ్లీ గట్టెక్కాలనుకునే ఆత్రుతతో ఉన్న కమలనాథులకు ఇదే చివరి బడ్జెట్ చేయాలి.

అబద్ధాల పునాదిపై అయోధ్య రామాలయం



డాక్టర్ దేవరాజు మహారాజు

అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చేయడం గురించి, అది రాముడి జన్మస్థలం అని ఆరెస్సెస్ - బీజేపీలు ప్రకటించడం గురించి దేశంలో చాలా కాలంగా చర్చ జరుగుతూ ఉంది. ఈ వివాదం గత పాతికేళ్ళ నుండే కాదు, కొన్ని శతాబ్దాలుగా సాగుతూ ఉంది. సుప్రీం కోర్టు తీర్పు కూడా అది రాముడి జన్మస్థలమని నిర్ధారించలేదు. పైగా బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చడాన్ని నేరంగా పరిగణించింది. కూలగొట్టిన చోటే రామాలయం కట్టుకోవడానికి అనుమతించలేదు. అందుకే, ఆలయ నిర్మాణం ఆ స్థలానికి దూరంగా కడుతున్నారు. అంతమాత్రానికి మసీదు ఎందుకు కూల్చాల్సి వచ్చిందో, దాని వెనక రాజకీయ మేమిటో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. మరో వైపు అయోధ్యలో రామ మందిరం దివ్యంగా నిర్మాణమవుతూ ఉంది. అందుకోసం వేల ఇండ్లు ధ్వంసం చేసిన సంగతి, పురాతన కట్టడాలు కూల్చేసిన సంగతి మీడియా కప్పిపుచ్చింది. ఇండ్లు కూల్చిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా అందరినీ నిరాశ్రయుల్ని చేసిన సంగతి మోడీ మీడియా మరుగు పరిచింది. సమస్యను పరిష్కరించే దిశలో కాకుండా సమస్యలు పెంచే దిశలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్ళింది.

రామ భక్తుడు 'రామ్ చరిత్ మానస్' రాసిన కవి పుంగవుడు తులసీదాస్, రామ మందిరాన్ని తురుష్కరాజులు కూలగొడితే ఊరుకుంటాడా? వళ్ళు మండి తన ఆక్రోశాన్ని భక్తి పూర్వకంగా ఆ రాముడికి నివేదించుకోవాలి కదా? నివేదించుకోలేదు - ఆయనేమైనా వేరే విషయాలు రాశాడా? లేదే - కేవలం రామచరిత్ మానసే రాశాడు. అలాంటప్పుడు తన కాలంలో జరిగిన రామాలయ విధ్వంసం గురించి రాయకుండా ఉంటాడా? ఉండదుకదా? వీటన్నిటి సారాంశం ఏమిటంటే అయోధ్యలో బాబర్ అనే ముస్లిం రాజు హిందూ దేవాలయాన్ని కూలగొట్టించ లేదు. అదే స్థలంలో తన పేరుతో మసీదు కట్టించలేదు-ఇది స్పష్టం!

భారత రాష్ట్రపతిని గానీ, బీజేపీ అగ్రనేతలను గానీ, ఇతర మతాల మతపెద్దలను గానీ ఆహ్వానించలేదు. పరిస్థితి గమనించి విపక్షాల కూటమి 'ఇండియా' రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్ళకూడదని నిర్ణయించుకుంది. సృష్టికారకుడు, సర్వశక్తి సంపన్నుడూ అయిన దేవుడు తనకు తానే వెళ్ళి విగ్రహంలో ప్రాణప్రతిష్ట చేసుకోవాలి గానీ, ఎవరో ఒక తుచ్ఛ మానవుడితో ప్రాణప్రతిష్ట చెయించుకోవటమేమిటని హేతువాదులు ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి గొప్పగా ఉపన్యసించే ప్రధాని భార్య లేకుండా పూజలెలా చేస్తాడని మఠాధిపతులంతా ఛీత్కరించారు. ఎందుకు ఎన్ని అన్నా, తాను అనుకుంటున్న ఈ హిందూ దేశానికి తనను తానే రాజుగా ప్రకటించుకుంటున్నట్టు ఆర్భాటం చేశాడు ప్రధాని. ఒక మత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశాడు. ఆ రోజు దేశవ్యాప్తంగా సెలవు ఇవ్వడం అవసరం లేదు. అదీగాక, ఆసుపత్రులు మూసివేయడం మరింత దారుణం. విమానాశ్రయం నుండి రామాలయం దాకా రోడ్డు మీద రాముడి కటౌట్లు మోడీ కటౌట్లు పెట్టారు. దేవుడితో సమానంగా ఈ మానవుడి బొమ్మలేమిటని స్థానికులు ఆగ్రయిస్తే, మోడీ కటౌట్లు రాత్రికి రాత్రి తొలగించారు. ఏమైనా రాముడి స్థాయి తగ్గించి, మోడీ తన స్థాయి పెంచుకున్నాడని విమర్శలు వెల్లువెత్తాయి. బాబ్రీ మసీదు కూలగొట్టిన సందర్భంగా మత ఘర్షణల్లో రెండు వేలకు పైగా మరణించిన విషయం గానీ, కూలగొట్టిన మసీదుకు బదులుగా కొత్త మసీదు నిర్మాణానికి ఐదెకరాల స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం గానీ ఎవరూ మాట్లాడటం లేదు, తప్పు కదా అదీ?

ఇవన్నీ ఇలా ఉంటే చరిత్ర ఏం చెబుతోందీ? బాబర్ అయోధ్యలో మసీదు కట్టించాడా? దేవాలయాన్ని కూల్చి కట్టించాడా? బాబ్రీ మసీదు ఆరు డిసెంబర్ 1992న కూల్చేసిన తర్వాత ఆ మసీదు అడుగున ఆర్కియాలజీ విభాగానికి ఏ ఆధారాలు దొరికాయి? లాంటి విషయాల మీద చరిత్రకారులు పరిశోధకులు ఏం చెప్పారో తెలుసుకోవడానికి తప్పని సరై నేను కూడా చరిత్ర పొరల్లోకి వెళ్ళాల్సి వచ్చింది. మొఘల్ చక్రవర్తి బాబర్(1483-1530 C.E)కు తన దినచర్య (డైరీ) రాసుకునే అలవాటు ఉండేది. దాన్ని ఆయన చాగ్తాయే-తుర్కీ అనే తన మాతృభాషలో రాసుకున్నాడు. అది 'తుజక్ ఏ బాబ్రీ' గా వెలువడింది. దాన్ని బాబర్ మనుమడు అక్బర్ ద గ్రేట్ (1542-1605 C.E) తన ఆస్థాన పండితుడితో ఫారసీ భాషలోకి అనువదింపజేశాడు. అప్పుడు అది 'బాబర్‌నామా' గా వెలుగు చూసింది. వీటిలో బాబ్రీ మసీదు ప్రసక్తి లేదు. చాలా కాలం తర్వాత బ్రిటీష్ పరిపాలనా కాలంలో బివిరిడ్జి (Annette Susannah Bevereidge) అనే రచయిత్రి భారతదేశం సందర్శించినపుడు తుజక్ ఐ బాబ్రీ-బాబర్ నామా రెండింటినీ చదివి, వాటి ఆధారంగా 'మెమొయిర్ ఆఫ్ బాబర్' పేరుతో 1921లో ఇంగ్లీషు అనువాదం తెచ్చారు- ఇందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు. మూలగ్రంథాల్లోనే లేనప్పుడు అనువాదంలో ఎందుకుంటుందీ? Ibn Battuta - అనే అరబ్ యాత్రికుడు ఆ కాలంలో తన అనుభవాలనన్నింటినీ RIHLA అనే గ్రంథంలో నిక్షిప్తం చేశాడు. అందులో కూడా బాబర్ మసీదు కట్టించిన విషయం లేదు.



ఆనాటి గ్రంథాలలో ఎక్కడా బాబర్ హిందూ దేవాలయం కూలగొట్టించాడని గానీ, అదే స్థలంలో మసీదు కట్టించాడని గానీ లేదు. అసలు ఆయన జీవిత కాలంలో అయోధ్యకు వెళ్ళనే లేదు. తన మంత్రులను గానీ. సైన్యాధికారులను గానీ పంపి అక్కడ దేవాలయమేదీ కూలగొట్టించలేదు. మసీదు కూడా కట్టించ లేదు. అంతే సిర్సా-ఘాఘరా నదుల సంగమానికి బాబర్ 28 మార్చి 1528 C.E న ఒకసారి వెళ్ళాడు. అది అవధ్ ప్రాంతం. అక్కడికి అయోధ్య 72 మైళ్ళ దూరంలో ఉంది, వీరి విషయాలు అలా ఉంచి - రామ భక్తుడు 'రామ్ చరిత్ మానస్' రాసిన కవి పుంగవుడు తులసీదాస్, రామ మందిరాన్ని తురుష్కరాజులు కూలగొడితే ఊరుకుంటాడా? వళ్ళు మండి తన ఆక్రోశాన్ని భక్తిపూర్వకంగా ఆ రాముడికి నివేదించుకోవాలి కదా? నివేదించుకోలేదు- ఆయనేమైనా వేరే విషయాలు రాశాడా? లేదే - కేవలం రామచరిత్ మానసే రాశాడు. అలాంటప్పుడు తన కాలంలో జరిగిన రామాలయ విధ్వంసం గురించి రాయకుండా ఉంటాడా? ఉండదుకదా? వీటన్నిటి సారాంశం ఏమిటంటే అయోధ్యలో బాబర్ అనే ముస్లిం రాజు హిందూ దేవాలయాన్ని కూలగొట్టించ లేదు. అదే స్థలంలో తన పేరుతో మసీదు కట్టించలేదు -ఇది స్పష్టం! ఈ పరిశీలనల్లో ఒక ఫలకం కూడా దొరికింది. దాని మీద బాబర్ ఆదేశాల మేరకు ఆయన కమాండర్ మీర్ బాఖీ (బాఖీ తష్కండి) బాబ్రీ మసీదు కట్టించాడని ఉంది. అంతేగాని దాని మీద హిందూ దేవాలయం కూల్చి కట్టాడని లేదు. నిపుణులు దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తేల్చిందేమంటే ఆ ఫలకం 16వ శతాబ్దం నాటిది కాదని అందులోని భాష శైలి ఆధునిక కాలానికి చెందిందని - 19వ శతాబ్దంలో ఎవరో రాసి పెట్టిందని తేల్చారు. దానితో ఆ చిన్న ఆధారం కూడా పరిక్షకు నిలబడలేదు.

తాను అనుకుంటున్న ఈ హిందూ దేశానికి తనను తానే రాజుగా ప్రకటించుకుంటున్నట్టు ఆర్భాటం చేశాడు ప్రధాని. ఒక మత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశాడు. ఆ రోజు దేశవ్యాప్తంగా సెలవు ఇవ్వడం అవసరం లేదు. అదీగాక, ఆసుపత్రులు మూసివేయడం మరింత దారుణం. విమానాశ్రయం నుండి రామాలయం దాకా రోడ్డు మీద రాముడి కటౌట్లు మోడీ కటౌట్లు పెట్టారు. దేవుడితో సమానంగా ఈ మానవుడి బొమ్మలేమిటని స్థానికులు ఆగ్రయిస్తే, మోడీ కటౌట్లు రాత్రికి రాత్రి తొలగించారు. ఏమైనా రాముడి స్థాయి తగ్గించి, మోడీ తన స్థాయి పెంచుకున్నాడని విమర్శలు వెల్లువెత్తాయి.

సరే మరి, ఎవరూ కట్టించకపోతే అయోధ్యలో మసీదు ఎలా వచ్చిందీ? అనే అనుమానం సహజంగా వస్తుంది. మరింత విస్తృత పరిశోధనల తర్వాత మరి కొన్ని విషయాలు బయటికొచ్చాయి. చరిత్రకారుడు సశీల్ కుమార్ 'ద డిస్పూటెడ్ మాస్క్' అనే పేరుతో తన పరిశోధనలు గ్రంథస్థం చేశాడు. రొమిల్లా థాపర్, కునాల్ చక్రవర్తి, సుదిర జైస్వాల్ వంటి ప్రసిద్ధ చరిత్ర కారులు కూడా ఈ విషయాలు చర్చించారు. అయోధ్య బాబ్రీ మసీదును మొదట 'జామా మసీదు' అనే పిలిచేవారు. చాలాకాలం దానికి అ పేరే వాడుకలో ఉంది. 1855 తర్వాతే దాన్ని బాబ్రీమసీదు అనడం ప్రారంభించారు. పురాతన నిర్మాణాలు బాగా అధ్యయనం చేసిన నిపుణులు నిర్ధారించిందేమంటే -14-15 శతాబ్దాల మధ్య కాలంలో దాన్ని జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించారని! వారు కట్టించిన ఇతర మసీదుల గోపురాలు, లోపలి దూలాలు, స్థంభాలు, గోడల నిర్మాణం ప్రవేశద్వారం (ఆర్చ్) వగైరా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు ఆ నిర్ణయానికి వచ్చారు. ఈ 'బాబ్రీ మసీదు' జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించిన షాహీ అటల మసీదుకు పూర్తి నకలు (డూప్లికేట్ నమోనా)గా ఉంది. అందువల్ల తెలుసుకోదగ్గ విషయమేమంటే బాబర్‌కు బాబ్రీ మసీదుకు ఎలాంటి సంబంధం లేదని! ఇలాంటి చారిత్రక విషయాలు తెలుసుకోకుండా మిడిమిడి జ్ఞానంతో రాజకీయాలు చేయాలన్న కుట్రతో ఎందరో ఎన్నో మాట్లాడారు. ఇంకా మాట్లాడుతూనే ఉన్నారు. అయితే అవన్నీ అబద్ధాలు.

అయోధ్య బాబ్రీ మసీదును మొదట 'జామా మసీదు' అనే పిలిచేవారు. చాలాకాలం దానికి అ పేరే వాడుకలో ఉంది. 1855 తర్వాతే దాన్ని బాబ్రీమసీదు అనడం ప్రారంభించారు. పురాతన నిర్మాణాలు బాగా అధ్యయనం చేసిన నిపుణులు నిర్ధారించిందేమంటే -14-15 శతాబ్దాల మధ్య కాలంలో దాన్ని జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించారని! వారు కట్టించిన ఇతర మసీదుల గోపురాలు, లోపలి దూలాలు, స్థంభాలు, గోడల నిర్మాణం ప్రవేశద్వారం (ఆర్చ్) వగైరా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు ఆ నిర్ణయానికి వచ్చారు. ఈ 'బాబ్రీ మసీదు' జోన్‌పూర్ షర్కీ రాజులు కట్టించిన షాహీ అటల మసీదుకు పూర్తి నకలు (డూప్లికేట్ నమోనా)గా ఉంది. అందువల్ల తెలుసుకోదగ్గ విషయమేమంటే బాబర్‌కు బాబ్రీ మసీదుకు ఎలాంటి సంబంధం లేదని!

అయోధ్యను పూర్వం సాకేత్ అని పిలిచేవారు. సాధారణ శకం 5వ శతాబ్దంలో స్కందగుప్తుడు దానికి అయోధ్య అని పేరు పెట్టాడు. 1818 C.E లో ఫైజాబాద్ జిల్లాకు సంబంధించిన అధికారి దారే ఫరా బక్ష్ ఒక డాక్యుమెంట్ విడుదల చేశాడు. అందులో గూడా హిందూ దేవాలయ-బాబ్రీ మసీదుల ప్రసక్తి లేదు. 1979-80లలో ఆర్కియాలజిస్ట్ బి.బి.లాల్ అయోధ్య ప్రాంతంలో విస్తృతంగా తవ్వకాలు నిర్వహించాడు. ఆయన ఉద్దేశమేమంటే, వాల్మీకి రామాయణంలోని వర్ణనల ప్రకారం అక్కడ ఆధారాలేమైనా దొరుకుతాయేమోనని! వాల్మీకి రామాయణాన్ని నిరూపించాలన్న పట్టుదలతో చాలా కష్టపడ్డారు. రామాయణంలో వాల్మీకి వర్ణించిన ప్రదేశాలు, రాముడికి- సీతకు సంబంధించిన వస్తువులు, వారున్న ఇల్లు వంటి వాటి ఆధారాలు తవ్వితీద్దామని ఆరాటపడ్డాడు. కానీ ఫలితం దక్కలేదు. సాధారణ శకానికి పూర్వం 8వ శతాబ్దం నుండి కొన్ని ఆధారాలు లభించాయే గాని-అవి దేవుడైన రాముడికి సంబంధించినవి కావు. అంత శ్రమకోర్చి చేసిన పనిని బి.బి.లాల్ గ్రంథస్థం చేయలేదు. ఆయన అనుకున్నది దొరకనందుకు బహుశా ఆయనకే నామోషీగా తోచిందేమో-'Nothing of speciel Interest-was found'- అని చెప్పుకున్నాడు. ఇండియన్ ఆర్కియాలజీ రివ్యూ జర్నల్ రెండు సంచికల్లో ఆయన కృషిని కొంత నమోదు చేసింది. అందులో Nothing అనే ఉంది. 1969-70 ప్రాంతంలో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ బృందం అయోధ్యలో కొంత అధ్యయనం చేసింది గానీ కొత్త సమాచారం ఏదీ ఇవ్వలేక పోయింది.

సర్వే ఆఫ్ ఇండియా : భారతదేశపు తొలి డైరెక్టర్ జర్నల్ ఆఫ్ ఆర్కియాలజీ అలెగ్జాండర్ కన్నింగ్‌హం దేశవ్యాప్తంగా తవ్వకాలు జరిపించాడు. ఎక్కడ తవ్వినా బౌద్ధానికి సంబంధించిన శిల్పాలు, స్థూపాలు బయటపడసాగాయి. 1862-63 C.Eలో అయోధ్యలో కూడా తవ్వించాడు. అక్కడ రెండు బౌద్ధ స్థూపాలు విశాలమైన ఒక బౌద్ధ విహారం బయటపడ్డాయి. వాటిని పరిశీలించి అవి మౌర్య చక్రవర్తి అశోకుడి కాలంవి అని ఆయన నిర్ధారించాడు. వాస్తవానికి సాకేత్/అయోధ్య ఒక గొప్ప బౌద్ధ క్షేత్రంగా వెలసిల్లిందని చీనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ చెప్పింది కూడా అదే! 300-400 C.E మధ్య వెలువడిన బౌద్ధ జాతక కథల ప్రకారం- దశరథుడి, ఆయన కుమారుడు శ్రీరామచంద్రుల రాజధాని అయోధ్య కానేకాదు. వారి రాజధాని వారణాసి! 5-8 C.E శతాబ్దాల మధ్య మొదటి/ పద్నాలుగవ జైన తీర్థంకరుల జన్మస్థానం అయోధ్య! ఇక 1853-55 C.E ప్రాంతంలో వైష్ణవ భక్తుడు హనుమాన్ ఘడీ బైరాగి-బాబ్రీ మసీదు ఉన్న స్థలమే శ్రీరాముడి జన్మస్థలమని ప్రచారం ప్రారంభించాడు. 1979 C.Eలో అఖిల భారతీయ రామాయణ మహాసభ వారు వారం రోజులపాటు అయోధ్యలో రామాయణ పారాయణం జరిపించారు. ఆ తరువాత రాముడి - సీత విగ్రహాలు బాబ్రీ మసీదులో పెట్టి వివాదాన్ని పెంచారు. ఆ తర్వాతే పిటిషన్లు - కోర్టు కేసులు ఉధృతమయ్యాయి. నిప్పు లేనిదే పొగరాదు అని అంటారుగానీ, బ్రాహ్మణవాదం తల్చుకుంటే నిప్పు లేకుండానే పొగ పుట్టించి దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగలదు. ఇదిగో ప్రత్యక్షంగా చూశాం!

ఇంగిత జ్ఞానంతో ఆలోచిస్తే వాల్మీకి సృష్టించిన కల్పిత పాత్ర రాముడు చారిత్రక పురుషుడే కాదు. అతను ఈ దేశంలో పుట్టడమేమిటీ? పుడితే గిడితే వాల్మీకి మెదడ్లో పుడతాడు కదా? అబద్ధాల పునాది మీద నడుస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అబద్ధాల పైనే అయోధ్య రామాలయం నిర్మిస్తోంది. ఈ బాయిస్(B)22జనవరి (J) ప్రాణప్రతిష్ఠ(P) ప్రభుత్వం ఒక చీకటిలోంచి మరో చీకటిలోకి ప్రవేశించినట్టు 6/12/1992 నుండి 22/1/2024లోకి ప్రవేశించింది! ఎవరి విశ్వాసాలు వారివి. నేను కేవలం నాకు దొరికిన చారిత్రక ఆధారాలు ప్రజల ముందు పెట్టాను. నమ్మడం నమ్మక పోవడం - వారి ఇష్టం!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త : మెల్బోర్న్ నుంచి



బతుకుబాట

ఎప్పట్లాగే
ఉదయం కన్నెర్ర చేసింది
పొరలు పొరలుగా నేల
చీలిపోతూనే కన్నీరొలికింది
కన్నీటితోనే స్నానమాడిన కర్షకుడు
ఊహల మేడపై
జోరుగా పచార్లు కొడుతున్నాడు

నాగలి ఒంటరిదైపోయాక
కందిరీగలతో చెలిమి చేస్తూనే
మట్టి గూటిలో ఒదిగిపోయింది
కాలం అనుకూలించక
కోయిల రాగం మార్చుకుంది
ఎండు గడ్డి దుప్పటి కింద
పొలాలన్నీ సేదతీరుతున్నాయి


ఆకులు రాల్చిన చెట్టేమో
మరో చిగురు కోసం
నొప్పులు పడుతూ
అంగలార్చుతోంది
అంతో ఇంతో కడుపుకేసిన మేతను
పదే పదే నెమరు వేయలేక
పశువు కాళ్ళు చాపి పడుకుంది
ఎక్కడో తొంగి చూసిన మేఘం
ఏమీ పట్టనట్టు వెళ్ళిపోతుంటే
గాలి బుసలు కొట్టి పడగలిప్పింది

ఏరు నెత్తిన ఇసుక బుట్ట
కాళ్ళ కింద కంప చెట్టు
ఎండమావుల పరుగులతో
ఊరు ఉసూరుమంది
శ్మశానం వెంటనే నిద్ర లేచింది
బతుకు బాట అటు వైపే కదిలింది

అరువు పాటలో రైతు బతుకు
అడుగుల లెక్కన
అమ్ముడుపోయింది
బిక్కు బిక్కు మంటూ భూమి
రియల్ రంగాన ఆశలొదులుకుంది
ఆనందంలోను కన్నీళ్ళే
దు:ఖంలోను కన్నీళ్ళే

- నరెద్దుల రాజారెడ్డి
9666016636

సెమీకండక్టర్స్ ఉత్పత్తిలో మనమెక్కడ?


గీట్ల ముకుంద రెడ్డి
94900 98857

సెమీకండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రస్తుతం అంతర్జాతీయంగా ప్రధానమైన చర్చనీయాంశమైంది. సెమీకండక్టర్స్ అంటే సాధారణంగా చిప్‌గా భావిస్తాము. వీటి తయారీకి ఉపయోగిస్తున్న ప్రధానమైన రా మెటీరియల్ సిలికాన్. చిప్‌లు స్మార్ట్ ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు మొదలుకొని భద్రత అవసరాలు, రాకెట్లు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ వరకు ఆధునాతన సాంకేతిక ఆవిష్కరణలన్నింటికీ ప్రధానమైన అవసరం. పర్యావరణం పరంగా కర్బన్ ఉద్గారాలను తగ్గించడం కోసం సోలార్ విద్యుత్, ఎలక్ట్రికల్ వాహనాలు, డ్రైవర్లు లేకుండా నడవగలిగే వాహనాలకు సెమీకండక్టర్లు పెద్దఎత్తున అవసరం ఉన్నది. ఆర్థిక, సాంకేతిక వ్యవస్థకు ఆయువుపట్టు లాంటి సెమీకండక్టర్స్ ఉత్పత్తికి, సప్లై చైన్‌గా వృద్ధి చెందడానికి అభివృద్ధి చెందిన దేశాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికైతే సెమీకండక్టర్స్ టెక్నాలజీపై పట్టు అమెరికాదే. చైనా తక్కువ ధరతో అధిక నాణ్యత కలిగిన సిలికాన్ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నది. సెమీకండక్టర్స్ చిప్స్ తయారీకి వినియోగించే ముడిసరుకులు సిలికాన్ 60లక్షల మెట్రిక్ టన్నులు 70శాతం, జెర్మినియం 95 మెట్రిక్ టన్నులు 68శాతం, గాలియం 420 మెట్రిక్ టన్నులు 98శాతం చైనా సరఫరా చేస్తున్నది.రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (అర్ఈఈ)లను అవి కనుగొనబడిన రాతి నుండి వేరు చేయడానికి అవసరమైన ప్రక్రియలు కష్టతరమైనది, ఖరీదైనది. పూర్తి పదార్థాన్ని వెలికితీసేందుకు, శుద్ధి చేయడానికి వేల దశలు అవసరం. అర్ఈఈ మైనింగ్, రిఫైనింగ్‌పై దృష్టి సారించిన కొన్ని దేశాలలో చైనా ఒకటి, దీని ఫలితంగా ప్రపంచంలోని టంగ్‌స్టన్, మాలిబ్డినం సరఫరాలో 85 శాతం ఆ దేశం ఉత్పత్తి చేస్తుంది. సెమీ కండక్టర్స్ ఉత్పత్తిలో తైవాన్‌కు చెందిన తైవాన్ సెమీకండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ (టి.ఎస్.యం.సి) దే ఆధిపత్యం. అత్యంత ఆధునికమైన సెమీకండక్టర్స్ 90 శాతం, ఇతర అన్ని రకాల సెమీకండక్టర్స్ ఉత్పత్తిలో 60 శాతం తైవాన్ ఉత్పత్తి చేస్తుంది. ఆపిల్, ఇంటెల్ వంటి దిగ్గజ సంస్థలకు సెమీకండక్టర్స్‌ను టి.ఎస్.యం.సి సరఫరా చేస్తున్నది. నైపుణ్యం కలిగిన మ్యాన్ పవర్ ఉండడం ప్రధాన కారణం.

కోవిడ్-19వల్ల పోర్టులు, ఎయిర్‌పోర్టులు పని చేయలేదు. రవాణారంగం స్తంభించిపోయింది. సరఫరా చైన్ తెగిపోయి అనేక దేశాల ఆర్థిక అభివృద్ధికి ఆటంకమైంది. నాటో కూటమి, రష్యా యుద్ధ క్షేత్రమైన ఉక్రెయిన్ చిప్పుల తయారీలో లేజర్లను నియంత్రించడానికి ఉపయోగించే నియాన్ గ్యాస్‌లో 50 శాతం ఉత్పత్తి చేసేది. ఈగ్యాస్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. చైనాలో విడదీయరాని భాగం అయినా తైవాన్‌పై బీజింగ్ పట్టు సాధిస్తుందని భావిస్తున్న పశ్చిమ యూరప్ దేశాలు సెమీకండక్టర్స్ కోసం తైవాన్‌పై ఆధారపడడం తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన దేశంతో సహా అనేక అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు తమ తమ దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి, అదే సమయంలో సప్లై చైన్‌గా వృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నాయి. సెమీకండక్టర్స్ తయారీకి బూస్టింగ్ ఇచ్చేందుకు అమెరికా ప్రభుత్వం 52 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెడుతున్నది. యూరోపియన్ యూనియన్ 43 బిలియన్ యూరోలను పెట్టుబడి పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నది. చైనా 145 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నది. సెమీ కండక్టర్స్, డిస్ప్లే తయారీని పెంచడానికి భారత ప్రభుత్వం రూ.76 వేల కోట్ల (10 బిలియన్ అమెరికన్ డాలర్లు) ప్యాకేజీని 2021 డిసెంబర్ 15న ప్రకటించింది. సెమీకండక్టర్స్ మెటీరియల్ మార్కెట్ సుమారు 65 మిలియన్ డాలర్లకు చేరింది. సెమీకండక్టర్స్‌కు ఉపయోగించే సిలికాన్ వంటి కొన్ని రకాల మెటీరియల్ చౌకగా, సమృద్ధిగా ఉన్నప్పటికీ ఉత్పత్తి ఖర్చులు చాలా ఎక్కువ అవుతున్నాయి. సెమీకండక్టర్లు ఎలక్ట్రానిక్ పరికరాలలో ముఖ్యమైన భాగం. ప్రపంచవ్యాప్తంగా రోజుకు బిలియన్లలో ఉత్పత్తి, వినియోగం జరుగుతున్నాయి. ఇండియా 90శాతం సెమీకండక్టర్లను చైనా, తైవాన్, సౌత్‌కొరియా తదితర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నది.



స్థిరమైన సెమీకండక్టర్లను అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయడానికి "ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్)" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమెరికా చైనా మధ్య జరుగుతున్న టెక్నాలజీ వార్, రాజకీయ, ఆర్థిక,వాణిజ్య వ్యూహాత్మక వార్ నేపథ్యంలో చైనా తన దేశీయ కొనుగోలు శక్తి పెంచుకోవడానికి, ఉద్యోగుల వేతనాలు గణనీయంగా పెంచిన పరిస్థితిలో ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు భారత్ వైపు చూస్తాయని కేంద్ర ప్రభుత్వం కలలుగంటున్నప్పటికీ ఒక్కడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు అన్నట్లుగా ఉంది పరిస్థితి.

ప్రపంచంలోని సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్లలో భారత దేశం 20శాతం వాటా కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో దాదాపు 1,50,000 మంది భారతీయ ఇంజనీర్లు పనిచేస్తున్నారు. భారత దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చడం, దేశంలో శక్తివంతమైన సెమీకండక్టర్ డిజైన్ ఎకోసిస్టం రూపొందించడం కోసం జాతీయ ఎలక్ట్రానిక్స్ పాలసీ (2019) లక్ష్యంగా పెట్టుకున్నది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ దేశీయ పరిశ్రమలో సెమీకండక్టర్ డిజైన్ల వృద్ధి చేయడానికి డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ (డిఎల్ఐ) పథకాన్ని ప్రకటించింది. డిఎల్ఐ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (ఐసీలు), చిప్ సెట్లు, సిస్టం ఆన్ చిప్స్ (ఎస్వోసిఎస్), సిస్టమ్‌లు అండ్ సెమీకండక్టర్ డిజైన్ అభివృద్ధి, విస్తరణకు వంద దేశీయ స్టార్ట్‌అప్ కంపెనీలకు వివిధ దశలలో ఆర్థిక ప్రోత్సాహకాలు, డిజైన్ మౌలిక సదుపాయాల మద్దతును అందించడం లక్ష్యంగా పెట్టుకోగా కేవలం ఏడు స్టార్ట్‌అప్‌లను మాత్రమే ఆమోదించింది. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్, సెమీకండక్టర్స్ (SPECS) సహకారంతో రాజస్థాన్‌కు చెందిన సహస్ర సెమీకండక్టర్స్ కంపెనీ మెమరీ చిప్‌లను ఉత్పత్తిని భివాడి జిల్లాలోని సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్, ప్యాకేజింగ్ యూనిట్‌లో ప్రారంభించింది. గ్లోబల్ చిప్‌మేకర్ అయిన అమెరికా ఆధారిత మైక్రోన్, గుజరాత్‌లో కొత్త అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌ను స్థాపించడానికి 825 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నది. 2024 చివరినాటికి సనంద్‌లో ఉత్పత్తుల తయారీని ప్రారంభిస్తుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గణనీయమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 50శాతం, గుజరాత్ ప్రభుత్వం నుండి అదనంగా 20శాతం సహాయం అందిస్తున్నది.

స్వదేశీ ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ సేవల కంపెనీ కేన్స్ టెక్నాలజీ అనుబంధ సంస్థ కేన్స్ సెమికాన్ ద్వారా హైదరాబాద్ కొంగర కలాన్ వద్ద సెమీకండక్టర్ ఓ.ఎస్.ఏ.టి, కాంపౌండ్ సెమీకండక్టర్ సౌకర్యాన్ని ప్రారంభించడానికి కంపెనీ రూ.28 వందల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. దీని ద్వారా రెండువేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ప్రారంభ మూడేండ్లలో కేన్స్ సెమికాన్ క్యూఎఫ్ఎన్ (క్వాడ్ ఫ్లాట్ నో-లీడ్స్ ప్యాకేజీ), ఎస్.వో.టి (స్మాల్ అవుట్‌లైన్ ట్రాన్సిస్టర్), టివో (ట్రాన్సిస్టర్ అవుట్‌లైన్), బిజీఏ (బాల్ గ్రిడ్ అర్రే) లతో సహా వివిధ ప్యాకేజీ రకాలతో గ్లోబల్ కస్టమర్‌లకు సహాయం చేస్తుంది.

ఎచ్.సి.ఎల్ అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ (ఓ.ఎస్.ఏ.టి) యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి తైవానీస్ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం ఫాక్స్‌కాన్‌తో జాయింట్ వెంచర్ (జెవి)ని కొనసాగిస్తోంది. ఫాక్స్‌కాన్ 37.2 మిలియన్ల అమెరికన్ డాలర్లుకు 40 శాతం ఈక్విటీని కలిగి ఉన్నది. ఎచ్.సి.ఎల్ హార్డ్‌వేర్ కంపెనీగా ప్రారంభమైనప్పటికీ, సెమీకండక్టర్ డొమైన్‌లో డిజైన్ సేవలందించడంలో దాని ప్రస్తుత దృష్టి ప్రధానంగా ఉంది. సెమీకండక్టర్ స్పేస్‌లో సహకారాన్ని పెంచుకోవడానికి యూరోపియన్ యూనియన్. ఇయు-ఇండియా ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ (టిటిసి) ఫ్రేమ్‌వర్క్ కింద సెమీకండక్టర్ ఎకోసిస్టమ్స్, దాని సరఫరా గొలుసు, ఆవిష్కరణలపై వర్కింగ్ అరేంజ్‌మెంట్స్‌పై భారత్, యూరోపియన్ కమిషన్ మధ్య అవగాహన ఒప్పందం గతేడాది నవంబర్ 21న కుదిరింది.

స్థిరమైన సెమీకండక్టర్లను అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయడానికి "ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్)" కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అమెరికా చైనా మధ్య జరుగుతున్న టెక్నాలజీ వార్, రాజకీయ, ఆర్థిక, వాణిజ్య వ్యూహాత్మక వార్ నేపథ్యంలో చైనా తన దేశీయ కొనుగోలుశక్తి పెంచుకోవడానికి, ఉద్యోగుల వేతనాలు గణనీయంగా పెంచిన పరిస్థితిలో ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలు భారత్ వైపు చూస్తాయని కేంద్ర ప్రభుత్వం కలలుగంటున్నప్పటికీ ఒక్కడుగు ముందుకు..రెండడుగులు వెనక్కు అన్నట్లుగా ఉంది పరిస్థితి. ఫోక్స్కాన్ వేదాంత కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం నుండి వెనక్కి పోయింది. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉండడం, కేంద్ర ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతన లేకపోవడం వంటి కారణాల వలన భారత్‌కు ఈ రంగంలో అనేక అవకాశాలు ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు.

'వాగేశ్వరి'లో రెండురోజుల వర్క్‌షాప్ ప్రారంభం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సిఎస్సి, ఏఐఎంఎల్ మూడో సంవత్సరం విద్యార్థులకు పాయతాన్ ప్రోగ్రామింగ్ అనే అంశంపై కోడ్ బైట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ని ప్రారంభించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ గంగ్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం ట్రైనర్ సాహిల్, తిరుపతి విద్యార్థులకు పాయతాన్ వర్క్‌షాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, సీఎస్సీ విభాగాధిపతి డాక్టర్ చంద్రమౌళి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మధ్యంతరంగానే బడ్జెట్



- ఊరించి ఉసూరుమనిపించిన కేంద్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- పన్ను చెల్లింపుదారులకు దక్కని ఊరట
- పాత పన్నువిధింపు విధానమే కొనసాగుతుందని ప్రకటన
- ఇదివరకు ఇండ్లు ఇచ్చిందేలేదు.. త్వరలో కొత్త హౌజింగ్ స్కీమ్..
- రాష్ట్రంలో 200యూనిట్ల కరెంటు ఫ్రీ అంటున్న కాంగ్రెస్
- కేంద్రం తరుపున రూఫ్‌టాప్ సోలార్‌తో 300యూనిట్ల కరెంటు ఇస్తామని ప్రకటన
- ఆయుష్మాన్ భారత్‌లోకి అంగన్‌వాడీలు, హెల్పర్లకు అవకాశం
- రైల్వే కేటాయింపుల్లో రాష్ట్రానికి రూ.5వేల కోట్లు
- ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టలు పూర్తయ్యేనా?

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

గురువారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఊరించి.. ఉసూరుమినిపించేట్టుగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పన్ను చెల్లించే ఉద్యోగులకు ఊరట దక్కలేదనే చెప్పాలి. గత బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పాత పన్ను విధింపునే కొనసాగిస్తున్నట్టు కేంద్ర విత్తమంత్రి సెలవిచ్చారు. మరోవైపు ఎన్నికల సంవత్సరం కావడంతో పేదల ఇంటి నిర్మాణానికి పూనుకుంటున్నామని, అందుకు కొత్త హౌజింగ్ స్కీము తీసుకొస్తున్నట్టు చెప్పారు. 2020నాటికే ప్రతి పేదవానికి ఇల్లు ఇస్తామని చెప్పి.. మళ్లీ కొత్త స్కీము ప్రవేశపెట్టడం విమర్శలకు తావిస్తోంది. ఇక రాష్ట్రంలో 200యూనిట్ల కరెంటు ఫ్రీ అంటూ కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కారు పేదల ఇంటికప్పుపై రూఫ్‌టాప్‌సోలార్ ఏర్పాటు చేసి 300యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తామని చెబుతోంది. ఇక రైల్వే పద్దుకింద రాష్ట్రానికి రూ.5వేల కోట్లు ప్రకటించినా అది క్షేత్రస్థాయిలో మేరకు ప్రాజెక్టుకు ముందుకు సాగుతాయో తెలియనిపరిస్థితి ఉందనే విమర్శలు వస్తున్నాయి.

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలారామన్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు వేతనజీవులకు ఊరట కల్పిస్తున్నట్టు చెప్పారు. నిజానికి వేతన జీవుల ఆదాయ పన్ను శ్లాబులను కుదిస్తూ కొత్త విధానాన్ని ప్రకటించినా అందులో ఆశించినమేర ఒనగూరేది ఏమీ లేదని ఉద్యోగులు పెదవివిరిచారు. ఇప్పుడు మధ్యంతరంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో... అదీ ఎన్నికల సమయం కావడంతో తమ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఉపశమనం కలిగిస్తామని భావించిన ఉద్యోగులకు నిరాశే మిగిలింది. పాత పన్ను విధింపు విధానాన్నే కొనసాగిస్తున్నట్టు ప్రకటించడం ఉద్యోగస్తుల్లో నిరాశ వ్యక్తం అవుతోంది. పైగా పాత బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉచితంగా బియ్యం అందించామని చెప్పిన ఆమె ఈ ఆర్థిక సంవత్సరంలో వారి ఉపాధి అవకాశాలు మెరుగుపచే ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రకటించలేదు. పైగా గ్రామీణ ప్రజానీకానికి ఆశాదీపంగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి ఏయేటికాగే కోత పెట్టారు. గత ఏడాది ఏకంగా 30శాతం నిధులు తగ్గించగా.. ఈసారి దాని ఊసే ఎత్తలేదు. తెలంగాణకు మొండిచేయి.. ఉమ్మడి జిల్లాకు ఒరిగేదేమీ లేదు...

కనీసం ఎన్నికల సంవత్సరంవేళ కొత్త యూనివర్సిటీలు, కాలేజీలు, పరిశ్రమలు, విద్య, వైద్యం, కేంద్రీయవిద్యాలయాలు ఇలా ఏ ఒక్క అంశంలోనూ తెలంగాణకు కేటాయింపులు చేయలేదు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ నాలుగు జిల్లాలుగా ఏర్పడింది. అయితే పాత జిల్లా ప్రాతిపదిక ఉన్న ఒక కేంద్రీయ విద్యాలయం, ఒక నవోదయ పాఠశాల మాత్రమే ఉంది. ఇక జిల్లాలో సైనిక్ స్కూల్ ప్రారంభించాలని డిమాండ్ ఎన్నాళ్లుగానో ఉంది. అందుకు స్థలాన్ని కేటాయించినా పాఠశాల మాత్రం మంజూరు కాలేదు. ఇక కరీంనగర్ జిల్లా ఆస్పత్రి అనుబంధంగా ఉన్న నర్సింగ్ పాఠశాలను గతంలోనే ప్రారంభించినా దాన్ని అప్‌గ్రేడ్ చేసి బీఎస్సీ నర్సింగ్ కోర్సుగా మార్చాలన్న డిమాండ్ ఈ బడ్జెట్‌ను చూస్తే నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు.

ఈ ఏడాదైనా మనోహారాబాద్ రైలు వచ్చేనా?

ఇక రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5071కోట్లు కేటాయిస్తున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ ప్రకటించారు. రాష్ట్రంలో వందశాతం విద్యుదీకరణ పూర్తయిందని చెప్పిన ఆయన ఇక్కడ రైల్వేపై పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని వివరించారు. అయితే ఉమ్మడి జిల్లా పరిధిలో ఉండే మనోహారాబాద్ - కొత్తపల్లి మార్గం ఇటీవలే సిద్దిపేట మాత్రమే దాటింది. సిరిసిల్ల మీదుగా కరీంనగర్‌కు రైల్వే లైను పూర్తికావాల్సి ఉంది. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రం నుంచి గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లి వరకు 160కిలోమీటర్ల మేర మార్గాన్ని నిర్మించాలి. రూ.1200కోట్ల అంచనాతో మొదలైన ఈ ప్రాజెక్టు ఏయేటికాయేడు వ్యయం పెరుగుతూ వస్తోంది. ఫలితంగా ఏటా కేటాయించే అరకొర నిధులతో ఈ రైల్వేలైను ఇంకా కరీంనగర్‌ను చేరుకోవడం లేదు.

ఉసూరుమన్న సింగరేణి కార్మికులు

పెద్దపల్లి జిల్లా రామగుండం రీజియన్‌లోని సింగరేణి కార్మికులు ఈ బడ్జెట్ పద్దుపై ఆశలు పెట్టుకున్నారు. ఆదాయపరిమితి విషయంలో తమను తొలిగిస్తారని ఆశించారు. వీరంతా ప్రాణాలకు తెగించి కాలుష్యవాతావరణంలో జాతికి వెలుగు అందించే ముడిసరుకు సమకూర్చిపెడుతున్నారు. అయితే తమపై ఐటీ వసూలు చేయొద్దని ఎన్నాళ్లుగానో డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల వేళ రద్దు చేస్తారని అందరూ భావించినా వీరి ఊసే ఎత్తకపోవడం వారిని కలిచివేసింది.

నిరాశపర్చిన బడ్జెట్

మిల్కూరి వాసుదేవరెడ్డి, సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి



3 లక్షల కోట్లు బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ 11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తోంది. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో 102 వ స్థానం నుండి 107 వ స్థానానికి ఎలా దిగజారిందో చెప్పాలి. తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతం?. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పహల్లో ఉన్నారు. వారి అభ్యున్నతికి ఎలాంటి చర్యలూ బడ్జెట్‌లో లేవు. ఈ పదేండ్లలో విద్య, వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వేతన జీవులకు, సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ ఎదురైంది.

బడ్జెట్ లో విద్యకు నిరాధరణ

- దోర్నాల భూపాల్ రెడ్డి, టీపీటీఎఫ్ సిరిసిల్లజిల్లా అధ్యక్షుడు



విద్యారంగానికి మొత్తం బడ్జెట్‌లో 2.61 శాతం మాత్రమే కేటాయించడం విద్యఅభివద్ధికి దోహదం చేయదు. బడ్జెట్‌లో కనీసం 10 శాతం కేటాయించాల్సి ఉన్నా.. ఊకదంపుడు నినాదాలు, ఉపన్యాసాలతో విద్య అందించలేము. నిధుల కొరతతో కొత్త విద్యాసంస్థలను స్థాపించి మరిన్ని విద్యావకాశాలను అందుబాటులోనికి తేవడం సాధ్యం కాదు. సగటు వేతనజీవులకు ఆదాయపు పన్ను పరిమితులు పెంచకపోవడం నిరాశ కలిగిస్తుంది.

వేతన జీవులకు నిరాశే

- పాకాల శంకర్ గౌడ్, టీఎస్‌యూటీఎఫ్ రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు



రాబోయే పార్లమెంట్ ఎన్నికల దష్ట్యా ఆదాయపు పన్ను పరిమితి ఈసారైనా పెంచుతారని వేతన జీవులు ఆశించారు. ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని ఏండ్లుగా వేతన జీవులు డిమాండ్ చేస్తున్నారు. ఆదాయపు పన్ను స్లాబ్ లు యధాతథంగా ఉంచుతున్నట్టు ఆర్థిక మంత్రి ఈరోజు బడ్జెట్లో ప్రకటించారు. దీనివల్ల వేతన జీవులు తీవ్ర నిరాశకులోనయ్యారు.

దళిత సమగ్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని కేంద్ర బడ్జెట్

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేష్



నవతెలంగాణ-కరీంనగర్

ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ దళితులకు అంకెల్లో పెరుగుదల, ఖర్చులో తరుగుదలగా ఉందని దళితుల సమగ్ర అభివృద్ధి పట్ల స్పష్టత లేదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి టీ.సురేష్ విమర్శించారు. గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దళితులకు సబ్ ప్లాన్ క్రింద రూ.165597 కోట్లు కేటాయించారని, గత బడ్జెట్‌తో పోల్చితే అంకెల్లో పెరుగుదల ఉంది కానీ గతేడాది కేటాయించిన బడ్జెట్‌లో 40 శాతం నిధులు ఖర్చు చేయకుండానే మురుగబెట్టారని విమర్శించారు. 102 శాఖల ద్వారా ఖర్చు పెడుతున్న ప్రభుత్వం అందరితో కలిపి ఖర్చు చేస్తూ మోసం చేస్తుందన్నారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద 2015 నుంచి 2023 వరకు 2,50,084 పక్కా గృహాలు తెలంగాణ కోసం మంజూరు చేసిందని, 224339 ఇండ్లు నిర్మాణం చేసి కేవలం 123933 ఇండ్లు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కానీ ఈసారి బడ్జెట్‌లో 2కోట్ల ఇండ్ల నిర్మాణం చేపడుతామని ప్రగల్భాలు పలుకుతుందన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసే విధంగా రిజర్వేషన్లు రద్దు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. దళితుల ఉద్యోగ కల్పనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహారం అంటున్న ప్రభుత్వం పదేళ్లలో భారత దేశం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దేశాల్లో 107 స్థానంలో, ప్రపంచ ఆకలి సూచికలో 131 స్థానంలో ఎందుకు ఉందో సెలవు ఇవ్వాలన్నారు. ఈ మొత్తం బడ్జెట్ తీరు చూస్తే బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేస్తూ పేదలకు ద్రోహం చేసేదిగా ఉందని విమర్శించారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని, తెలంగాణ రాష్ట్ర విద్యార్థి లోకాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10శాతం నిధులు కేటాయించాల్సింది ఉండగా విద్యారంగానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత నిధులు కూడా ఇవ్వలేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సరైన నిధులు ఇవ్వకపోవడం, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణకి ఐఐఐటీ, ఐఐటీ, ఐఐఎం, జిల్లాకో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టం చెప్పిన ఈ బడ్జెట్‌లో కూడా వాటి కేటాయింపు లేకపోవడం అంటే తెలంగాణ పట్ల బీజేపీ వ్యవహరిస్తున్న కక్షపూరిత తీరు అర్థమైందన్నారు. కరీంనగర్‌లో ఐఐఐటీ ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టంలో ఉన్న స్థానిక ఎంపీ కేంద్రంలో అధికార బీజేపీ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐఐఐటీ తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని, నాణ్యమైన విద్య అందిస్తామంటూ అబద్ధపు మాటలు చెపుతూ విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసే నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రోత్సహించడం సరికాదన్నారు.

మధ్యంతర బడ్జెట్లో మధ్యతరగతికి మొండి చేయి

-ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అశోక్

నవతెలంగాణ-కరీంనగర్ : పేద, మధ్య తరగతి ప్రజలను మోసం చేసేలా కేంద్ర మధ్యంతర బడ్జెట్ ఉందని ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అశోక్ అన్నారు. ఆదాయపు పన్ను 10 లక్షల వరకు మినహాయింపు ఇస్తారని మధ్యతరగతి వర్గం ఆశించిందని కానీ ఎలాంటి మార్పులు లేకుండా మొండి చేయి చూపిందన్నారు. కేవలం 25000 స్టాండర్డ్ డిడక్షన్‌లో పెంచి, స్లాబులలో ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. ఇదే సమయంలో ధనవంతులకు, కార్పొరేట్లకు, పారిశ్రామిక వేత్తలకు మాత్రం కార్పొరేట్ పన్నులో 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని, దీన్ని బట్టి ఈ బడ్జెట్ ఎవరి కోసం ఉద్దేశించబడిందో ! ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు.

వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్..

టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్

నవతెలంగాణ-కరీంనగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సీ, 80డీ, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపజేయాలని మూడేళ్లుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి, పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు. ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

భూ సమస్యను పరిష్కరించాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ, స్థానిక సర్పంచ్

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గతంలో పట్టాలు ఇచ్చిన భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ మార్కల రజనిరెడ్డికి గురువారం స్థానిక జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యాం, మాజీ సర్పంచ్ పుప్పాల శైలజరాజారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదాబాద్ గ్రామంలో పెరిగిన కుటుంబాలకు అనుగుణంగా నివేశన స్థలాలు లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్‌లో 234 లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి లబ్దిదారులకు 3నెలల క్రితం పట్టాలు పంపిణీ చేశారన్నారు. లబ్దిదారులు ఇంటి నిర్మాణాల కోసం యత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పందించి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. వారివెంట ఉపసర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యులు లక్ష్మి, శాంతి, అరవింద్, సతీష్, మనోహర్, తదితరులు ఉన్నారు.

సర్పంచులకు సన్మానం



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు రామడుగు ఎంపీపి కలిగేటి కవితాలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సర్పంచులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పూరెల్ల గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, ఎంపీడీఓ భాస్కర్‌రావు, ఎంపీఓ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, ఆయా నాయకులు పాల్గొన్నారు.

4న ఇంటర్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం 2024 -25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసేందుకు ఈ నెల 4న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అలుగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

తపాల శాఖ బీమాను సద్వినియోగం చేసుకోవాలి


బీమా పాలసీని అందచేస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ -హుజురాబాద్

తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయ ఆవరణలో గురువారం ఆధ్వర్యంలో పీఎల్ఐ దినోత్సవ అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసీపీ ఎల్.జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. తానుకూడా పోలీస్ శాఖలో చేరిన వెంటనే తపాల జీవిత బీమాను తీసుకున్నానని తెలిపారు. తపాల జీవిత బీమా తీసుకొని మరణించిన వారి కుటుంబ సభ్యులకు పాలసీ చెక్కును, పలువురికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్కులను ఏసీపీ జీవన్‌రెడ్డి అందజేశారు. అనంతరం పెద్దపల్లి పోస్టల్ సూపరిండెంట్ ప్రభాకర్ మాట్లాడుతూ.. తపాల శాఖ ద్వారా అందిస్తున్న వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐపీబీపీ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఎ.సునీల్, హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఎ.మోహన్, పోస్ట్ మాస్టర్ యు.మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ చొప్పదండి పట్టణ అధ్యక్షురాలుగా స్వరూప


నియామక పత్రాన్ని అందుకుంటున్న స్వరూప

నవతెలంగాణ - చొప్పదండి

కాంగ్రెస్ మహిళా చొప్పదండి పట్టణ అధ్యక్షురాలుగా గుంటి స్వరూప నియమితులయ్యారు. గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.

కేసులపై విచారణ జరిపించాలని సీపీకి ఫిర్యాదు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌రెడ్డి గురువారం కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని కలిసారు. తనపైన జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ నివాసి సదయ్య కుటుంబ సభ్యులు, వంశీకృష్ణ అనే ఇరువురు వ్యక్తులు అక్రమంగా కేసులు పెట్టారని.. వాటిపై విచారణ జరిపించాలని కోరినట్టు చెప్పారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు, దీక్ష చేసి అడ్డుకున్నందుకే తనపై కక్షగట్టి అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. హెడ్ కానిస్టేబుల్ సదయ్య అతని భార్య, కుమారుడు, కూతురు నాపై దాడి చేశారని వెల్లడించారు. తనకు రక్షణ కల్పించాలని కోరినట్టు పేర్కొన్నాడు.

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాలలో కరీంనగర్‌లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మేధా 2 కె24 కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురువారం బహుమతులను అందజేశారు. ఫొటోగ్రఫీలో మూడవ సంవత్సరం విద్యార్థి సిఎ అక్షయ మొదటి బహుమతి, పెయింటింగ్‌లో బీకాం రెండవ సంత్సరం సిహెచ్.మమత రెండవ బహుమతి, బెస్ట్ క్యాంపస్ అంబాసిడర్‌గా బికాం మొదటి సంవత్సరం రుచిత, జి.అనూషకు మేధా ప్రిలిమ్స్‌లో బహుమతులను కళాశాల యాజమాన్యం అందజేశారు.

ఆశా వర్కర్స్ సమ్మె నోటీసు అందజేత


సమ్మె నోటీసు అందిస్తున్న ఎడ్ల రమేష్

నవతెలంగాణ - కరీంనగర్

ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో జిల్లాలోని ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొంటారని తెలియజేస్తూ సమ్మె నోటీసును గురువారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్‌పారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా ఐక్యంగా ఈ నెల 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ బందు నిర్వహించాలని నిర్ణయించాయని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎంకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని 45వ ఐఎల్సీ సిఫారసు ప్రకారం ఆశలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 నిర్ణయం చేయాలని, ప్రతి నెల రూ.10వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెలో ఆశా వర్కర్స్ పాల్గొంటున్నారని చెప్పారు. జిల్లాలోని ఆశా కార్యకర్తలందరూ అన్ని మండల కేంద్రాల్లో కార్మిక సంఘాలు పిలుపులో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి పుల్లెల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లీడ్ ఐఐటీ నీట్ ఫౌండేషన్‌లో అచీవర్స్‌కు పతకాల పంట



విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ కోతిరాంపూర్‌లో అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన లీడ్ ఐఐటీ, నీట్ ఫౌండేషన్ ఎంటవై పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి జాతీయ స్థాయిలో బంగారు పతకాలు, జ్ఞాపికలు సాధించారు. ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవి మెడల్స్ అందజేసి అభినందించారు. పతకాలు సాధించిన వారిలో ఎస్.మేఘన ప్రదీప్తి (తొమ్మిదో తరగతి), ఎం.ఐశ్వర్య (ఎనిమిదో తరగతి), ఎస్.ప్రణీత్ సిద్ధార్థ్ (ఏడో తరగతి), పి.శ్రీనిధి (ఆరో తరగతి), కె.అవినాష్ (ఆరో తరగతి) ఉన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఐఐటీ, నీట్ ఫౌండేషన్‌లో ఉన్నత ప్రమాణాలతో విద్యను నేర్పించడానికి గత సంవత్సరం నుంచి లీడ్ వారి భాగస్వామ్యంతో తరగతులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా జరిగిన పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ఎంతో హర్షించదగినదని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవి మాట్లాడుతూ.. ఉన్నత ప్రమాణాలలో జాతీయ స్థాయిలో పోటీని అనుసరించి నాణ్యమైన ఐఐటీ, నీట్ ఫౌండేషన్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన


విద్యార్థులను అభినందిస్తున్న పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్

నవతెలంగాణ - హుజురాబాద్

ఆత్మ రక్షణకు కరాటే అవసరమని పెన్షనర్ల సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓపెన్ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు హుజురాబాద్‌కు చెందిన కరాటే మాస్టర్ ఎస్.కె జలీల్ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో గోల్డ్ మెడల్ ఎస్కే సాదుల్లా బాబా, తొమ్మిది సంవత్సరాల విభాగంలో కటాస్ సిల్వర్ మెడల్ మహమ్మద్ ఆరిఫ్ లతీఫ్ బాబా సాధించినారు. వారిని గురువారం పట్టణంలోని న్యూ కాకతీయ మోడల్ స్కూల్‌లో శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, రిటైర్డ్ ఎంఈఓ జమదగ్ని, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కాలిద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు తులసి లక్ష్మణమూర్తి, కొలిపాక సమ్మయ్య, సందీప్ ఉన్నారు.

నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన

జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్

నవతెలంగాణ-జగిత్యాల:
జిల్లావ్యాప్తంగా 380 గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్‌ల దగ్గర ఉన్న డిజిటల్ కీని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా మండలాల్లో ఉన్న ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీడీవో, ఎంపీవోలు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ దగ్గర నుండి డిజిటల్ కీలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీటిని త్వరలోనే



ప్రత్యేక పాలన అధికారులకు అందజేస్తామని తెలిపారు.

పెన్షనర్లను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2024-25 కేంద్ర బడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశ పరిచిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ ప్రధాన మంత్రికి, కేంద్ర ఆర్థికమంత్రికి పోస్ట్ కార్డులపై వినతులు పంపుతున్నా, కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేసే వరకు మా ఉద్య మాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.

పాలక వర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల అర్బన్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ మెరుగు రమ్య-లక్ష్మణ్ పదవి కాలం నేటితో ముగియడంతో వారి సన్మానసభలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబెర్స్, గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించారు.

వేతన జీవులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ-జగిత్యాల
కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశపర్చిందని టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పన్నుల విధానంలో 80సీ, 80డీ, ఇంటి అద్దె, విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపుజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు.

16న భారత గ్రామీణ బంద్

నవతెలంగాణ-జగిత్యాల
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతువ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ,సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్టీయూ, బీఆర్టీయూ, టీఎన్టీయూసీ ఏఐయూటీఎస్) వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్ సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న దేశస్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు భారత గ్రామీణ బంద్ పాటించాలని నిర్వహించారు. 16న నిర్వహించనున్న సమ్మెలో పాల్గొనుటకు నిర్ణయించి సమ్మె నోటీసు, జాతీయ స్థాయి డిమాండ్లతో పాటు స్థానిక డిమాండ్లను కూడా ఈ నోటీసుకు జతపరిచి జిల్లా అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, జిల్లా కార్యదర్శి ముక్రం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో పలు అభివృద్ధి పనులు, డ్రైనేజ్, రోడ్లు, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ గాజంగి భారతి నందయ్య, ఉప సర్పంచ్ షాహిద్, నాయకులు తదితరులు ఉన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-కథలాపూర్
కథలాపూర్ మండలంలోని నమస్తే తెలంగాణ విలేకరి కర్ణ శ్రీను ఇటీవల అదుపుతప్పి బైక్ మీద నుంచి పడడంతో కాలు విరిగింది. గురువారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండే విలేకరులకు ఇలా కావడం దురదృష్టకరమని అన్నారు. వీరి వెంట ఎంపీపీ జవాజి రేవతి గణేష్, వైస్ ఎంపీపీ కిరణ్ రావ్, ఎంపీటీసీ బొద్దు బాలు, మాజీ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ సోమ దేవేంద్ర, మాజీ ఎంపీటీసీ రవి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న రైతులు

నవతెలంగాణ-మల్లాపూర్:
మండల కేంద్రంలో భారతీయ కిసాన్‌సంఘ్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మందికి పైగా రైతులు తమ సభ్యత్వ నమోదును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లెం మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాసారపు భూమారెడ్డి, మండల భారతీయ కిసాన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం

▸ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-జగిత్యాల:
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్పెక్టర్ ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. 45 మంది బాలకార్మికులను గుర్తించి సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతా యుతంగా కృషి చేయాలని కోరారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

నవ తెలంగాణ-జగిత్యాల టౌన్
పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా, డివిజన్, మండల, పట్టణాల ప్రతినిధులు జగిత్యాల ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను, క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ,మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్‌తో వెంట నడిచిన పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పీఆర్సీలో 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. పెన్షనర్లకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతిపై ఆదాయపు పన్ను విధించడంపై పెన్షనర్స్ అసోసియేషన్ చేస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాద న్నారు. హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ పెన్షనర్స్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీసీ హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండీ. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



వీఆర్‌ఏల వారసులకు నియామక పత్రాన్ని అందజేయాలి

నవతెలంగాణ-మల్లాపూర్
61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు జూనియర్ అసిస్టెంట్ రికార్డ్ అసిస్టెంట్లుగా నియామక పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలని వీఆర్‌ఏలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ వీర్‌సింగ్ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలు 61 సంవత్సరాలు పైబడిన వారి వారసులను రికార్డు, జూనియర్ అసిస్టెంట్లుగా నియమించాలని గత ఆరు నెలలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని వాపోయారు.



వినతి పత్రం ఇస్తున్న వీఆర్‌ఏలు

సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకం

నవతెలంగాణ-ఓదెల
నవ తెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్‌ను గురువారం తహసీల్దార్ యాకన్న, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాకన్న, ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిజం విలువలను కాపా డాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్, గిర్దావర్ రాజేందర్,జూనియర్ సహాయకులు అనిల్, రెవెన్యూ స్టాఫ్ రాంమూర్తి, రజిత, మౌనిక, రాజేశ్వరి, వెంకటేష్, నర్సయ్య, జిల్లా ఎడీవీటీ ఇన్‌చార్జీ శోభన్, విలేఖరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్,ఎస్ఐ

గ్రామాలతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ కొండ శంకర్

నవతెలంగాణ-మంథని
గ్రామాలతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కొండశంకర్ అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొమ్ము పద్మ-సమ్మయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని ఎంపీపీ కొండశంకర్ ఘనంగా ప్రారంభించారు. గ్రామాల అభివృద్దే పట్టణాలకు ప్రగతి కొమ్మలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్‌రెడ్డి,ఎంపీటీసీ,పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

నవతెలంగాణ-మంథని
మంథని మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పాలన బుధవారంతో ముగియడంతో మండలంలోని 34 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. మంథని మండలంలోని సూరయ్యపల్లె గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా జి.వంశీని, ఉప్పట్లకు పద్మశ్రీ, వెంకటపూర్‌కు ఎం. శ్రీనివాస్, విలోచ వరంకు జి.శ్రీకాంత్‌ను నియమించింది. కాకర్లపల్లికి బి.ఉమాదేవి, కన్నాలఎంకె హేమ లత, ఖానాపూర్ సాయిరాం,ఖాన్‌సాయిపేట వెంకటరాజిరెడ్డి, లక్కేపూర్ శివకుమార్, మైదుపల్లి కొప్పుల అనిత, మల్లారం ఎస్.గిరి, మల్లెపల్లి వి.త్రివేణి, నాగారం ఈ.జనార్ధన్ నగరంపల్లి ఎం.మురళి మధు, నాగేపల్లి టి.రమేష్ బాబు, పోతారం పి.వరుణ, పుట్టపాక సిహెచ్ అనుదీప్, రచపల్లి డి.రాజ్ కుమార్, సిరిపురం రమేష్, అడవి సోమన్ పల్లి టి.రవి, అక్కేపల్లి డి.రాజయ్య, అరెంద ఎండీ ఆరిఫ్ హుస్సేన్, బెస్తపల్లి డి.లక్ష్మీ, బట్టుపల్లి జి. సుధీర్, బిట్టుపల్లి కోడూరి అనిత, చిల్లపల్లి ఎం.సురేష్, చిన్న ఓదాల పి.మురళి, దుబ్బపల్లి ఎండీ రఫీ, ఎక్లాస్‌పూర్ వి.శ్రీనివాస్, గద్దలపల్లి జి. సరిత, గాజులపల్లి మేరీ స్వరూప, గోపాల్‌పూర్ ఎం.శ్రీధర్, గుంజపడుగు జే.భాస్కర్‌లను గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియామించారు.

మంథని చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం



నవతెలంగాణ-మంథని
మంథని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్లపై అవిశ్వాస తీర్మానం నోటీసులను అదనపు కలెక్టర్ అరుణశ్రీకి 9 మందిమంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌ల పై అవిశ్వాసం మంథని మండలంలో చర్చనీయశంగా మారింది.

నాగారం పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-మంథని
పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యుడు జైపాల్ మాట్లాడుతూ సరైన నాయకుడికి ఓటు వేయడం ద్వారా గ్రామం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందుతుందని ఇందుకు మా గ్రామమే నిదర్శనం అని సర్పంచ్‌ని కొనియాడారు.అనంతరం ఉపసర్పంచ్ మాట్లాడుతూ తమ పదవీకాలంలో గ్రామంలో చెప్పుకోదగిన మార్పులు చేశామని పరిశుభ్రత పచ్చదనం విషయంలో ప్రజల్లో మార్పు తీసుకువచ్చినట్లు పరిశుభ్రత పచ్చదనం కొనసాగే విధంగా ప్రజల్లో అవగాహన పెరిగినట్లు తెలిపారు. సర్పంచ్ బూడిద మల్లేష్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి కొరకు గత ఐదు సంవత్సరాలు అహర్నిషలు పనిచేశామన్నారు. గ్రామానికి జాతీయస్థాయిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జాతీయ పురస్కారంతోపాటు, స్వచ్ఛ సర్వేక్షన్-2023 రాష్ట్రస్థాయి పురస్కారాన్ని గెలుచుకున్నామని తెలిపారు. తనని సర్పంచ్‌గా ప్రజలు ఎన్నుకొని అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహకరించిన ఉపసర్పంచ్‌కు, పాలకవర్గ సభ్యులకు, అధికారులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేశ్వరి, తోకల శైలజ, రామ్ శ్రీనివాస్, చిప్ప సమ్మక్క, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-కోరుట్ల
75వగణతంత్ర దినోత్సవంను పురష్క రించుకొని టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు ఐఎఎస్ వరుణ్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషాలతో ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు తీసుకున్న సందర్భంగా వారికి పట్టణంలోని కావేరి గార్డెన్‌లో డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. సన్మానం పొందిన వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌తో ప్రశంసా పత్రాలు అందుకున్నందుకు ఉద్యోగంలో మాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం టీఎస్ఎన్‌పీడీసీఎల్ సర్కిల్, డివిజన్ అధ్యక్షుడు తిరుపతి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మా డివిజన్‌లో ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు తీసుకోవడం సంతోషమని, డివిజన్‌లో అందరూ వీరి స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు శ్రీహరి ప్రసాద్, నూనె లక్ష్మన్, జె ఉత్తమ్, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, లింబాద్రి పాల్గొన్నారు.



బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-కోరుట్ల
పట్టణంలోని శిశుమందిర్‌లో 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించగా గురువారం అయ్యప్ప స్వామి ఆలయ శాశ్వత అధ్యక్షుడు చిదురాల నారాయణ స్వామి ఆటలపోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటల ద్వారా మానసిక ధారుఢ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అందరూ అటలు ఆడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మల్టీ డిపార్ట్మెంట్ కమిటీపై జీఎం సమావేశం

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ : ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు వివరించే విషయాల పైన ఏరియా జనరల్ మేనేజర్ ఎల్‌వి.సూర్య నారాయణ ఎన్సీఓఏ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో చర్చిన అంశాలు 2023-24 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత,బొగ్గు రవాణా 2024-25 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ-యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు,తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకునేందకు కార్యాచరణ రూపొందించుటకు సమావేశం ఏర్పాటు చేశారు. సంస్థ అభివృద్ధికి,ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోవడానికి తీసుకోవలసిన చర్యలు గురించి అధికారుల దగ్గర నుండి సంస్థ అభివృద్ధికి చేయవలసిన వివిధ రకాల కార్యక్రమాల గురించి అన్ని డిపార్ట్మెంట్ల అధికారుల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నామని ఏరియా జీఎం ఎల్.వి. సూర్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి మదుసూధన్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం పాల్గొన్నారు.

7న కోరుట్లకు కేటీఆర్ రాక

నవతెలంగాణ-మెట్‌పల్లి
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించను న్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తెలిపారు. ఈ పర్యటనలో అయన కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలతో సమావేశమై పార్లమెంట్ ఎన్నికలు, పార్టీ భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కార్యకర్తలకు, నాయకుల కు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మెట్‌పల్లి
గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం, పంచాయతీ కార్యదర్శుల అక్రమ బదిలీలకు పాల్పడ్డ జిల్లా పంచాయతీ అధికారి పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్స్ నియామకం, పంచాయితీ కార్యదర్శుల బదిలీలలో జిల్లాపంచాయతీ అధికారి తన కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్‌ను ద్వారా డబ్బులు వసూలుకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేంపేట్ మాజీ ఉపసర్పంచ్ గొరుమతుల ప్రవీణ్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, నేరెళ్ల చిరంజీవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం:
ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ఆరవెల్లి అనిల్ మెకానిక్ మృతిచెందగా వారి కుటుంబ సభ్యుల పరామర్శించి మెట్‌పల్లి మెకానిక్ యూనియన్ పెద్ద సంఘం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు బూస రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, కార్యదర్శి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం:
గత ఐదు సంవత్సరాల పదవీకాలం గడిచి నేటితో పదవీ విరమణ చేస్తున్న సర్పంచులకు సన్మానం చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న గ్రామాల్లోని సర్పంచులకు పంచాయతీ పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇంతవరకు ప్రేమాభిమానాలు చూపించిన గ్రామస్తులకు ఎంతో రుణపడి ఉన్నామంటూ సర్పంచ్‌లు భావోద్వేగానికి గురయ్యారు.

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-జగిత్యాల:
మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో పోలీస్‌శాఖ ఉపయోగిస్తున్న ICJS,TSCOP,CCTNSలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసేటప్పుడు విచారణ రిపోర్ట్‌నందు నిందితుల యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. సీసీటీఎన్ఎస్ ప్రాజెక్ట్‌లో ఎంట్రీ చేయాలని ఎంట్రీ చేసేటప్పుడు నిందితుల యొక్క క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ యొక్క డాటా బేస్ ద్వారా ఎన్నో కేసులు చేధించవచ్చని తెలిపారు. అనతరం ICJS,TSCOP,CCTNS అప్లికేషన్ల పనితీరుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీ కోర్ సిబ్బంది అధికారులకు వివరించారు. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకరరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రవీంద్రారెడ్డి, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయుల డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-జగిత్యాల టౌన్
తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల జిల్లా సంఘం 2024 డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి గిరిజన ఉపాధ్యాయుల సంఘం వినతిపత్రం సమర్పించారు. ఫిబ్రవరి-15 సేవాలాల్ జయంతిని హాలీడేగా ప్రకటించి, పాఠశాలలకు ఉచిత విద్యుత్ అమలు చేయుటకై, ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు మెరుగైన పీఆర్సీ అమలు చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరిపుల గోవింద్ నాయక్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి మాజీ టీ ఉద్యోగుల జేఏసీ నేత హరి ఆశోక్ కుమార్, జడ్పీటీసీ భూక్య సరళ సురేందర్ నాయక్, నగవత్ బాలు నాయక్, రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు భూక్య గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
రాజన్న సిరిసిల్ల
శుక్రవారం ఫిబ్రవరి 02, 2024 www.navatelangana.com

మంత్రి పొన్నంపై తప్పుడు ప్రచారం సరికాదు

కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న వంగ గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ప్రచారం చేయడం సరైంది కాదని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మొదటిసారిగా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి ప్రభాకర్ గౌడ్ తనను పలకరించేందుకు, సన్మానించేందుకు నాయకులు, కార్యకర్తలు స్టేజీపైకి పెద్ద ఎత్తున వెళ్లడంతో వారిని కిందికి వెళ్లమని చెప్పడం జరిగిందన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎంతకు వినకపోవడంతో తానే స్వయంగా తన కార్యకర్తలను కిందకు దించే క్రమంలో కొంత తోపులాట జరిగిందని దానిని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని పొన్నం ప్రభాకర్ మీడియోను వైరల్ చేయడం సరికాదని వంగ గిరిధర్‌రెడ్డి అన్నారు.

నేటి నుంచి పల్లెల్లో ప్రత్యేక పాలన

గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం పూర్తవ్వడంతో ప్రత్యేక అధికారులు పాలన నేటితో ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలన అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. అయితే మేజర్ గ్రామపంచాయతీలకు మండల అధికారులను నియమించడమే కాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు గెజిట్ అధికారులను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా జిల్లా యంత్రాంగం నియమించారు. జిల్లాస్థాయి అధికారులు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉంటూ ప్రత్యేక పాలన సవ్యంగా కొనసాగేలా చూడనున్నారు. ఈ నెల 3న రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్గనిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు స్పెషలాఫీసర్లను ఖరారు చేశారు. పాలక వర్గం రద్దవ్వడంతో నేటి నుంచి పంచాయతీ పాలనా వ్యవహారాలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులన్నీ ప్రత్యేక అధికారులు ద్వారా కొనసాగనున్నాయి.

- నవతెలంగాణ, తంగళ్ళపల్లి

- గెజిట్ అధికారులను కేటాయించిన జిల్లా యంత్రాంగం
- ఎమ్మార్వోకు తంగళ్ళపల్లి, పద్మనగర్
- ఎంపీడీవోకు బస్వాపూర్, బాలమల్లు పల్లె
- స్పెషలాఫీసర్, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్
- 3న మంత్రి మార్గదర్శకాలు విడుదల

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పాలక వర్గాల ఐదేళ్ల పదవీ కాలం గురువారంతో ముగిసింది. ఇక నుంచి ప్రత్యేక అధికారుల పాలన నేటి నుండి గ్రామాల్లో కొనసాగనుంది. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితులున్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది. తెలంగాణ వచ్చాక ప్రత్యేక అధికారుల పాలన పెట్టడం రెండో సారి అవుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న 255 గ్రామపంచాయతీలో ప్రత్యేక పాలన శుక్రవారం నుంచి మొదలుకానుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల్ని నియమించినందున వారి సారధ్యంలోనే పంచాయతీల పాలన వ్యవహారాలు నడవనున్నాయి.ప్రత్యేక అధికారుల పాలన గ్రామ పంచాయతీ పాలక వర్గంలోని సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల పదవి కాలం ముగిసినందున ప్రత్యేక అధికారులు ఆ భాధ్యతల్ని నిర్వహించనున్నారు. జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిపాలన వ్యవహారాలు, ప్రజల అవసరాలకు సంబంధించి తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పచ్చదనం,పన్నుల వసూళ్ళు, నిర్మాణాలకు అనుమతులు, ఇతర పనులన్నీ కూడా ప్రత్యేక అధికారులు నిర్వహించనున్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు గెజిటెడ్ అధికారుల్ని ప్రత్యేక అధికారులు గా నియమింపబడ్డారు. ప్రత్యేక అధికారులుగా జిల్లా యంత్రాంగం ఎంపీడీవో, ఎంఆర్‌ఓ, తో పాటు



ఎంఈఓ,డిప్యూటీ తహసీల్దారులు, ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ, ఇరిగేషన్ ఏఈ, పి ఆర్ ఏ ఈ, గ్రామీణాభివృద్ధి, హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ,పశువైద్యాధికారి, వ్యవసాయ శాఖ అధికారుల ను నియమిస్తున్నారు. తంగళ్ళపల్లి మండలంలో 30 గ్రామ పంచాయతీలకు 15 మంది ప్రత్యేక అధికారులుగా జిల్లా అధికారులు నియమించారు. ఒక్కో ప్రత్యేక అధికారికి రెండు గ్రామాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వీరంతా కూడా నేటి నుంచి కేటాయించిన గ్రామాలలో అధికార బాధ్యతలు స్వీకరించనున్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంతోపాటు పద్మనగర్ గ్రామపంచాయతీ లకు ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ వెంకటలక్ష్మి, బస్వాపూర్,బాలమల్లుపల్లె గ్రామపంచాయతీలకు ఎంపీడీవో లచ్చాలు బాధ్యతలు స్వీకరించనున్నారు.ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు ఇప్పటికే ఆ గ్రామాలకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాల గురించి తెలుసుకుంటున్నారు. పదవి కాలం ముగిసినందున గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పంచాయతీ కార్యదర్శులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు.

కానీ కొన్ని గ్రామపంచాయతీల రికార్డులను కొందరు సర్పంచులు పంచాయతీ కార్యదర్శుల వద్ద నుండి బలవంతంగా లాక్కెళ్ళినట్లు పూర్తిస్థాయిలో పంచాయతీకి సంబంధించిన రికార్డులను పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లు ఇవ్వలేదు అని ఆరోపణలు సర్పంచుల పదవీకాలం ముగియడంతో తర్వాత వచ్చే సర్పంచులు వారికి రావలసిన బిల్లులు చెల్లించారు అనే నిబంధనతో రికార్డులను గ్రామపంచాయతీలకు ఇవ్వకుండా అట్టే పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనున్నందున నిధుల డ్రా, జమలకు సంబంధించి చెక్ పవర్ ను ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం సంతకాల కీలను ఇవ్వనుంది. గతంలో పాలక వర్గంలోని సర్పంచ్, ఉప సర్పంచ్లకు జాయింట్ చెప్పవర్ ఉండేది. ప్రస్తుతం పాలక వర్గం లేనందున ఇద్దరు కూడా ప్రభుత్వ అధికారులు గ్రామ పంచాయతీకలు వచ్చే రాష్ట్ర ఫైనాన్స్, సెంట్రల్ ఫైనాన్స్ నిధుల్ని డ్రా చేయడం, జమ చేయడం, ఖర్చు చేయడమంతా వీరిద్దరి పర్యవేక్షణలో జరగనుంది. నిధుల విషయంలో ఎలాంటి తప్పిదాలు జరిగినా చట్టపరంగా జాయింట్ చెక్ పవర్ ఉన్న ప్రత్యేక అధికారి, కార్యదర్శి బాధ్యత వహించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక పాలన అమల్లోకి రానున్న నేపథ్యంలో సర్పంచ్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సర్పంచ్లకు మరికొంత కాలం పదవి బాధ్యతలు అప్పజెప్పాలని కోరుతూ వచ్చిన సర్పంచ్లు ఏకంగా కోర్టు మెట్లెక్కారు. ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాభివద్ధి, ప్రజా అవసరాల కోసం చేసిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కో జీపీలో కనీసం పది లక్షల మేరకు బిల్లులు రావాలి.ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో చేపట్టిన క్రీడా ప్రాంగణాలు, వైకుంఠదామాలు, రైతు వేదికలు, ప్రకతి వనాలు, మన ఊరు-మన బడి కింద వివిధ రకాల పనుల్ని సర్పంచ్లు చేశారు.సకాలంలో బిల్లులు రాకపోవడంతో సర్పంచ్ లు అప్పులు చేయాల్సి వచ్చింది. అట్టి బిల్లుల్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరో పక్క ఐదేళ్ల పదవి కాలం ముగిసినందున వెంటనే స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలనే డిమాండ్ కూడా ఉంది.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న దశ్యం

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండల పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు గజసింగవరం గ్రామా నికి చెందిన చెల్లా నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నామినీ ఐనా చెల్లా నరసయ్య కు ప్రధాన జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా సహకార బ్యాంక్ ఆధ్వర్వంలో 2లక్షల చెక్కును నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సేవింగ్స్ బ్యాంకు ఖాతా కలిగి పాలసీ దారుడు మరణించిన ఎడల నామినీ బీమా కవరేజ్‌ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి, సీఇఓ రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోగులింగం యాదవ్, మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో ముస్తాబాద్ విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న జిల్లా విద్యా అధికారి

నవతెలంగాణ - ముస్తాబాద్ : తెలంగాణ గణిత ఫోరం టిఎంఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత పోటీలు లో జడ్పీహెచ్ఎస్ ముస్తాబాద్ పాఠశాల చెందిన దయానంద్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో తతీయ బహుమతి సాధించాడు. దయానంద్ రాష్ట్రస్థాయిలో తతీయ బహుమతి సాధించిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ , టి ఎం ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు హనుమాండ్లు, ప్రధాన కార్యదర్శి బచ్చు అశోక్ , ఉపాధ్యక్షులు నల్ల పరచరాములు , సీనియర్ ప్రధానోపాధ్యాయులు మనోరాచార్య , విద్యాశాఖ కార్యాలయంలో దయానంద్ ను అభినందించారు.

మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్


అధ్యక్షులు లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు.

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని పోతుగల్ గ్రామ మున్నూరు కాపు పటేల్ సంగం నూతన కార్యవర్గం గురువారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా, వరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా, ఆది లక్ష్మణ్, కోశాధికారిగా, జిల్లాల బిక్షపతి, ఆర్గనైజర్ సెక్రటరీ, జిల్లెల్ల రాజు, కార్యవర్గ సభ్యులు, జిల్లా ముత్యం, వారి ప్రతాప్, తోట ధర్మేందర్, ముచ్చర్ల నరేష్, ఎన్నికైనట్లు సంఘ తెలిపారు.

గోరుముద్ద కార్యక్రమం ప్రారంభం


విద్యార్థులకు గోరుముద్దను ప్రారంభిస్తున్న దశ్యం

నవతెలంగాణ - గంభీరావుపేట : మండల పరిధిలోని నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాచర్ల గొల్లపల్లి వైద్యులు ఐనటువంటి డాక్టర్ కొండ ఆంజనేయులుగౌడ్ ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా నాగంపేట గ్రామంలో పని చేసినందుకు గ్రామంపై ఉన్న మక్కువతో గోరుముద్ద కార్యక్రమానికి రూ.10వేల ఆర్థిక సాయం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండ అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఆంజనేయులు గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య, తాజా మాజీ చైర్మన్ మామిండ్ల రాజు, ప్రజా ప్రతినిధులు దోమకొండ ఎల్లం,మేర్గు నాగభూషణం, త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు బిట్ల దేవరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

సీఎస్ఐ చర్చిని సందర్శించిన ఎన్నారై


ఎన్నారై దంపతులను సన్మానిస్తున్న చర్చి సభ్యులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని దమాల గ్రామంలోని రామిండ్లవాడలో నూతనంగా నిర్మిస్తున్న సిఎస్ఐ చర్చిని గురువారం ఎన్నారై డాక్టర్ పాకలపాటి సూర్య ప్రకాశ్- ప్రియాంకలు సందర్శించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ తాము పెరిగిన ఊరికి ఎదో ఒక సేవ చేయాలనే ఉద్దేశంతో త్వరలోనే తప్పకుండా తాము పెరిగిన ఊరికి ఎదో ఒక సేవ రూపకంగా రుణం తీర్చుకుంటామని తెలిపారు. సిఎస్ఐ చర్చిని సందర్శించడానికి వచ్చిన సూర్య ప్రకాశ్ దంపతులకు గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మణిరత్నం, చర్చి అధ్యక్షులు జార్జ్, సంఘ పెద్దలు, క్రైస్తవులు రత్నమ్మ గుంటి సూర్యారావు, స్వామి, పౌలు, దేవదానం, రామిండ్ల కుమార్, రామిండ్ల పద్మరావులు పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ - రుద్రంగి :

సర్పంచులు పదవీకాలం ముగియడంతో రుద్రంగి మండలంలోని పది గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ శంకర్ తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ.రుద్రంగి గ్రామ పంచాయితీ కి ఎంపీడీఓ శంకర్,అడ్డబోర్,గ్రామం గైది గుట్ట గ్రామాలకు తహసీల్దార్ శ్రీ లత, మానాల గ్రామానికి ఎంపీవో సుధాకర్, సర్పంచ్ తండా,రూప్లా నాయక్ తండా గ్రామాలకు పంచాయతీ రాజ్ ఏఈ మనోహర్,బడి తండా,చింతామణి తండా గ్రామాలకు నయబ్ తహసీల్దార్ యాదగిరి, దెగవత్ తండా,వీరుని తండా గ్రామాలకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎండీ రఫీ లను నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుండి ఆదేశాలు వచ్చినట్లు మండల పరిపాలన అధికారి శంకర్ తెలిపారు.

గ్రామ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ - బోయినిపల్లి : బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గురువారం నాడు శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా మినుకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎర్ర రవి, ప్రధాన కార్యదర్శి బీమ తిరుపతి, కార్యదర్శిగా చేపురీ వెంకటేష్, క్యాషియర్ సింగర్ మధు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బొప్పాపూర్ విద్యార్థి


విద్యార్థి పి.అమర్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.అమర్ బుధవారం రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడని గురువారంపీఈటీ ప్రభాకర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లలోని మినీ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలలో, అండర్ 12లాంగ్ జంప్‌లో ప్రథమ బహుమతి పొందిన పి.అమర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అమర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్, విద్యార్థులు అభినందించినట్లు పీఈటీ ప్రభాకర్ తెలిపారు.

శ్రీఆంజనేయ ఆలయంలో చోరీ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డులోని సద్దిమద్దుల సంఘం ప్రక్కన ఉన్న శ్రీ అంజనేయస్వామి ఆలయంలోకి దొంగలు బుధవారం రాత్రి ప్రవేశించి హుండిని పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. శ్రీఆంజనేయస్వామి ఆలయానికి ప్రతిరోజు స్వామివారి దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు ఉదయం హుండీని గమనించి సద్ది మద్దుల సంఘం ప్రతినిధులకు సమాచారం అందించారు. సద్ది మద్దుల సంఘం అధ్యక్షులు వంగ బాల్‌రెడ్డి విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆలయానికి వచ్చి హుండిని పరిశీలించి వెళ్లారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న పురాతన శివాలయం బాలాలయంలో గత వారం రోజుల క్రితం దొంగలు చొరబడి చోరీకి విఫలయత్నం చేశారు. ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు మర్చిపోకముందే శ్రీఆంజనేయస్వామి ఆలయంలోని హుండిలోని నగదును దొంగలు అపహరించుకపోయారు. ఈ సంఘటనతో ఆలయాలనే దొంగల టార్గెట్ చేశారనే ప్రచారం జరుగుతుంది.

విద్యార్థులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ - వీర్నపల్లి :

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం అంగన్ వాడి కేంద్రంలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి వేములవాడ మున్సిపల్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న నగరపు దేవేంద్ర బహుమతులు వితరణ చేసిన బహుమతులను సర్పంచ్ గొర్రె కరుణ రంజిత్, జూనియర్ అసిస్టెంట్ దేవేంద్ర అందజేసి మాట్లాడారు. అనంతరం గ్రామ సర్పంచ్‌కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నలిమేటి సుశీల, ఎస్ ఎం సి చైర్మన్ నగరపు దేవేందర్, సీఆర్పీ శ్రీలత, ఉపాధ్యాయురాలు మమత ఉన్నారు.

ముగిసిన పాలకవర్గాల పదవీకాలం

పలు గ్రామాల్లో వీడ్కోలు సన్మానాలు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : గ్రామాల పంచాయతీ పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం గురువారంతో ముగిసింది. 2019 ఎన్నికల తర్వాత ఎన్నికల్లో జనవరి 30న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, పాలకవర్గాలు 2019 ఫిబ్రవరి 2న పదవీ బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాల కాలం లో ఆ గ్రామాల అభివృద్ధికి బాటలు వేశారు. పదవీకాలం ముగియడంతో చివరి రోజున ఆయా గ్రామాల్లో పాలకవర్గాలకు గ్రామస్తులు సన్మానించారు. గ్రామాల్లో వారు చేసిన సేవలను కొనియాడారు. పదవీకాలం ముగిసే వారం రోజుల ముందు పలు గ్రామాల్లో పాలకవర్గాలు ఆగమేగాల్లో పలు తీర్మానాలు చేపట్టారు. చివరి రోజుల్లో ఎవరేం చేస్తారులే అన్న చందంగా పాలకవర్గాలు వివరించాయి. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గత పది రోజుల క్రితం నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని అధికారులకు తెలుపకుండా ఆగమేఘాల్లో పాలకవర్గం ఆ భవనాన్ని ప్రారంభించారు. దీంతో ఉన్నత అధికారులు సర్పంచ్‌తోపాటు పంచాయతీ కార్యదర్శికి సంబంధిత పిఆర్ఏఈకి నోటీసులను అందించింది. ఇది జరిగిన మరో మూడు రోజుల్లో జిల్లెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎవరికి తెలుపకుండా గ్రామ సర్పంచ్ మాట్ల మధు పాలకవర్గం మండల శాఖ అధికారులకు,ఉన్నత స్థాయి అధికారులకు ఎవరికి సమాచారం తెలుపకుండానే నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని కాస్త అధికారులకు తెలవకుండానే గోప్యంగా ఉంచారు. పాలకవర్గాల చివరి రోజు గురువారం రోజు పాత గ్రామపంచాయతీ భవనాన్ని గ్రంథాలయంగా మారుస్తూ చివరి రోజు గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ పాలకవర్గాల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు అభివృద్ధి పనుల్లో గ్రామ సభలో పార్క్ వర్గాలను సర్పంచ్‌ను నిలదీసిన ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పద్మ నగర్ గ్రామపంచాయతీలో కేవలం ఒక కమ్యునిటీకి చెందిన వారు మాత్రమే నూతన ఇంటి నిర్మాణాలు చేపడితే వారికి అనుమతులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు గురిచేస్తూ చాలా కాలంగా అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేసిన ఘటనలు ఉన్నాయని ప్రజలు వాపోయారు. ఇక ప్రత్యేక పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపడతారా లేక ఇబ్బందులు ఇలానే కొనసాగుతాయా అని అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.

పదో తరగతి పరీక్షలకు సంసిద్ధులై ఉండాలి

విద్యార్థులకు డీఈఓ రమేష్ సూచన

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 10వ తరగతి విద్యార్థులు సంసిద్ధులై, మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించాలని డీఈఓ రమేష్ విద్యార్థులకు సూచించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరమ్ అధ్వర్యంలో 10వ తరగతి పిల్లలకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా డీఈవో హాజరయ్యి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో వుంటు సమయమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే 10వ తరగతి పరీక్షలకు మంచిగా సంసిద్ధులై, మంచి ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. మెరుగైన ఫలితాలకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ తంగళ్లపల్లి మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ హై స్కూల్ కేటగిరీ నుండి మొదటి స్థానం పొందిన సజ్జనం దేవలక్ష్మీ (జెడ్ పి హెచ్ ఎస్ ఒబూలపూర్), ద్వితీయ స్థానంలో జెడ్ పి హెచ్ ఎస్ జిల్లెల్ల విద్యార్థి ఎండీ. జుమెర్, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి


విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న డీఈవో

ప్రథమ స్థానం కేజీబీవీ విద్యార్థిని జి. శృతి, ద్వితీయ స్థానంలో మోడల్ స్కూల్ మండేపల్లి విద్యార్థి ఎం. సంతోష్, తెలుగు మీడియం నుండి జెడ్ పి హెచ్ ఎస్ జిల్లేళ్ళ విద్యార్థి పి.మల్లేష్ లకు డీఈవో రమేష్ కుమార్ విద్యార్థులకు ప్రశంస పత్రాలను ఈ కార్యక్రమంలో ఎంఈఓ దూస రఘుపతి, ఎస్ ఓ పాసికంటి సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యయులు శంకర్ నారాయణా,తంగళ్లపల్లి మండల సోషల్ టాలెంట్ టెస్ట్ ఇంచార్జ్ గుండెల్లి రవీందర్, సజ్జనమ్ శ్రీనివాస్, రఘుపతి,బూట్ల శ్రీనివాస్ , నరసింహ రెడ్డి, రమాదేవి,పద్మావతి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్


విద్యార్థుల కు భోజనం వడ్డిస్తున్నా సర్పంచ్ ప్రభలత మనోహర్

నవతెలంగాణ - రుద్రంగి :

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ గురువారం తనిఖీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలని అన్నారు. పౌష్టికాహార పదార్థాలతో పాటుగా వంటకాలను రుచికరంగా వండాలని సూచించారు. సర్పంచ్ పదవి ముగింపు సందర్భముగా మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామిడి సమ్మిరెడ్డి, సీఆర్పీ ఎంగాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

నేవూరి వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి


కార్యదర్శికి వినతి సమర్పిస్తున్న బండారి బాల్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సిరిసిల్ల బ్లాక్ సమితి అధ్యక్షుడు, మాజీ ఎంపిపి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నేవూరి వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేయాలని గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి దేవరాజుకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి వద్నాల నర్సయ్యలు వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. బుధవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో కొన్ని విగ్రహాలు ఏర్పాటు చేయడానికి తీర్మాణం చేయడం జరిగిందని వాటికన్నా ముందు మండలానికి ఎంతో సేవ చేసిన నేవూరి వెంకట్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని బాల్‌రెడ్డి కోరారు.

రామగుండం నగర కమిషనర్‌కు సమ్మె నోటీసు


సమ్మె నోటీసు అందజేస్తున్న రామగుండం కార్పొరేషన్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వై.యాకయ్య

నవతెలంగాణ - గోదావరిఖని : ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె జయప్రదానికై సమ్మెలో కార్పొరేషన్ కార్మికులు కూడా పాల్గొంటారని తెలియజేస్తూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్‌కు రామగుండం కార్పొరేషన్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వై.యాకయ్య సమ్మె నోటీసును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, లేదంటే ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టుగా రూ.19వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని. తదితర విషయాల మీద జరుగుతున్న సమ్మెలో కార్పొరేషన్ కార్మికులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కార్మిక సంఘం అధ్యక్షులు కిషన్ నాయక్, కార్యదర్శి రాధాకష్ణ, రాష్ట్ర శ్రామిక మహిళా కన్వీనర్ వడ్లకొండ నాగమణి, బోయిన్ రవీందర్, చంద్రయ్య, పిట్టల సంతోష్ తదితరులున్నారు.

ఆర్‌ఎఫ్‌సిఎల్ నుంచి జనవరి నెలలో 1,22,489.10 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి


ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా

నవతెలంగాణ - గోదావరిఖని: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి జనవరి మాసంలో 1,22,489.10 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగిందని ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో తెలంగాణకు 50,945.58 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 19,091.52 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 12,120.84 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 5,982.30 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 20,574.54 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 8,142.48 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 5,631.84 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో 1,22,489.10 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో ముత్తారం విద్యార్థులు ప్రతిభ


సర్టిఫికేట్లను ప్రదానం చేస్తున్న హెచ్ఎం

నవతెలంగాణ - ముత్తారం: సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షను గురువారం నిర్వహించారు. మండలానికి సంబంధించిన ఎనిమిది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంఘిక శాస్త్ర ప్రతిభాపాట పరీక్షల్లో పాల్గొన్నారు. మొత్తం 24 మంది విద్యార్థులు ఈ ప్రతిభాపాటవ పరీక్షలో పాల్గొని పరీక్షలు రాశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులు టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచారు. సోషల్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు జడ్పిహెచ్ఎస్ ముత్తారం పాఠశాల హెచ్ఎం బహుమతులను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. టిఎస్ఎంఎస్ దర్యాపూర్‌కు సంబంధించిన విద్యార్థిని ఎం.నిహారిక మొదటి బహుమతి గెలుచుకోగా, జడ్పీహెచ్ఎస్ పోతారంకు చెందిన వై.రాజకుమార్ రెండవ బహుమతి పొందారు. కేజీవీబీ ముత్తారంకు చెందిన విద్యార్థిని అక్షిత మూడో స్థానంలో నిలిచింది. మండలం నుండి ఈ ముగ్గురు విద్యార్థులు 3న పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లాకు చెందిన సోషల్ ఫోరం బాధ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముత్తారం మండలానికి చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ లింగం శ్రీనివాస్, ఓడేడు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మూల శ్రీనివాస్, టీఎస్ ఎంఎస్ ధర్యాపూర్ కు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బడే భూమయ్య, సుంకె రాజ్, భాస్కర్, రాజయ్య మనోలత తదితరులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఏరియాలో 112శాతం బొగ్గు ఉత్పత్తి

ఉత్పత్తి వివరాలు వెల్లడించిన ఏరియా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ : జనవరి మాసానికి సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత,రవాణా వివరాలను తెలియ జేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. జనవరి మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 9,02,700 టన్నులకు గాను 10,07,428 టన్నులు (112%),ఓబీ వెలికితీత 53,00,000 క్యుబిక్ మీటర్లగాను 48,40,473 క్యూబిక్ మీటర్లతో 91 % ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 9,36,994 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు.2023-24 ఆర్థిక సంవత్సరములో 76,42,300 టన్నులకు గాను 74,87,572 టన్నులు (98%) బొగ్గు ఉత్పతి లక్ష్యాలను సాధించడం జరిగిందని, రాబోయే రెండు నెలలలో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని వారు అన్నారు. సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ధీశానిర్దేశంలో సంచాలకుల పర్యవేక్షణలో ఉత్పత్తి లక్ష్యాలు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. అలాగే ఈ ఆర్జీ2 ఏరియా ఓసిపి.3 సిహెచ్పి నుండి రికార్డ్ స్థాయిలో 217 రేకుల రవాణా చేయడం జరిగిందని దీనికి సహకరించిన ఉద్యోగులకు అధికారులు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిలో వార్షిక లక్ష్యాలు సాదించాలని అన్నారు.ఈ సమావేశంలో వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓ టు జీఎం బచ్చ రవీందర్, డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (ఐఈ) మురళీకష్ణ, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివై పిఎం వేణుగోపాల్,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచులకు ఆత్మీయ సత్కారం


సర్పంచులను సన్మానిస్తున్న ఎంపిడిఓ

నవతెలంగాణ - రాయికల్ : సర్పంచుల పదవీకాలం గురు వారంతో ముగియడంతో రాయి కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ 32 గ్రామాలకు చెందిన సర్పంచులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరిని శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివద్ధికి, గ్రామాలలో రోడ్లు, శ్మశానవాటికలు, పకతి వనాలు, డంపింగ్ యార్డు, డ్రైనేజీలు వంటి పలు సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సరిపోక అప్పులు చేసి అభివృద్ధికి పాటు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వం,అధికార యంత్రాంగం బకాయి ఉన్న బిల్లులను సత్వరమే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలను అభివృద్ధి చేసి జిల్లాకు, రాష్ట్రానికి అవార్డు తీసుకొచ్చిన ఘనత సర్పంచులదే అన్నారు. మరోసారి అవకాశం వస్తే పోటీలో నిలుస్తామని పలువురు మహిళ తాజా మాజీ సర్పంచులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి,జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం, వైస్ ఎంపీపీ మహేశ్వర్, ఎంపీఓ సుష్మా, పంచాయతీ కార్యదర్శులు, తాజా మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు సీఐటీయూ నాయకుల వినతి



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుని వారి స్వగహంలో కలిసి సమస్యలపై గురువారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత రెండు, మూడు నెలలుగా వివిధ గ్రామాల్లో కార్మికుల వేతనాలు బకాయి ఉన్నాయని అన్నారు. గత సంవత్సరం జరిగిన 34 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా బకాయి ఉన్నాయని, అధికారులకు చెప్పి వెంటనే కార్మికుల జీతాలు ఇప్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతామని, మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాగ్దానాల అమలుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే విజయ రమణారావు స్పందిస్తూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి, కాజా, జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాళ్ల లచ్చయ్య, వివిధ మండలాల నాయకులు కవ్వంపల్లి దేవేందర్, నగేష్, సంపత్, లక్ష్మణ్, నాగయ్య, నరేష్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతులకు ఉచిత టైలరింగ్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా నాగారం సెంటర్‌లో మహిళలకు, యువతులకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతిమ పౌండేషన్ నిర్వహకులు తెలిపారు. ఈ శిక్షణ తీసుకునే వారికీ ఉచిత భోజన వసతి, హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని, సుమారు 3నెలల పాటు శిక్షణ కాలం ఉంటుందని తెలిపారు. ఉత్సహం ఉన్న యువతులు తమ పేర్లను నమోదు చేసుకోవాని, పూర్తి వివరాల కోసం 9440806506 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

సింగరేణి ఆర్జీ1 నుంచి 106శాతం బొగ్గు ఉత్పత్తి

జనవరి మాసపు బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం



నవతెలంగాణ - గోదావరిఖని : సింగరేణి ఆర్జీ 1 నుంచి జనవరి మాసంలో 3,97,400 టన్నులకు గాను 4,22,639 టన్నులతో 106శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం చింతల శ్రీనివాస్ వెల్లడించారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. గనుల వారిగా జిడికె 1, 3వ ఇంక్లయిన్ నుంచి 13,885 టన్నులు, జిడికె 2, 2ఎ నుంచి 17,827 టన్నులు, జిడికె 11వ గని నుంచి 42,519 టన్నులు, ఓసిపి 5 నుంచి 3,48,408 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వివరించారు. వార్షికంగా ఈ జనవరి మాసం వరకు సింగరేణి ఆర్జీ 1 నుంచి 36,42,300 టన్నులకు గాను 34,60,952 టన్నులతో 95 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. మొత్తం సింగరేణి ఆర్జీ 1లో 43,80,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యంకు గాను జనవరి మాసం వరకు 79శాతం బొగ్గు ఉత్పత్తి జరిపినట్లు తెలిపారు. వార్షిక సంవత్సరం ముగింపునకు మరో రెండు నెలల గడువు ఉండగా, 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు మరో 21శాతం మిగిలుంది. సింగరేణి సంస్థ 2023-24 ఉత్పత్తి లక్ష్యం 78 మిలియన్ టన్నులలో ఇప్పటి వరకు 72.2శాతం పూర్తయింది. ఇప్పటి వరకు జరిగిన బొగ్గు ఉత్పత్తిలో 94.7శాతంతో బెల్లంపల్లి మొదటి స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో 92.5శాతంతో మణుగూర్, మూడవ స్థాననంలో 85.5శాతంతో ఎల్లందు, నాల్గవ స్థాననంలో 81.8శాతంతో ఆర్జీ 3 ఏరియా, ఐదవ స్థానంలో 79.7శాతంతో ఆర్జీ 2 ఏరియా, 6వ స్థానంలో 79శాతంతో ఆర్జీ 1 ఏరియా ఉండగా, 73.1శాతంతో కొత్తగూడెం, 72.3శాతంతో మందమర్రి, 70.2శాతంతో శ్రీరాంపూర్, 68.3శాతంతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, 54.4శాతంతో భూపాలపల్లి ఏరియా వరుసగా మిగతా స్థానాల్లో ఉన్నాయి. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న మరో రెండు నెలలు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం బొగ్గు ఉత్పత్తి తీసేందుకు సమష్టిగా కృషి చేయాలని జీఎం చింతల శ్రీనివాస్ అధికారులు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఈ విలేకరుల సమావేశంలో పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి, ఇతర అధికారులున్నారు.

నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
- 12న పాఠశాలలు, అంగన్‌వాడీల్లో మాత్రల పంపిణీ


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నులిపురుగుల నివారణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్త హీనతతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలని అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీచేస్తామని తెలిపారు. జిల్లాలోని 706 అంగన్ వాడి కేంద్రాలు , ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 2,41,721 మంది 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 2,65,893 (10 శాతం బఫర్ స్టాక్) నులి పురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, జిల్లాలోని ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈనెల 12 నాడు అనారోగ్య కారణాలు, వివిధ ఇతర కారణాల వల్ల మాత్రలు వేసుకోని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 19 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఫిబ్రవరి 12న హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కృపా బాయ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవి సింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే. రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీవోఎస్‌హెచ్ యాక్ట్ పట్ల అవగాహన అవసరం

- మహిళలలకు పనిచేసే చోట వేధింపుల నివారణకు ఎల్‌సిసి కమిటీ ఏర్పాటు
- గోప్యంగా షీ టీం ద్వారా మహిళల సమస్యలు పరిష్కరిస్తున్నాం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ


అవగాహన కల్పిస్తున్న షీ టీం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పీవోఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళలు అవగాహన కల్గి ఉండాలని, పనిచేసే ప్రదేశాలలో వేధింపులకు గురైతే వెంటనే మహిళా వేధింపుల నిరోధక కమిటీకు ఫిర్యాదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పీవోఎస్‌హెచ్ యాక్ట్ పట్ల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కమిటీలు ఉన్నాయని, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కోసం 10 మంది కంటే అధికంగా మహిళలు పని చేసే చోట ఇంటర్నల్ కమిటీ లను ఏర్పాటు చేయాలని పి.ఓ.ఎస్.హెచ్. 2013 చట్టం నిర్దేశించిందని, ఆ చట్టం ప్రకారం పది మంది కంటే తక్కువ మహిళా ఉద్యోగులు ఉన్న వారి కోసం లోకల్ ఫిర్యాదు కమిటీ ఉంటుందని అన్నారు. మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీం బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు చేసే మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని, మహిళలపై వేధింపుల నివారణ కోసం సఖి కేంద్రాల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ సి.ఐ. క్రిష్ణ మాట్లాడుతూ షీ టీం ద్వారా మహిళలు చేసే ఫిర్యాదుల వివరాలు బయటకి చెప్పమని, మహిళలు పోలీస్ స్టేషన్ కు రావాల్సిన అవసరం కూడా ఉండదని , తమ ఫిర్యాదును సెల్ నంబర్ 6303923700 కు పంపాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం అధికంగా యువతులు ప్రేమ వలలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాజిక మాధ్యమాల్లో తమ వివరాలను ప్రైవసీ లో పెట్టుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలు పెంచు కోవద్దని, అనవసరపు లింకులు ఓపెన్ చేయవద్దని, ఆన్ లైన్ లో డబ్బు నష్టపోతే వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బేటి పడావో బేటి బచావో, బాల్య వివాహాల నివారణ, మహిళా సాధికారత వంటి పలు అంశాలపై నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎస్ఐ లు రాజేంద్ర ప్రసాద్, శివాని, జిల్లా కోఆర్డినేటర్ దయ అరుణ, జెండర్ స్పెషలిస్టులు సుచరిత, స్వప్న, ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పక్కా కార్యాచరణతో కుష్టు నియంత్రణకు చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ
- ఫిబ్రవరి13 వరకు కుష్టుపై స్పార్ష్ అవగాహన క్యాంపెయిన్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పక్కా కార్యాచరణతో పనిచేస్తూ కుష్టువ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు.గురువారం సమీకత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ మాట్లాడుతూ జిల్లాలోని కుష్టు రోగుల నిర్ధారణ కోసం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహి స్తున్నామని, ప్రతి వైద్య బృందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 2,02,297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహించే సిబ్బందికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని, ప్రభుత్వ నిర్దేశిత నమూనాల్లో రిపోర్టులు సకాలంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. వైద్య బందాలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఇంటింటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యులందరినీ ఏమైనా స్పర్శ లేని (మొద్దు బారిన), రాగి రంగులో కనపడే మచ్చలు ఉన్నాయా అని పరిశీలించి, అనుమానిత లక్షణాలను గుర్తించిన వారి జాబితాను స్థానిక వైద్యాధికారికి సిఫార్సు చేస్తారని, స్థానిక వైద్యాధికారి వీరిని పరిశీలించి వారికి కుష్టు వ్యాధి సోకినది, లేనిది నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి సోకిన వారికి ఉచితంగా ప్రభుత్వం నుండి మందులు అందిస్తామని, ఒకటి నుండి ఐదు సర్శ లేని మచ్చలు కలవారికి ఆరు నెలల ఎండీటీ (బహుళ ఔషద) చికిత్స,అంతకంటే ఎక్కువ మచ్చలు కలిగిన వారికి 12 నెలల చికిత్స అందిస్తామన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో 51 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు. కుష్టు వ్యాధిపై ఎటువంటి అపోహాలకు గురికావద్దనీ, ప్రతి ఒకరు ఆశాలు ఇంటికి వచ్చినప్పుడు పరీక్షలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపా బాయ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ రవి సింగ్, వైద్య అధికారులు డాక్టర్ అప్పారావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే. రంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డిపిఎంఓ పి.జయకర్, ఎన్‌టి ఈపి - పిఓ డాక్టర్ కెవి సుధాకర్‌రెడ్డి, ఎన్‌సిడి పిఓ డాక్టర్ మధుకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని టీచర్లపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్


జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : సమయపాలన పాటించని ప్రభుత్వ పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి టీచర్లు సరైన సమయపాలన పాటించకుండా స్కూళ్లకు వస్తూ పోతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బయోమెట్రిక్ విధానాన్ని అనుసరిస్తున్నారని చెబుతున్న, కేవలం బయోమెట్రిక్ విధానాన్ని తప్పించుకోవడానికి మిషన్లు రిపేర్ల పేరిట స్కూళ్లలో నుంచి తీసివేస్తున్నారని అన్నారు.టీచర్లు సమయపాలన పాటించకపోవడం వలన పాఠశాలలలోనే విద్యార్థులు క్రమశిక్షణ కోల్పోయి మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి ఏర్పడుతుందని, దీని ద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య పెరిగిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే టీచర్లు ఇష్టరీతిన సమయపాలన పాటించకుండా, ప్రభుత్వ పాఠశాల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సమయపాలన పాటించని టీచర్లపై, పాఠశాలలపై పర్యవేక్షణ చేయని మండల విద్యాధికారులపై సరైన పద్ధతిలో చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, నాయకులు సిద్ధార్థ్, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

తబితా ఆశ్రమంలో పిల్లల పుట్టిన రోజు వేడుకలు

పాల్గొన్న సింగరేణి ఆర్జీ-1 జిఎం


పిల్లలతో కేక్ కట్ చేయిస్తున్న సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్

నవతెలంగాణ - గోదావరిఖని: రామగుండం పట్టణంలోని తబితా అనాథ పిల్లల ఆశ్రమంలో ఆ పిల్లల పుట్టిన రోజు వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. గురువారం నిర్వహించిన ఆశ్రమ పిల్లల పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదిన తబితా ఆశ్రమంలోని అనాథ పిల్లలకు పుట్టి రోజు వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంత చక్కటి ఆశ్రమం నిర్వహిస్తున్న నిర్వహకులూ బూక్య వీరేంద్ర నాయక్, మీల దంపతులను జిఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మద్దెల దినేష్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు


అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని: ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె జయప్రదానికై సమ్మెలో బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ పాల్గొంటారని తెలియజేస్తూ గోదావరిఖని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. దేశ వ్యాప్త సమ్మెలో బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమ్మె నోటీసు అందించిన వారిలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్, మండల అధ్యక్షులు గుండు కనకయ్య, మండల ఉపాధ్యక్షులు దొంతుల పోచయ్య జిల్లా కోశాధికారి గౌరక్కగారి శ్రీనివాస్, కమిటీ మెంబర్లు కండ్రి శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

విన్నర్‌గా నిలిచిన పెద్దపల్లి రఘు టీం


బహుమతులు ప్రదానం చేస్తున్న మనాలీ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం జెన్‌కో గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. మొత్తం 35 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో రామగుండం దయాకర్ టీమ్, పెద్దపల్లి రఘు టీమ్ తలపడ్డాయి. హెూరాహెూరీగా జరిగిన ఈ పోటీలో రామగుండం టీమ్ పైన పెద్దపల్లి రఘు టీమ్ 78 పరుగులతో విజయం సాధించింది. ముగింపు కార్యక్రమానికి రామగుండ ం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. విజయం సాధించిన పెద్దపల్లి రఘు టీంకు 50వేల రూపాయలు. రన్నర్ రామగుండం దయాకర్ టీం 25 వేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పల్లె రవి, అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ పిల్లి రవి, గుర్రాల శ్రీధర్, సదానందం, కుంట కుమార్, నవీన్ ఉన్నారు. పోటీలను నిర్వహించిన అర్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద హర్షను వారు అభినందించారు.

ఓడేడులో అవగాహన కార్యక్రమం


సన్మానిస్తున్న సర్పంచ్ సిరికొండ బక్కారావు

నవతెలంగాణ - ముత్తారం : మండలం ఓడేడు గ్రామంలో సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఉప సర్పంచ్ భాను కుమార్, వార్డ్ మెంబర్ దాసరి భాగ్య లక్ష్మి, గ్రామ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ రాజనర్సు బృందం గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. యువత చెడు మార్గంలో నడవకుండా సన్మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో, అనారోగ్యాలతో చాలామంది మృత్యువాత పడుతున్నారని, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని, నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని, పాటల రూపంలో అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు ఈదునూరి పద్మ, కొండ్ర వెంకటేశ్వర్లు, ఇల్లందుల మల్లేష్, జిన్నరమ, సలేంద్ర రాజన్న, కస్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి తదితరులున్నారు. అనంతరం సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులను, పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ సిరికొండ బక్కారావు ఆత్మీయంగా సన్మానించారు.

ముత్తారం మండలంలో ప్రత్యేకాధికారుల నియామకం

నవతెలంగాణ - ముత్తారం: సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియడంతో ముత్తారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నియమించారు. మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీకి ఎండి.సమియుద్దీన్, దరియాపూర్‌కు డి.వేణుమాధవ్, హరిపురంకు ఎం.శ్రీధర్, ఇప్పల్లపల్లికి ఎం.సాయిరాం, కేశనపల్లికి కె.అజయ్‌కుమార్, ఖమ్మంపల్లికి ఎన్.సంధ్య లక్కారంకు హారిక, మచ్చుపేటకు ఎం.వరలక్ష్మి, ముత్తారంకు బి.రాజేశ్వరీ, మైదంబండకు కె.శ్రీనిఆవస్, ఓడేడుకు దేశ్‌పాండే మాధవి, పారుపల్లికి ఆర్.స్వరూప, పోతారంకు జి.ప్రణవ్ కుమార్, సీతంపేటకు సిహెచ్.ఉదయ్ కుమార్‌ను నియమిస్తూ కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

6న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పశుమిత్రలు


సమ్మె నోటీస్ ఇస్తున్న సిఐటీయు ప్రతినిధులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పశుమిత్రలు పాల్గొంటారని తెలియజేస్తూ కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కి తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్(సిఐటియు) ప్రతినిధులు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న పశుమిత్ర లకు శ్రమకు తగిన గుర్తింపు లేదని , వేతనం లేని పని చేస్తున్నారని అన్నారు. గుర్తింపు కార్డులు, యూనిఫారం, మెడికల్ కిట్ తదితర సౌకర్యాలు కల్పించాలని, చట్టబద్ధ సౌకర్యాలు ఏవి అమలు కావడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల ప్రియాంక, కోశాధికారి లింగాల సరిత ,సంధ్యారాణి, సునీత, ఆస్మా పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హుజురాబాద్ ప్రాంతంలో కొంతమంది గంజాయి విక్రయిస్తున్న సమాచారం మేరకు బుధవారం రాత్రి పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వెళ్తు పోలీసులను చూసి భయపడుతూ పారిపోయేందుకు యత్నించారు. అనుమానంతో వారిని పట్టుకొని విచారించారు. వారు కొద్ది రోజులుగా గంజాయిని పట్టణంలో కూలీలకు, విద్యార్థులకు అమ్ముతున్నారని తెలిపారు. గంజాయిని విక్రయిస్తున్న సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన అజయ్, జమ్మికుంటకు చెందిన గండికోట గనితోపాటు మైనర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 560 గ్రాముల ఎండు గంజాయిని , మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. కాగా వీరికి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకు నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన దండుగుల వెంకటేష్, పరశు రాములు కోసం గాలింపు చేయగా వారు పరారీలో ఉన్నారని తెలిపారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ సమ్మె నోటీసు..


నోటీసు అందిస్తున్న ఎడ్ల రమేష్, పున్నం రవి

నవతెలంగాణ - కరీంనగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిల భారత ఫెడరేషన్లు ఐక్యవేదిక ఈ నెల 16న అఖిల భారత సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంలో భాగంగా మన రాష్ట్రంలో రవాణా రంగా కార్మికులు కూడా సమ్మెలో భాగస్వామ్యం కావాలని, తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిస్తున్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్-22 సబ్ సెక్షన్(1) అనుసరించి గురువారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, ఆల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి కలిసి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ డాక్టర్ కె.సామ్యూల్ జాన్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధు రవాణా రంగ కార్మికులకు వర్తించే డిమాండ్స్ ఉన్నాయని, ప్రధానంగా రవాణా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. హిట్ అండ్ రన్ (106)(1)(2) రద్దు చేయాలని, ఎంవీ యాక్ట్ 2019 చట్ట సవరణ చేయాలని, ప్రభుత్వమే ఆన్‌లైన్ యాప్ తీసుకరావాలిని, మూడు నెలల పాటు ఆటోల మీద ఈఎంఐ మారుటోరియం ప్రకటించాలని, ప్రమాద బీమా 5 లక్షలు, ఆరోగ్యశ్రీ విధాన పరిరక్షణ ఉచిత వైద్యం మొత్తం రవాణా రంగా కార్మికులకు వర్తింప జేయాలన్నారు. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ప్రభుత్వం భరించాలన్నారు. మహిళలకు ఉచితం ఫ్రీ బస్సు ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు గీత, నేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లు డ్రైవర్స్‌కి జీవన భృతి నెలకు రూ.4,500 ఇవ్వాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్టు చెప్పారు. ఈ సమ్మె బాటలో జిల్లా రవాణా రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లోక్‌సభ ఎన్నికలకు వడివడిగా..

నవతెలంగాణ - కరీంనగర్

లోక్‌సభ ఎన్నికలకు మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయటంలో జిల్లా అధికార యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. పక్షం రోజుల క్రితమే ప్రాథమిక పనులు ప్రారంభించగా, శరవేగంగా పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తోంది. ఎన్నికల సంఘం చేసిన సూచనల మేరకు ఇప్పటికే ఓటరు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ వెలువరించగా, ఈ నెల 8న తుది జాబితా ప్రకటించేందుకు సన్నద్ధమవుతోంది. ఎన్నికలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధాలుండే ప్రభుత్వ శాఖల్లోని మూడేండ్లు నిండిన అధికారులను, సొంత జిల్లాలో పనిచేస్తున్న వారిని కూడా బదిలీ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు సంబంధిత అధికారుల వివరాలతో కూడిన జాబితాలు కూడా ఎన్నికల సంఘానికి పంపినట్లు జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. రేపో, మాపో ఆమోదముద్ర పడగానే బదిలీల ప్రకటన వెలువడనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగానే నిర్వహించినా, కొన్నిచోట్ల స్వల్ప అవాంతరాలు ఎదురయ్యాయి. ఈసారి అలాంటి వాటికి ఆస్కారమివ్వకూడదనే సంకల్పంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెల్పుతున్నారు.

పూర్తైన పోలింగ్ కేంద్రాల పరిశీలన..

ఎన్నికల ఘట్టంలో కీలక భూమిక పోషించే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కావాల్సిన ఏర్పాట్ల పరిశీలన పూర్తైంది. కరీంనగర్ జిల్లాలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 1338 పోలింగ్‌స్టేషన్లు ఉండగా, వీటిలో ఉన్న సౌకర్యాలు, అదనంగా కల్పించాల్సిన వసతులపై రూపొందించిన నివేదిక ఎన్నికల సంఘానికి పంపినట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ల లొకేషన్ల గుర్తింపు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్ల నియామకం కూడా పూర్తైనట్లు సమాచారం. ప్రతి బూత్‌కు 1500మంది ఓటర్లు మాత్రమే ఉండేలా, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్‌బూత్‌లో ఓటేసేలా, చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కూడా పూర్తిచేసినట్లు స్పష్టం చేస్తున్నారు.


కరీంనగర్‌లో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్(ఫైల్)

సిద్ధమవుతున్న ఎన్నికల శిక్షణ సామగ్రి..

ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానంలో ఎలాంటి సమస్యలు రాకుండా, ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సామగ్రి కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగుల వివరాలను కూడా ఎన్నికల సంఘానికి పంపించారు. ఎన్నికల సిబ్బందిని సమన్వయ పరిచే సెక్టోరల్ అధికారుల నియామకం కోసం అర్హులైన అధికారుల జాబితా కూడా ఈసి పంపారు. ఈసి నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే వారికి అవసరమైన శిక్షణ రెండు విడతల్లో ఇచ్చేందుకు అధికారులు కార్యచరణ రూపొందిస్తున్నారు. ఎన్నికల సిబ్బంది శిక్షణ ముగియగానే, ఈవీఎంల పనితీరు పరిశీలించే చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ప్రదర్శనలు..

ఈవీఎంల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు కరీంనగర్ బల్దియాలో కూడా ఈవీఎంల ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సామాన్య ప్రజలు సైతం ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నికల తేదీ సమీపించే వరకు ఈ ప్రదర్శన కేంద్రాలను కొనసాగించనున్నారు.

కొనసాగుతున్న కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం

డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదలైన అనంతరం కూడా జనవరి 1 2024 వరకు పద్దెనిమిదేండ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించేందుకు, ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. ఎన్నికల షెడ్యూలు విడుదల తేదీ వరకు కూడా నమోదు కొనసాగించనున్నట్లు వెల్లడిస్తున్నారు. వీరి పేర్లతో తుది జాబితాకు అనుబంధంగా మరో జాబితా రూపొందించి, విడుదల చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

పెరుగనున్న ఓటర్లు..

జిల్లాలో ఇటీవల ప్రకటించిన డ్రాఫ్ట్ జాబితా ననుసరించి 10,64,129 ఓటర్లుండగా, తాజాగా మరింత మంది పెరుగనున్నారు. నాలుగు నుంచి ఆరు వేల వరకు కొత్తగా ఓటర్లు నమోదయ్యే అవకాశాలున్నట్లు ఎన్నికల అధికారులు తెల్పుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. అలాగే నిజామాబాద్ పార్లమెంట్ స్థానం పరిధిలో జగిత్యాల జిల్లా ఉంటుంది. డ్రాఫ్ట్ జాబితా ప్రకారం జిల్లాలోని కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 3,57,861 మంది, చొప్పదండిలో 2,33,551 మంది, మానకొండూర్‌లో 2,22,496 మంది, హుజురాబాద్‌లో 2,50,221 మంది ఓటర్లు ఉన్నారు. అయితే వీరంతా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా, వంద శాతం పోలింగ్ కోసం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నోడల్ అధికారి నేతృత్వంలో అవగాహన సదస్సులు కొనసాగుతున్నాయి.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు..

రాబోయే పార్లమెంటు ఎన్నికలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు రాజకీయ పార్టీలు కూడా సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోగా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీలు తమ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. తమతమ పార్టీలకు చెందిన అగ్రనాయకులతో పబ్లిక్ మీటింగ్‌లు ఏర్పాటు చేసేందుకు కార్యచరణకు దిగుతున్నాయి. కాగా, ఈసారి ముక్కోణపు పోటీ అనివార్యం కాగా, తమ రాజకీయ భవిష్యత్ ఎలా ఉంటుందోననే ఉత్కంఠ ఆయా పార్టీల నేతలు, కార్యకర్తల్లో స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం.

సర్పంచులకు సన్మానం



నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండల పరిషత్ ఆవరణలో గురువారం ఎంపీపీ ఉమ్మెంతల సరోజన ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మాన సభను నిర్వహించారు. సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేశారని, కరోనా కష్టకాలంలో కూడా ధైర్యంగా ముందుండి సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ బసిరుద్దీన్, ఆర్ఎస్‌డబ్ల్యూ మొగిలి, పంచాయతీరాజ్ ఏఈ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కాట్నపల్లి పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ - చొప్పదండి : మండలంలోని కాట్నపల్లి పంచాయతీ పాలకవర్గం పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులను పంచాయతీ సిబ్బంది అన్ని విభాగాల అధికారులతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పాలకవర్గ సభ్యులు వారికి ఇచ్చిన ఈ అవకాశానికి గ్రామస్తులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, ఎంపిటీసి కట్టెకోల తారాలక్ష్మణ్, కార్యదర్శి చిందం స్వరూప, వార్డు సభ్యులు యుగేందర్, పోచ మల్లయ్య, కవిత, జైపాల్‌రెడ్డి, ఇందిరాదేవి, వీరయ్య, లక్ష్మీకుమార్, వసంత, కో ఆప్షన్ సభ్యులు రాములు, అనూష, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మెగాస్టార్‌ను కలిసిన చకిలం స్వప్న శ్రీనివాస్

నవతెలంగాణ - కరీంనగర్

మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్నశ్రీనివాస్ కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.


సన్మానిస్తున్న చకిలం స్వప్నశ్రీనివాస్

ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - గంగాధర : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించే చొప్పదండి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇన్‌చార్జి సుంకె రవిశంకర్ కోరారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని వీఏఎస్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న సమావేశానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరవుతున్నట్టు తెలిపారు.

గ్రామస్తులకు రుణపడి ఉంటా

వెల్ది సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్



నవతెలంగాణ - మానకొండూర్

ఐదేండ్ల పాలనలో వెల్ది గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామస్తులు, పాలకవర్గానికి జీవితకాలం రుణపడి ఉంటానని, పదవికాలం ముగిసినప్పటికీ తమవంతు సేవలను అందిస్తామని సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ అన్నారు. బుధవారం గ్రామంలో సుమారు 60లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను సర్పంచ్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ సెంటర్, అలాగే ప్రభుత్వ హైస్కూల్లో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్(ఎస్సీ) ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం(మాల) మరమ్మతులు, బీసీ కాలనీలో సిసి రోడ్లు, గౌడ సంఘ నూతన భవనం తో పాటు పలు పనులను చేపట్టినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, ఉపసర్పంచ్ ననుమాల రవీందర్, కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు నగునూరి ఇంద్రప్రసాద్, ననుమల బాబురావు, వెల్ది గంగారాం, పెంచాల రమనారాయణ, చింతల హేమలత రమేష్, గడమల్ల పద్మ ఆశయ, ఎడ్ల సుగుణ రామస్వామి, రుద్రవరం కుమార్, కో ఆప్షన్ సభ్యులు గడమల్ల రాజయ్య, ఎడ్ల కనకరెడ్డి, నాయకులు తుమ్మల ఈశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పప్పు సత్యం, శ్రావణ్ రెడ్డి, అఖిల్, పరశురాములు, శ్రీకాంత్, బత్తిని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

లైవ్ సర్జరీ వర్క్‌షాప్స్



సదస్సులో పాల్గొన్న వైద్యులు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లో మొట్ట మొదటి సారిగా జరుగుతున్న 9వ తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల సదస్సులో భాగంగా కరీంనగర్‌లో నాలుగు ప్రదేశాల్లో లైవ్ సర్జరీ వర్క్‌షాప్స్ నిర్వహించారు. రెనే హాస్పిటల్‌లో (అంశం: ఆర్థోస్కోపీ, టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ) మొదటి రోజున రెనే హాస్పిటల్‌లో చైర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో రెండు లైవ్ సర్జరీ ప్రోగ్రామ్స్ జరిగాయి. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ టి.కరుణాకర్‌రావు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఫౌండర్ డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంటి మార్పిడి ఆపరేషన్, ఆర్థోస్కోపీ ఆపరేషన్స్ లైవ్ సర్జరీ ప్రోగ్రామ్స్ ద్వారా ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీ జరుగుతుండగా కాన్ఫరెన్స్ హాలులో ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు లైవ్ ప్రోగ్రాం ద్వారా ప్రొఫెసర్లు వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. వైద్యులు మానవ శరీరంలోని రోగాలను నయం చేస్తే పోలీస్ వ్యవస్థ సమాజంలోని చెడును వైద్యం ద్వారా తొలగిస్తామని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం కరీంనగర్‌లో జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కరీంనగర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఈ సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాకల్టీ అందరూ రెనే హాస్పిటల్ దేశంలో అత్యున్నత కార్పొరేట్ హాస్పిటల్స్‌కి ఏ మాత్రం తీసిపోకుండా నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ డాక్టర్ జయప్రసాద్, కో డైరక్టర్ డాక్టర్ విజయభాస్కర్, ఫాకల్టీ మెంబర్లు డాక్టర్ శ్రీనివాస్ కాశా, డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ వేముల, డాక్టర్ సాయి తిరుమలరావు, డాక్టర్ సుధీర్ ద్వారక్ నాయుడు, డాక్టర్ ఉదయ్ కృష్ణ, డాక్టర్ సాయి లక్ష్మణ్ అన్నే, డాక్టర్ కిరణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మెడికల్ కళాశాలల నుంచి వచ్చిన ఆర్థోపెడిక్ పీజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే చల్మెడ ఆనందరావు వైద్య కళాశాల (అంశం: ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ) కార్యక్రమంలో ఎండోస్కోపిక్ స్పైన్ డాక్టర్ కేతన్ దేశ్ పాండే, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజు అయ్యంగార్, ఆర్థోపెడిక్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిమ వైద్య కళాశాల (అంశం: రోబోటిక్ ద్వారా మోకాలు కీలు మార్పిడి విధానం) కార్యక్రమంలో చైర్మెన్ డాక్టర్ మోతీలాల్, ఆర్గనైజర్ డాక్టర్ ముకేష్ లడ్డా, కో ఆర్గనైజర్ డాక్టర్ అభిలాష్, డాక్టర్ నీలం రమణారెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌రావు, ఆర్థోపెడిక్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. హోటల్ శ్వేత కాన్ఫరెన్స్ హాల్ (అంశం: పెల్విఎసిటాబులం సర్జరీ) కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ కె.వంశీధర్ రెడ్డి, డాక్టర్ నర్సింహులు, డాక్టర్ శివ కుమార్, డాక్టర్ అశోక్ రాజు, డాక్టర్ అతుల్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వంశీ ఛాట్ల, ఆర్థోపెడిక్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాజమౌళి



నవతెలంగాణ - చొప్పదండి

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కొయ్యల రాజమౌళి ఎన్నికైనట్లుగా రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ గురువారం తెలిపారు. సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఎన్నికకు సహకరించిన గుంటి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు యాకూబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విజయానికి క్రీడలు ఉపకరిస్తాయి..

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : ప్రతి విద్యార్థికి క్రీడలు చాలా ఉపకరిస్తాయని, వాటి ద్వారా విజయాలను సునాయసంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్మరణి, వి.ఆర్యన్ చెంజర్లలో నిర్వహించిన ఎస్ఎఫ్ జోనల్ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలలో ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విధిగా పాఠశాల స్థాయి నుంచే వివిధ క్రీడల్లోని విషయాలను తెలిపి, శిక్షణ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

ఎమ్మెల్సీగా కుర్ర సత్యనారాయణకు న్యాయం చేయాలి

తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకినీ రాజు

నవతెలంగాణ - హుజురాబాద్



ఎమ్మెల్సీల నియామకం విషయంలో హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి నియమించిన ఎమ్మెల్సీల ప్రకటనలు విరమించుకోవాలని, ఎరుకల సంఘం నాయకుడు కుర్ర సత్యనారాయణకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గవర్నర్ కోట ఎమ్మెల్సీగా నామినేటెడ్ కావడానికి సత్యనారాయణకు లేని అర్హత ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఉన్న అర్హత ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం, గవర్నర్ తెలుపాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి(శ్రీను), నాయకులు కుతాడి కుమార్, కెమసారం సంపత్, రేవెల్లి రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను మోతాదులో వాడుకోవాలి

నవతెలంగాణ - చొప్పదండి

రైతులు పంట పొలాల్లో ఎరువులను మోతాదులో వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ సూచించారు. మండలంలోని రాగంపేట, రేవెల్లె, పెద్దకురుమపల్లె గ్రామాలలో గురువారం పొలాలను మండల పరిశీలించి పలు సూచనలు చేశారు.

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ - తిమ్మాపూర్



గజ్వేల్ ఎమ్మెల్యేగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వెంకట్రావుపల్లి సర్పంచ్‌కు వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ - హుజురాబాద్



మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ కన్నబోయిన తిరుమలతిరుపతిను గ్రామ పంచాయతీ సెక్రెటరీ చందుపట్ల సరిత, ఎంపీటీసీ గద్దల లలితజయరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి, అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలను తెలియజేశారు.

పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు ఘనంగా సన్మానించారు. పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగియడంతో గురువారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు అమీరుల్లా ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల మధు, నాయకులు ఉందింటి శ్యామ్‌సన్, శంకర్, యాదగిరి పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి సాయం

నవతెలంగాణ - శంకరపట్నం



శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో మాతంగి ఓదయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతిగౌడ్ పరామర్శించారు. రూ.5వేలు, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయనవెంట నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, మారుముల్ల శ్రీనివాస్, కనుకుంట్ల సంపత్, శనిగరపు ఓదయ్య ఉన్నారు.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 63,440	▲	170
22 క్యారెట్లు	- 58,150	▲	150
కిలో వెండి	- 77,800	▼	200



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	109
రిటైల్ (లైవ్)	రూ.	131
స్కిన్‌తో	రూ.	190
స్కిన్‌లెస్	రూ.	216

కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనే నేను..

(మొదటిపేజీ తరువాయి)

ఛాంబర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన శాసనసభలో అడుగుపెట్టటం ఇదే మొదటిసారి కావటంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'కేసీఆర్ జిందాబాద్, లాంగ్‌లివ్ కేసీఆర్...' అంటూ వారు నినదించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు అసెంబ్లీ ప్రాంగణంలో హడావుడి కనిపించింది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, జగదీశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కదంతొక్కిన విద్యార్థి లోకం

(మొదటిపేజీ తరువాయి)

తిరస్కరించండి, విద్య రంగాన్ని కాపాడండి... బీజేపీని తిరస్కరించండి, ఇండియాను కాపాడండి' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల విద్యా శాఖ మంత్రి అనిల్ మహేష్ పొయ్యమొళి, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిశ్వాస్, ఇతర విద్యార్థి సంఘాల నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. 16 విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడిన బహిరంగ సభతో ర్యాలీ ముగిసింది. ఎస్ఎఫ్ఐ తరపున అఖిల భారత అధ్యక్షుడు విపి సాను మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ఎలా నిర్వీర్యం చేసిందో, సమాఖ్య నిర్మాణంపై దాడి చేసేందుకు ప్రస్తుత పాలన గవర్నర్ హోదా వంటి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎలా దుర్వినియోగం చేస్తోందో ఎత్తిచూపారు. ఎస్ఎఫ్ఐ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి జి. అరవిందస్వామి కూడా ప్రగతిశీల, ప్రజాస్వామిక విద్యార్థి సంఘాలు ఎన్ఐపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని బలంగా చేపట్టాల్సిన ఆవశ్యకతను, ప్రభుత్వ విద్యను రక్షించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి దీప్షితా ధర్ మాట్లాడుతూ, "అధికారంలో ఉన్న పార్టీ వ్యాప్తి చేస్తున్న ద్వేషం , మతం ఎజెండా మాకు వద్దు. మాకు విద్యార్థుల ఎజెండా కావాలి" అని అన్నారు.

తెలంగాణకు గుండుసున్నా..

- విభజన హామీల ఊసేలేని కేంద్ర బడ్జెట్
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ.. బయ్యారం ఉక్కుకు దిక్కే లేని వైనం
- ఎన్నికల వేళా రాష్ట్రానికి రిక్తహస్తమే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో ఓట్లు దండుకోవటం కోసమైనా కొన్ని తాయిలాలను పాలకులు ప్రజలకు విదుల్చుతూ ఉంటారు. కానీ ఆ చిన్నపాటి విదిలింపులను కూడా మోడీ సర్కార్ రాష్ట్రంపై విదల్చలేదు. రాష్ట్ర విభజన (2014) నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న అనేక హామీలకూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లోనూ మోక్షం లభించలేదు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు నిధుల ఊసే లేకుండా పద్దు కొనసాగింది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా తదితరాంశాల గురించి రేఖా మాత్రంగా కూడా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవటం గమనార్హం. గతంలో రాష్ట్రంలోని ఎంపీలు నవోదయ పాఠశాలలు, పసుపు బోర్డులను ఏర్పాటు చేయాలంటూ ప్రధాని మోడీతోపాటు ఆయా శాఖల మంత్రులకు వినతిపత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం మోడీని కలిసి... తమ డిమాండ్లను ఏకరువు పెట్టారు. రాష్ట్రానికి ఇతోధికంగా నిధులను ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. విభజన హామీలను అమలు చేయాలంటూ మరోసారి కోరారు. కానీ ప్రస్తుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వాటి ఊసే లేకపోవటం గమనార్హం. దీంతోపాటు రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులపై సైతం కేంద్రం నోరు మెదపలేదు. మొత్తంగా చూస్తే ఎన్నికల వేళ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లోనూ మోడీ సర్కార్... రాష్ట్రానికి మొండి చెయ్యే చూపింది.

విధ్వంసమైన తెలంగాణను పునర్‌నిర్మిద్దాం

- ఐపీఎస్‌లతో సీఎం రేవంత్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందనీ, ఇందులో పోలీసులు కీలకపాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి చూడబోమన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామనీ, అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పునర్‌నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదనీ, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం గుర్తు చేశారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలనీ, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయనీ, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలనీ, అభివద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి, సీఐడీ అడిషనల్ డీజీ శిఖా గోయల్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా హైదరాబాద్

మూసీ ప్రక్షాళనతో మహానగరానికి షాన్

- హైదరాబాద్ ఖ్యాతిని పెంచాలి
- ఓఆర్ఆర్ చుట్టూ ఖాళీగా ఉన్న భూములను వినియోగంలోకి తేవాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్‌ను గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా అభివృద్ధి చేయడం, మూసీని ప్రక్షాళన చేసి హైదరాబాద్ షాన్‌ను పెంచడం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, దానికనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో 2024-25 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ రూపొందించిన ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో భట్టి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మహనగరానికి సంబంధించి నాలుగు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తున్నదని తెలిపారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడం, డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చడం, గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా అభివృద్ధి చేయడం, మూసీని ప్రక్షాళన చేసి హైదరాబాద్ షాన్‌ను పెంచడం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నామని వివరించారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్ దొరికిన చోట కఠినమైన కేసులు నమోదు చేయడంతో పాటు వాటికి ఉండేటువంటి అన్ని రకాల అనుమతులు రద్దు చేసి సౌకర్యాలను నిలిపివేయాలని ఆదేశించారు. గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా మార్చడానికి మురుగు నీటి కాలవల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల సంఖ్య ఒక్కో సందర్భంలో ఒక్కో సంఖ్య చెబుతున్నారని, అసలు చెరువులు ఏమయ్యాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెరువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భాగస్వాములను చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. మూసీ ప్రక్షాళన పనులు జూన్ నాటికి పూర్తి చేసి సుందరీకరణ చేయాలన్నారు. హెచ్ఎండీఏలో ప్రత్యామ్నాయ వనరులు పెంచడానికి ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న ఖాళీ భూముల్లో పెట్టుబడులు పెట్టి టౌన్‌షిప్‌ల నిర్మాణం చేపట్టి ఆదాయాన్ని సృష్టించాలని సూచించారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి హెచ్ఎండీఏ గుండెకాయగా నిలువాలన్నారు. 2031 మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో మార్కు చేయాలని, అక్కడ ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రియల్టర్లు వెంచర్లను పూర్తి స్థాయిలో డెవలప్ చేయకుండా, ప్రభుత్వానికి మార్టిగేజ్ చేసిన ప్లాట్లను సైతం రిలీజ్ చేసుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారన్నారు. దాంతో ప్లాట్లను కొనుగోలు చేసిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికి హెచ్ఎండీఏ చొరవ చూపాలని తెలిపారు. రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ కింద 39లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారాన్ని అందిస్తామన్నారు. పారిశ్రామిక వాడల్లో టెండర్ల ద్వారా భూములు దక్కించుకున్నవారు వాటిని వినియోగించుకుంటున్నారా? లేదా? ఖాళీగా ఉంటే వాటిని వెనక్కి తీసుకోవాలని చెప్పారు. ఇది సాధ్యం కాకుంటే అందులో ప్రభుత్వానికి రావాల్సిన వాటాను రాబట్టాలన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ డైరెక్టర్ దివ్య, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మతం వేరు.. రాజకీయం వేరు

- మోడీ ఆధునిక.. నయా నియంత
- నేటి నుంచి సీపీఐ జాతీయ సమావేశాలు
- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి : కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మతం వేరు, రాజకీయం వేరు అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరాముని పేరుతో బీజేపీ ఓట్లు కొల్లగొట్టడం అంటే అది శ్రీరామునికి అపచారం చేయడమేనని అన్నారు. గురువారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జాతీయ సమితి సమావేశాలు శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నట్టు వెల్లడించారు. మూడు రోజులపాటు మగ్దూం భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో తాజా రాజకీయ పరిణామాలు, లోక్‌సభ ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి, అందులో సీపీఐ పాత్ర ఎలా ఉండాలి, ఇండియా కూటమి నేపథ్యంలో సీట్ల సర్దుబాటు, రాజకీయపరమైన చర్చ జరగనుందని వివరించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది జాతీయ సమితి సభ్యులు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 4న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాలస్తీనా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కేరళ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నట్టు చెప్పారు.

రామ జపంతో మొదలై మోడీ జపం వరకు వచ్చిందని, మోడీ ఫ్లెక్సీలే కనిపిస్తాయని విమర్శించారు. కేసీఆర్‌కు వేసే ప్రతి ఓటు బీజేపీకి పోయినట్టేనని, అలాగే ఏపీలో జగన్‌కు వేసిన ఓట్లు కూడా బీజేపీకి వెళ్తాయన్నారు. నియంతలలో ఆధునీకతను జోడించి ప్రధాని మోడీ ఆధునిక, నయా నియంతగా మారారని విమర్శించారు. అమయాక ప్రజల భక్తిని ఆసరాగా చేసుకుని మోడీ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం శ్రీరాముని దేవాలయం మాత్రం మోడీ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్, కృష్ణానది, గోదావరి నిర్వహణ బాధ్యతను కేంద్రం బలవంతంగా రాష్ట్రాల నుంచి తీసుకుందన్నారు. బీజేపీ అరాచకత్వంతో ప్రతిపక్షాలను విచ్ఛిన్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై జరిగిన అవినీతిని కక్కించాలన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ఎమ్మెల్యేల ఉత్తరాలను తీసుకోవడం లేదని, మన డబ్బులు కూడా టీటీడీలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఎమ్మెల్యేలు రాసే ఉత్తరాల అంశాన్ని ఏపీ ప్రభుత్వం సరిదిద్దాలని, లేకపోతే ఈ అంశంలో రాష్ట్రంతోపాటు తిరుపతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, టి.శ్రీనివాస్ రావు, ఎన్.బాల మల్లేష్, కలవేణి శంకర్ తదితరులు ఉన్నారు.

జ్ఞానవాపి మసీదులో హిందువుల పూజలు

- వారణాసి కోర్టు అనుమతించటంతో నిర్వహణ
- ముందుండి జరిపించిన జిల్లా యంత్రాంగం
- మసీదు కమిటీ అభ్యంతరం
- తొలుత సుప్రీంకోర్టు..ఆ తర్వాత హైకోర్టును ఆశ్రయించిన ముస్లిం పక్షం

లక్నో : జ్ఞానవాపి మసీదు కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి హిందువులు పూజలు చేశారు. వారణాసి జిల్లా మేజిస్ట్రేట్ ఎస్. రాజలింగం నేతృత్వంలో ఈ ప్రార్థనలు జరిగాయి. హిందువులు పూజలు నిర్వహించుకోవటానికి వారణాసి కోర్టు ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం.

సీల్ చేసిన బేస్‌మెంట్‌లో ప్రార్థనలు చేసుకోవచ్చుని వారణాసి న్యాయస్థానం హిందువులకు అనుకూలంగా బుధవారం తీర్పును వెలువర్చింది. మసీదు స్థానంలో హిందూ ఆలయం ఉన్నదన్న భారత పురావస్తు శాఖ నివేదిక బయటపడిన తర్వాత ఈ తీర్పు రావటం గమనార్హం. ప్రభుత్వాధికారులతో కలిసి మసీదు కాంప్లెక్స్‌లోకి వెళ్లిన రాజలింగం అక్కడ దాదాపు రెండు గంటల పాటు గడిపారు.

సైన్‌బోర్డులను ధ్వంసం చేసిన హిందూత్వ గ్రూపు

అయితే, ఈ పూజల సందర్భంగా హిందూత్వ శక్తులు రెచ్చిపోయాయి. హిందూత్వ గ్రూపు రాష్ట్రీయ హిందూ దళ్.. ఆ ప్రాంతంలోని సైన్‌బోర్డులను ధ్వంసం చేసింది. జ్ఞాన్‌వాపీ మసీదుకు వైపున్న సైన్ బోర్డులపై 'మందిర్', 'టెంపుల్' అనే పదాలను చేర్చింది. అయితే, తాజా పరిణామంపై తమకు సమాచారం అందలేదని అంజుమాన్ ఇంతెజామియా మజీద్ కమిటీ ఆరోపించింది. కోర్టు ఆదేశాలకు సంబంధించిన కాపీ తమకు ఇంకా అందలేదని మసీదు కమిటీ జాయింట్ సెక్రెటరీ ఎస్.ఎం యాసిన్ తెలిపారు.

'తొందరపాటుగా వ్యవహరిస్తున్న జిల్లా యంత్రాంగం'

ఈ విషయంలో ముస్లిం పక్షం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, వారణాసి జిల్లా కోర్టు ఆదేశాల విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని మసీదు కమిటీకి సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో హైకోర్టును మసీదు కమిటీ ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల తర్వాత జిల్లా యంత్రాంగం తొందరపాటుతో వ్యవహరిస్తున్నదని తన పిటిషన్‌లో ఆరోపించింది. జిల్లా యంత్రాంగం తీరును తప్పుబడుతూ పిటిషన్‌లో పలు అభ్యంతరాలను మసీదు కమిటీ లేవనెత్తింది.

మోడీ మార్క్ 'అభివృద్ధి నమూనా'!

(మొదటిపేజీ తరువాయి)

పార్శ్వాన్ని చూపించింది. 2024-25 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే బాధ్యత 2024 ఎన్నికల తర్వాత ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం, పార్లమెంట్‌దే అయినా 2023-24 సంవత్సరానికి సవరించిన గణాంకాలు ఈ కథనాన్ని తెలియచేస్తున్నాయి.

2023-24లో రెవెన్యూ వసూళ్ళు బడ్జెట్ అంచనాలను అధిగమించాయి, అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 13.3 శాతం పెరిగాయి. అయినప్పటికీ, ద్రవ్యలోటును కుదించేందుకు గానూ బడ్జెట్ అంచనాల కన్నా కిందిస్థాయికి కేంద్ర ప్రభుత్వ వ్యయాలు తగ్గించబడ్డాయి. అధికారికంగా 8.9శాతంగా అంచనా వేయబడిన జీడీపీ నామమాత్రపు వృద్ధి కన్నా ఈ ఖర్చులు కేవలం 7శాతమే మాత్రమే పెరిగాయి. బడ్జెట్‌లో పేర్కొన్నదానికన్నా ప్రభుత్వ నిర్వహణా ఖర్చులు అధికంగా వున్నప్పటికీ ఈ ఖర్చుల్లో కోత పడింది. ఫలితంగా, సంక్షేమ పథకాలపై అలాగే మూలనిధి పెట్టుబడులపై చేయాల్సిన ఖర్చులు తగ్గిపోయాయి. ఇది భవిష్య వృద్ధిని, ఆర్థిక మూల సూత్రాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, పీఎం క్రిషి సించాయ్ యోజన, ఎస్సీ, ఎస్టీలకు ఇతర గ్రూపులకు అంబ్రెల్లా పథకాలు వంటి అనేక అంశాలపై పెట్టే వ్యయాలన్నీ బడ్జెట్ స్థాయిల కన్నా తక్కువగానే వుంచారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామ్ సడక్ యోజన, పీఎం పోషణ్‌లపై సవరించిన వ్యయాలు బడ్జెట్‌లో పేర్కొన్నదాని కన్నా తక్కువగా వుండడమే కాకుండా 2022-23లోని వ్యయాల కన్నా కూడా తక్కువగా వున్నాయి. మహిళలు, చిన్నారుల కోసం నిర్దిష్టంగా ఉద్దేశించిన పథకాలపై వ్యయాలు కూడా తగ్గాయి. 2022-23లో కన్నా 2023-24లో ఇలా వ్యయాలు తగ్గడమనేది ఎరువులు, ఆహార సబ్సిడీలు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై పద్దుల్లో కూడా కనిపిస్తోంది. 2022-23, 2023-24 మధ్య ఆహార సబ్సిడీల్లో కోత రూ.60470కోట్లుగా కనిపిస్తోంది. ఎరువుల సబ్సిడీలు రూ.62445కోట్లు మేరా తగ్గిపోయాయి. 2023-24లో ఎంఎన్ఆర్ఈజీఏపై ఖర్చు అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే రూ.4806కోట్లు తక్కువగా వుంది. గ్రామీణాభివృద్ధి వ్యయాలు, రాష్ట్రాలకు బదలాయింపులు స్తంభించిపోయాయి. అంటే వాస్తవిక రూపంలో చూసినట్లైతే కోతలు పడ్డాయి. జీఎస్టీ నష్టపరిహారానికి అనుగుణంగా గతంలో ఇచ్చిన రుణాల కన్నా మూల నిధి పెట్టుబడుల కోసం ఇచ్చిన రుణాలు చాలా తక్కువగా వుండడంతో రాష్ట్రాలు మరింత ఇబ్బందులు పడ్డాయి.

కేంద్ర ప్రభుత్వం ఖర్చులను తగ్గించేయడం, మరోవైపు సాపేక్షంగా రెవెన్యూలు మెరుగుపడడం ఇవన్నీ కూడా అత్యంత పేలవమైన వృద్ధి నేపథ్యంలోనే చోటు చేసుకున్నాయి. 2023-24లో అంచనా వేయబడిన 'వాస్తవిక' వృద్ధి పూర్తిగా కల్పితమే. పైగా, 2023-24లో ద్రవ్యోల్బణ రేటు 1.6శాతం మేరా తగ్గిందన్న అసంబద్ధమైన ప్రతిపాదన ఇందుకు ప్రాతిపదికగా వుంది. దాదాపు ఆరు శాతంగా వున్న వినిమయ ధరల సూచీ (సీపీఐ), దాదాపు పదిశాతంగా వున్న ఆహార ద్రవ్యోల్బణం ప్రాతిపదికన ద్రవ్యోల్బణ రేట్లు చూసినట్లైతే ఇది పూర్తిగా అసమానంగా, విరుద్ధంగా వుంది. ధరల పెరుగుదలను అరికట్టేందుకు గానూ 2023 ఫిబ్రవరి నుండి ఆర్‌బిఐ తన రెపో రేటును 6.5శాతంగానే కొనసాగిస్తూ రావడం భారతదేశంలో ద్రవ్యోల్బణం వాస్తవిక కథనాన్ని వెల్లడిస్తోంది.

అభివృద్ధి పేలవంగా వున్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం నెమ్మదిగా పెరుగుతున్న ఆ ఆదాయాన్ని కూడా బడా వ్యాపార సంస్థలకు, ధనవంతులు, సంపన్నులకు అనుకూలంగా పంపిణీ చేసి ప్రయోజనాలు పొందింది. కోవిడ్ ముందు కాలంతో పోలిస్తే కార్పొరేట్ పన్నులు, ఆదాయ పన్నుల నుండి ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. పన్ను రేట్లు పెరగడం వల్ల ఇది జరగలేదు, మొత్తం ఆదాయంలో సంపన్నుల వాటా పెరగడం వల్ల ఇది జరిగింది. ఇది కె-నమూనా రికవరీ, ఎక్కువగా పనిచేస్తూ తక్కువగా ఆదాయం పొందేలా కార్మికవర్గాన్ని పీల్చి పిప్పి చేస్తున్న 'అభివృద్ధి' ఇది.

అభివృద్ధి క్రమంలో కార్మికులను కూడా భాగస్వాములుగా చేరుస్తూ 'వాస్తవికమైన సామాజిక న్యాయం' సాధిస్తున్నామంటూ మోడీ ఆర్భాటంగా చేసుకుంటూ వస్తున్న ప్రచారంలోని డొల్లతనాన్ని, పటాటోపాన్ని ఈ తాత్కాలిక బడ్జెట్ పూర్తిగా బహిర్గతం చేసింది. దేశంలోని కొద్దిమంది లాభాలను గరిష్టంగా పెంచడానికి అనుకూలంగా దేశంలోని అపార కార్మిక వర్గం జీవనోపాధులను పీల్చి పిప్పి చేస్తున్న మోడీ ప్రభుత్వ మార్క్ దుర్మార్గమైన 'అభివృద్ధి నమూనా' ను ఈ బడ్జెట్ అమలు చేసింది.

నేటి నుంచే ప్రత్యేక పాలన

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించింది. అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి సంయుక్త ఆమోదంతో డ్రా చేసుకునేలా జాయింట్ చెక్‌పవర్ అవకాశాన్ని కల్పించింది. అయితే, డిజిటల్ కీకి అధీకృత అధికారిగా ప్రత్యేక అధికారులే ఉంటారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత. ఇక నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులన్నింటికీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ఖర్చు చేయాల్సి ఉంటుంది.

రామమందిర ప్రాణ ప్రతిష్టకు వ్యతిరేకంగా క్యాంపస్‌లో నిరసన

- విద్యార్థిని సస్పెండ్ చేసిన నిట్ కాలికట్

కాలికట్ : రామ మందిర ప్రాణ ప్రతిష్టకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఒక విద్యార్థిని నిట్ కాలికట్ సస్పెండ్ చేసింది. గతనెల 22న యూపీలోని అయోధ్యలో ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగిన విషయం విదితమే. ఆ రోజు క్యాంపస్‌లో ఒక గ్రూపు విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. ఒక విల్లు, బాణంతో కూడిన కాషాయ రంగు భారత మ్యాపును పెయింట్ వేశారు. అయితే, దీనిని మరొక వర్గం విద్యార్థులు వ్యతిరేకించారు. ఇందులో సస్పెండ్ అయిన విద్యార్థి ఉన్నాడు. భారత్ అంటే రామ రాజ్యం కాదని ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. సస్పెండ్ అయిన విద్యార్థి పాల్గొన్న చట్ట వ్యతిరేక కార్యక్రమం క్యాంపస్‌లో అశాంతిని రాజేసిందని క్రమశిక్షణ కమిటీ దర్యాప్తులో తేలిందని క్యాంపస్ డీన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక సర్క్యులర్‌ను జారీ చేశారు. కాగా, ఇన్‌స్టిట్యూట్.. సదరు విద్యార్థిని ఏడాది పాటు సస్పెండ్ చేసింది. అనుమతి లేకుండా క్యాంపస్‌లో, హాస్టల్ పరిసర ప్రాంతాల్లో అడుగు పెట్టకుండా నిషేధించింది.

'ముంపు' తొలగినట్టేనా..!

ఖమ్మంలో మున్నేరుపై ఆర్‌సీసీ వాల్ నిర్మాణ ప్రక్రియ షురూ..

- రూ.690.52 కోట్ల పనులకు టెండర్లకు పిలుపు.. 7వరకు దాఖలు గడువు
- 8.5 కి.మీ మేర నదికి ఇరువైపులా నిర్మాణం
- 6 నుంచి 11 మీటర్ల ఎత్తుతో గోడ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మున్నేరుపై రెయిన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్‌సీసీ) వాల్ నిర్మాణం కలగానే మిగులుతుందేమో.. అనుకున్న ఖమ్మం శివారు పాలేరు, ఖమ్మం నియోజకవర్గ ప్రజల ఆందోళన తీరుస్తూ పనుల ప్రక్రియ మొదలైంది. రూ.690.52 కోట్లను దీని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి.. టెండర్లు పిలిచింది. ఈ నెల 7వ తేదీ వరకు టెండర్లు దాఖలు చేయొచ్చని ప్రభుత్వం సూచించింది. ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల నీటిపారుదల శాఖ ఆధీనంలో పనులు చేపట్టనున్నారు. మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ వాల్ నిర్మాణం పూర్తయితే ఇటు ఖమ్మం, అటు పాలేరు నియోజకవర్గంలోని పరివాహక ప్రాంతాలకు వరద ముంపు తొలగుతుంది.

ఆర్‌సీసీ వాల్ నిర్మాణం ఇలా..


ఆర్‌సీసీ వాల్ నిర్మాణ విషయానికొస్తే.. నదికి రెండు వైపులా గోడల మధ్య దూరం 300 మీటర్లు ఉండేలా భూ సేకరణ చేశారు. నది మధ్య భాగం నుంచి 150 మీటర్లు ఉండేలా హద్దులు నిర్ణయించారు. ఇప్పటికే మార్కింగ్ చేయడం కూడా పూర్తయింది. నదికి కుడి, ఎడమ వైపులా మొత్తం 8.5 కి.మీ పొడవునా ఈ గోడలు నిర్మిస్తారు. దాదాపు గోళ్లపాడు చెక్‌డ్యామ్ నుంచి మొదలై సిటీ ఔట్ పాయింట్ ప్రకాశ్‌నగర్ వరకు ఈ గోడల నిర్మాణం కొనసాగుతుంది. ఈ గోడల ఎత్తు 6 నుంచి 11 మీటర్ల వరకు ఉంటుంది. రెండు కి.మీలకు ఓ ఫ్లడ్ బ్యాంక్ చొప్పున మట్టి, రాతి కట్టల నిర్మాణం చేపడతారు. గోడకు రెండు వైపులా వెలుపల భాగాన మురుగు నీటి కాల్వల నిర్మాణం చేపడతారు. ప్రకాశ్‌నగర్ దాటాక ఈ డ్రెయిన్‌లు మున్నేరులో కలుస్తాయి. ఈ డ్రెయిన్‌లతో కలిపే ఇరువైపులా 150 మీటర్ల చొప్పున భూ సేకరణ చేశారు. గోడల నిర్మాణంతో నిర్వాసితులుగా మారే వారి కోసం వేరొక చోట స్థలాన్ని కేటాయించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన డిజైన్‌లో నాటి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బోటింగ్ కోసం చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కానీ చెక్‌డ్యామ్‌ల ఏర్పాటుతో వరద ఉధృతి అధికంగా ఉండి తిరిగి నష్టాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని నీటిపారుదల శాఖ నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి చెక్ డ్యామ్‌లూ లేకుండానే నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రకాశ్‌నగర్ వద్ద గతంలో రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్ గతేడాది జూలైలో వచ్చిన వరదలకు దెబ్బతింది. ఈ చెక్‌డ్యామ్, బఫర్‌జోన్ నిబంధనలు దాటి విచ్చలవిడిగా వెంచర్లకు పరిమితులు ఇవ్వడం మూలంగానే గతేడాది మున్నేరు వరద ముంపు తీవ్రత అధికంగా ఉన్నట్టు గుర్తించారు.

మంత్రి పొంగులేటి హామీతో కదలిక..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్‌సీసీ వాల్ అంశాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రస్తావించారు. మున్నేరు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సందర్శించినప్పుడు ఆయన కరకట్ట బదులు ఆర్‌సీసీ వాల్ ప్రస్తావన తెచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్‌సీసీ వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థలం, వ్యయం దృష్ట్యా ఆయన ఈ మేరకు అంచనా వేశారని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. గతేడాది మున్నేరులో 30.50 అడుగుల నీటిమట్టం నమోదైంది. 2005లో ఇంతకు మించి నీటిమట్టం నమోదైనా ఇంతభారీ నష్టం చోటుచేసుకోలేదు. ఈ వాల్ నిర్మిస్తే నగరంలో బొక్కలగడ్డ, మోతీనగర్, కాల్వొడ్డు, సుందరయ్యనగర్, ప్రకాశ్‌నగర్, త్రీటౌన్‌లోని వివిధ ప్రాంతాలు, రూరల్ మండలంలోని నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ, రాజీవ్ గృహకల్ప, జలగం నగర్, పెద్దతండా తదితర ప్రాంతాలకు ఎంతో మేలు జరగనుంది



ఆనాటి మహిళా నాయకులు సూర్యవతి, భిక్షవతి గార్లతో...



యాలకులతో...

సుగంధ ద్రవ్యాల్లో యాలకులు కూడా ఒకటి. వీటిని వంటల్లో మంచి సువాసన కోసం మాత్రమే కాదు... ఆరోగ్య పరంగా అందులో వున్న విలువలను శరీరానికి అందించేందుకు వేస్తుంటారు. ఈ యాలకులు చేసే ఉపయోగాలు కొన్నింటిని చూద్దాం.

- కొందరు కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటారు. అలాంటి వారు యాలకులు పొడి చేసి, అర చెంచా పొడర్ తీసుకొని చిన్న గ్లాసులో సగం నీళ్ల తీసుకుని ఉడకబెట్టాలి. ఆ నీటిని తాగితే కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది.
- పిల్లలలో జలుబుకి యాలకులు మంచి ఔషధంగా చెప్పవచ్చు. నాలుగు లేదా ఐదు యాలకులు నిప్పులపై వేసి ఆ పొగను పీల్చినట్లయితే ముక్కు కారటం తగ్గుతుంది.
- అధిక సూర్యరశ్మిలో తిరిగినప్పుడు తేలికపాటి తల నొప్పి రావచ్చు. ఇందుకోసం, నాలుగు లేదా ఐదు యాలకులు చూర్ణం చేసి, వాటిని సగం టంబ్లర్ నీటిలో వేసి, కషాయాలను తయారు చేసి, కొద్దిగా తాటి జామ్ వేసి తాగాలి, వెంటనే మైకం తొలగిపోతుంది.
- డిప్రెషన్ ఉన్నవారు 'యాలకుల టీ' తాగితే సాధారణ స్థితికి వస్తారు. తక్కువ టీ పొడర్, ఎక్కువ యాలకులు కలిపిన టీ తీసుకుంటే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. అయితే యాలకులు ఎక్కువగా నమలడం లేదంటే నోటిలో చాలా సమయం అలాగే ఉంచడం మంచిదికాదు.

డా.జ్యోతి జీవితం స్ఫూర్తిదాయకం

డాక్టర్ సిరిపురపు జ్యోతి... గొప్ప మానవతావాది. ఎనస్తీషియా వైద్యురాలిగా సుపరిచితురాలైన ఆమె నిస్వార్థ సేవల గురించి ఉయ్యూరు ప్రాంతంలో తెలియని వారంటూ లేరు. వృత్తి లోనూ, ప్రవృత్తిలోనూ మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి ఆమె. తన గురించి పక్కన పెట్టి ఇతరుల కష్టసుఖాల గురించి ఆలోచించడం ఆమె పుట్టుకతో వచ్చిన తత్వం. పేదలకు విద్య, వైద్య పరంగా అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టింది కాబట్టే ఆమె ఇలా జీవించగలిగిందని నా నమ్మకం. సామాజిక స్పృహతో నిత్యం పేదలకు చేయూతనిచ్చే ఆమె క్యాన్సర్‌తో పోరాడి ఇటీవలె మరణించింది. మరణానంతరం కూడా కొంతమంది మహనీయులుగా సమాజంలో అలా మిగిలిపోతారు. అలాంటి కోవకే చెందుతారు ఆమె. అలాంటి గొప్ప వ్యక్తిత్వమున్న ఆమె జయంతి ఈ రోజు. స్ఫూర్తిదాయకమైన ఆమె జీవిత పరిచయం మానవి పాఠకులకు ప్రత్యేకం.



నాగేళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్యలకు ఏకైక కుమార్తె జ్యోతి. బాల్యం నుండి అల్లారు ముద్దుగా బంధువులు, ఇరుగుపొరుగు వారి ఆలనా పాలనలో పెరిగింది. అమ్మ ఎప్పుడూ తన దగ్గరే ఉండాలని కోరుకుంది. 'నా 12 ఏండ్ల వయసులో చదువు కోసం ఫిరంగిపురం హాస్టల్‌కు నన్ను పంపుతున్న రోజున నేను వెళ్లే వరకు నాతో ఉండమని అమ్మను అడిగాను. కానీ నాకు మీటింగ్ ఉంది, నాన్నకు కూడా నీవే భోజనం పెట్టి వెళ్ళమని చెప్పినప్పుడు చాలా బాధ పడ్డాను. వయసు పెరిగే కొద్దీ అమ్మ చేస్తున్న ప్రజాసేవకు గురించి అర్థమయింది. బంధువులు, ఇరుగుపొరుగువారు 'భర్తను, పిల్లను పట్టించుకోకుండా మీటింగ్‌లంటూ వెళుతుంది' అని అంటే అస్సలు సహించేదాన్ని కాదు. మా అమ్మ ఆశయం చాలా గొప్పది అని వారితో వాదించేదాన్ని' అంటూ తన తల్లి గురించి మాతో ఎప్పుడూ చెప్తుండేవారు. ఆ మాటలు మాలో ఎంతో స్ఫూర్తిని నింపేవి.

మహనీయుల మధ్యన...

స్వాతంత్రోద్యమం ముమ్మరంగా సాగుతున్న కాలం అది. మరో వైపు రామ్మోహనరావు, గురజాడ, వీరేశలింగం వంటి సంఘ సంస్కర్తల నాయకత్వంలో సాంఘిక దురాచారాలు, సతీసహ గమనం, బాల్య వివాహాలు, వివక్ష, అసమానత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఆడవాళ్లు గడప దాటి బయటకు వెళ్ల కూడదని అంక్షలు నడుస్తున్న కాలంలో కడియాల గోపాలరావు, పుచ్చలపల్లి సుందరయ్య, మానికొండ సుబ్బారావు వంటి మహనీయులు మహిళలను చైతన్య పరిచి 1936లో కృష్ణా జిల్లా మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారు. దానిని నిర్వహించే బాధ్యతలు మానికొండ సూర్యవతి, నాగేళ్ల రాజేశ్వరమ్మ, వల్లభనేని సీతామహాలక్ష్మీ, చంద్ర సావిత్రీదేవి, డా॥అచ్చమాంబ తదితరులకు అప్పగించారు. ఆనాటి నుండి జరిగిన పోరాటాల ఫలితంగానే తర్వాత కాలంలో మహిళలకు అనేక హక్కులు అందించాయి. అలాంటి వారి మధ్య పెరిగి, అభ్యుదయ భావాలను అందిపుచ్చుకున్న మానవతా వాది డా.జ్యోతి. ఎమర్జెన్సీ ముగిసిన తర్వాత జరిగిన ఓ సమావేశానికి రాజేశ్వరమ్మతో పాటు జ్యోతి కూడా వచ్చింది. అప్పుడే నాకు ఆమెతో పరిచయం. అప్పటి నుండి ఆమెను అప్యాయంగా అక్కా అని పిలుచుకునేదాన్ని.

తల్లి నిర్బంధ జీవితంతో...

కృష్ణాజిల్లాలోని కాటూరు గ్రామానికి 'ఆంధ్రామాస్కో'గా పేరుంది. కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉన్న ఇలాంటి గ్రామాలు ఆనాడు పెద్ద ఎత్తున జరుగుతున్న తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి ఎన్నుదన్నుగా నిలబడ్డాయి. అలాంటి బలమైన గ్రామాలపై ప్రభుత్వం నిఘా పెంచింది. పార్టీపై నిషేదం విధించింది. ఆ రోజుల్లో జ్యోతి తల్లి రాజేశ్వరమ్మ రహస్య జీవితంలో ఉన్నారు. రహస్యంగా ఉన్న వారిని పట్టి ఇవ్వాలని ప్రభుత్వం ప్రజలను భయపెట్టింది. భయపెట్టడమే కాక మలబారు పోలీసులు గ్రామంలో ప్రజలపై దాడులు చేసి అత్యంత అమానుషంగా 150 మందిని వీధుల్లోకి లాక్కొచ్చారు. వివస్త్రలను చేసి లాఠీలతో కొట్టారు. ఊరంతా నగ్నంగా ఊరేగించుకుంటూ గాంధీ బొమ్మ చుట్టు ప్రదర్శనలు చేయించారు. ఈ హేయమైన, అమానుషమైన చర్య రాష్ట్రమంతా దావానంలా వ్యాపించింది. అప్పటికి చిన్నదైన జ్యోతిని ఈ ఘటన భయభ్రాంతులకు గురిచేసింది.



స్ఫూర్తిని నింపాయి...

తన తల్లి జైలు, రహస్య జీవితం అనుభవించింది. అయినా ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లి తాను నమ్మిన మార్క్సిజం - లెనినిజం సిద్ధాంతానికి చివరి దశ వరకు కట్టుబడి ఉండటం జ్యోతిలో స్ఫూర్తిని నింపాయి. 'నా చదువు విషయంలో అమ్మ ప్రత్యేక శ్రద్ధ తీసుకోనేది. విశాఖ ఆంధ్ర యూనివర్శిటీలో మెడిసన్ చదివేటప్పుడు ఊరి నుండి మా ఇంట్లో పని చేస్తున్న రాములును నాకు సాయం చేసేందుకు పంపింది. అప్పట్లో నేను నా క్లాస్‌మేట్ జగత్‌ను ఇష్ట పడ్డాను. వివాహం చేసుకుంటానని అమ్మతో చెప్తే తనే నాన్నను ఒప్పించింది. 1965లో నా వివాహాన్ని ఘనంగా జరిపించింది. కానీ 1967లో డాక్టర్ జగత్ అనారోగ్యంతో మరణించారు. దాంతో చాలా కుంగిపోయాను' అంటూ మాతో అప్పుడప్పుడు చెప్పకొని బాధపడేవారు.

ఆదాయం మొత్తం పేదలకే...

జ్యోతి స్పెషలైజేషన్ (ఎనస్తీషీయా) చేయటానికి ఇంగ్లాండ్ వెళ్లింది. 1977లో తల్లిదండ్రుల ప్రోద్బలంతో డాక్టర్ ప్రసాద్‌ను వివాహం చేసుకుంది. తర్వాత అమెరికా, ఇంగ్లాండు, దుబాయ్, అబూదబి మొదలైన దేశాల్లో వైద్యురాలిగా పని చేసింది. ఇండియా వచ్చి కొద్ది కాలం హైదరాబాద్‌లో ప్రాక్టీస్ కొనసాగించింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునేందుకు సొంతూరైనా కాటూరు వచ్చి అక్కడి నుండే ఉయ్యూరు, కానూరు, విజయవాడ, మచిలీపట్నం హాస్పిటల్స్‌లో ఎనస్తీషీయాగా వైద్యాన్ని అందించేది. వైద్యురాలిగా తనకు వచ్చిన ఆదాయం మొత్తం పేద రోగుల మందులు, వారి పిల్లల ఫీజులకు ఉపయోగించేది. తన చివరి దశలోనూ పేదవారు ఎవరైన వైద్య సహాయం కోసం వస్తే డాక్టర్ దగ్గరకు పంపడమే గాక ఒక్కో సందర్భంలో వారి ఫీజులు కూడా ఈమే చెల్లించేది. తన ఇంట్లో పని చేసే వారి పిల్లలకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకుంది.

ట్రస్ట్ ఏర్పాటు చేసి...

తల్లి అనారోగ్యంగా ఉన్న సమయంలో జ్యోతి ఆమెను కంటికి రెప్పలా కాపాడుకుంది. ఏలాంటి బెడ్‌సోర్సెస్ రాకుండా జాగ్రత్త పడింది. ఆ సమయంలోనే జ్యోతి చర్మ క్యాన్సర్ బారిన పడ్డారు. అయినా తన ఆరోగ్యం కన్నా తల్లి ఆరోగ్యాన్నే చూసుకుంది. తాను ఓ డాక్టర్ అయి ఉండి కూడా తన ఆరోగ్యం గురించి పట్టించుకోక పోవడం మాకు చాలా బాధగా అనిపించేది. తన తల్లి కోసమే జీవిస్తుందా అన్నట్టుగా ఉండేది. అలా చివరి వరకు పేదల కోసమే పని చేసిన తల్లి రాజేశ్వరమ్మ 2016లో చనిపోయారు. తన తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఆమె వారి పేరుతో ఉయ్యూరులో ఓ ట్రస్టును ఏర్పాటు చేసి దాని నిర్వహణకు, ఆఫీసు నిర్మాణానికి 30 లక్షలు ఖర్చుపెట్టింది. కరెంటు పోతే ఇబ్బంది అవుతుందని జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసింది.

తన తర్వాత కూడా...

క్యాన్సర్ వ్యాధితో చివరి దశలో ఉన్న జ్యోతి తన అమ్మ నాన్న ఆశయాలు చిరకాలం నిలవలని బ్యాంకులో తన అకౌంట్ పేరుతో ఉన్న 71 లక్షలను ఉయ్యూరులో నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకి రామయ్య విజ్ఞాన కేంద్రానికి కార్పస్ ఫండ్‌గా ఏర్పాటు చేసింది. దాని పైన వచ్చే వడ్డీని పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వృత్తి శిక్షణా కేంద్రాలు నిర్వహించాలని ఆమె కాంక్షించింది. మనుషులు పుడతారూ, చనిపోతూనే ఉంటారు. ఈ రెండు సంఘటనల మధ్య జీవితాన్ని ఎలా గడిపారు, తన చుట్టూ ఉన్న సమాజం పట్ల ఎలా ప్రవర్తించారు అనేదే ముఖ్యం. అలా నిజంగా జీవించిన జ్యోతి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. తల్లి రాజేశ్వరమ్మ ఆశయాన్ని, ఆదర్శాన్ని తేది వరకు పాటించి, తన తర్వాత కూడా పేదలకు సేవలు కొనసాగాలని కోరుకున్న గొప్ప మానవతా వాది, ధన్యజీవి ఆమె.

- కె.స్వరూపారాణి



భ్రమలు కల్పించడానికే...

(మొదటిపేజీ తరువాయి)

రూ.45 లక్షల కోట్లు కాగా, 2024-25 సంవత్సరానికి రూ.47.6 లక్షల కోట్లతో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. గత బడ్జెట్లలో దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి ఎగువకు తెచ్చామని చెప్పిందని గుర్తు చేశారు. మరోవైపు దారిద్ర్యరేఖలో మగ్గుతున్న వారికి రానున్న ఐదేండ్లు ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం సరఫరా చేస్తామని ఇప్పుడు ప్రకటించారని పేర్కొన్నారు. పేదలు, యువకులు, మహిళలు, రైతులే ప్రధాన లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించామని చెప్పినా పేదల పరిస్థితి మరింత దిగజారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ నిధులు 2022-23లో రూ.91 వేల కోట్లు వ్యయం చేయగా, 2024-25లో రూ.86 వేల కోట్లు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆహార సబ్సిడీ రూ.మూడు లక్షల కోట్ల నుంచి రూ.2.63 లక్షల కోట్లకు కుదించారని పేర్కొన్నారు. ఎరువుల సబ్సిడీని రూ.2.55 లక్షల కోట్ల నుంచి రూ.1.68 లక్షల కోట్లకు తగ్గించారని వివరించారు. కేంద్రం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ, మరోవైపు సబ్సిడీలకు కోత పెడుతున్నదని విమర్శించారు. నిరుద్యోగం, ఆరోగ్యం తదితర సమస్యలను ప్రస్తావించకుండా రామమందిరం నిర్మాణం ద్వారా రానున్న కాలంలో దేశాభివృద్ధి అవుతుందనీ, 2047 నాటికి దేశంలో దారిద్ర్యం పూర్తిగా నిర్మూలించబడుతుందని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు.

త్వరలో మరో రెండు గ్యారంటీలు

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది? ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ప్రవేశ పెట్టే ఓటాన్ అకౌంట్ బడ్జెట్లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి క్యాబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అయిదు గ్యారంటీలకోసం మొత్తం 1,09,01,255 దరఖాస్తులు వచ్చాయనీ, వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. అందులో కొందరు ఒకే పేరుతో రెండు, మూడు దరఖాస్తులు ఇచ్చారనీ, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని తెలిపారు. అలాంటి వాటిని మరోసారి పరిశీలించాలనీ, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమివ్వాలని సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. ఇంకా దరఖాస్తు చేయని వారుంటే నిరంతర ప్రక్రియగా దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ రవిగుప్తా,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హోం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

అరెస్టును సవాలు చేస్తూ..

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం విచారణ జరుపతామని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. 'మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 19పై న్యాయస్థానం వివరణ ఇవ్వాల్సి ఉంది. ఓ వ్యక్తిని ఈ విధంగా ఎలా అరెస్ట్ చేస్తారు?' అని సిబల్ ప్రశ్నించారు. దీనిపై ఈడీ తరపు న్యాయవాది తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ ఇదే తరహా పిటిషన్‌ను జార్ఖండ్ హైకోర్టులో కూడా దాఖలు చేశారని తెలిపారు. అయితే హైకోర్టులో ఉన్న పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని సిబల్ చెప్పారు.

ఇదిలావుండగా రాంచీలోని మనీ లాండరింగ్ నిరోధక న్యాయస్థానం సొరేన్‌ను ఒక రోజు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలన్న ఈడీ అభ్యర్థనను తోసిపుచ్చింది.

నిరాశపరిచిన నిర్మలమ్మ బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

కల్పన కోసం ఏదైనా పథకమో లేక కార్యక్రమమో ప్రకటిస్తారని ఎదురు చూసిన నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయి.

ఈ వరాలతో సరి

పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో రెండు కోట్ల ఇళ్లను నిర్మిస్తామని నిర్మల తెలిపారు. విద్యుత్ బిల్లుల నుండి సామాన్యులకు ఊరట కల్పించే ఉద్దేశంతో కొత్తగా సౌరశక్తి పథకాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా కోటి ఆవాసాలకు ప్రతి నెలా 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుందని చెప్పారు. ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారికి ఏడాదికి రూ.15,000 నుండి రూ.18,000 ఆదా అవుతుందని తెలిపారు.

పట్టణ పేదల కోసం కూడా ఆర్థిక మంత్రి ఓ పథకాన్ని ప్రకటించారు. 'అద్దె ఇళ్ళు, మురికివాడలు, అనధికారిక కాలనీలలో నివసించే మధ్యతరగతి ప్రజలు ఇళ్లను కొనుగోలు చేసేందుకు లేదా నిర్మించుకునేందుకు సాయం అందిస్తాం' అని చెప్పారు. అయితే ఈ పథకం లక్ష్యాన్ని మాత్రం వివరించలేదు. 9-14 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా వ్యాక్సిన్ల తయారీని ప్రోత్సహిస్తామని అన్నారు. దేశంలో మరిన్ని వైద్య కళాశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు కూడా వర్తింపజేస్తామని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి ద్వారా ఇప్పటి వరకూ 78 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణాలు అందించామని, రాబోయే కాలంలో మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. పంటలకు నానో డీఏపీ ఎరువులు అందజేస్తామని అన్నారు. చమురు గింజల రంగంలో ఆత్మ నిర్భరత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2, 3 తరగతులకు చెందిన నగరాలకు కొత్తగా విమాన సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ స్టేషన్లు, ప్రజా రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల్ని ప్రోత్సహిస్తామని వివరించారు.

స్వల్పంగా పెరిగిన కేటాయింపులు

మధ్యంతర బడ్జెట్‌లో పలు కీలక పథకాలకు కేటాయింపులు పెద్దగా పెంచలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను కేవలం రూ.26,000 కోట్లు మాత్రమే పెంచారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.86,000 కోట్లు (సవరించిన అంచనాలు) కేటాయించారు. ఇక ఆయుష్మాన్ భారత్ (పీఎంజేఏవై) పథకానికి కేటాయింపులు రూ.7,200 కోట్ల నుండి రూ.7,500 కోట్లకు అంటే కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెరిగాయి.

కీలకమైన ఆరోగ్యం, విద్య రంగాలకు సైతం మధ్యంతర బడ్జెట్‌లో కేటాయింపులు అరకొరగానే ఉన్నాయి. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయమేమంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ రంగాలకు జరిపిన కేటాయింపుల్ని సైతం పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యపై రూ.1,16,417 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.1,08,878 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే విధంగా ఆరోగ్య రంగంపై రూ.88,956 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా రూ.79,221 కోట్లు వ్యయం చేశారు.

కేటాయింపుల్లోనూ కోతలే

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం కోసం ఉద్దేశించిన కీలక పథకాలకు కూడా మధ్యంతర బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించారు. ఉదాహరణకు షెడ్యూల్డ్ కులాల వారి అభివృద్ధి కోసం ఒకే గొడుగు కింద సాయం చేసేందుకు ఉద్దేశించిన పథకానికి (అంబ్రెల్లా స్కీమ్) బడ్జెట్ అంచనాలు రూ.9,409 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.6,780 కోట్లు. షెడ్యూల్డ్ తెగలకు బడ్జెట్ అంచనాలు రూ.4,295 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.3,286 కోట్లు. మైనారిటీలకు బడ్జెట్ అంచనాలు రూ.610 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.555 కోట్లు. ఇతర బలహీన వర్గాలకు బడ్జెట్ అంచనాలు రూ.2,194 కోట్లు కాగా సవరించిన అంచనాలు రూ.1,918 కోట్లు.

పన్నులే ఆదాయం

ప్రభుత్వానికి ఇప్పుడు ఆదాయ పన్ను ద్వారానే అధిక ఆదాయం లభిస్తోంది. ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక వనరు అప్పులే అయినప్పటికీ అతి పెద్ద రెండో ఆర్థిక వనరు ఆదాయ పన్ను నుండి లభించే రాబడి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఆర్థిక వనరుల్లో 19 శాతం రాబడి ఆదాయ పన్ను ద్వారా లభించేదేనని బడ్జెట్ పత్రాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఆర్థిక వనరుల్లో 17శాతం కార్పొరేట్ పన్నులు, 18శాతం జీఎస్టీ, 28శాతం అప్పుల ద్వారా సమకూరుతోంది.

ద్రవ్యలోటును మరింత తగ్గిస్తాం

రాబోయే ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులు, సేవల మొత్తం మార్కెట్ విలువ (నామినల్ జీడీపీ) 10.5శాతం పెరగవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. తాజా బడ్జెట్ పత్రాల ప్రకారం ఈ విలువ రూ.3,22,71,808 కోట్లు ఉండవచ్చునని అంచనా. ద్రవ్య లోటును 5.8శాతానికి తగ్గించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి దీనిని 5.1శాతానికి, 2025-26 నాటికి 4.5శాతానికి తగ్గిస్తామని తెలిపారు. మూలధన వ్యయాన్ని రూ.10 లక్షల కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ సవరించిన అంచనాలను బట్టి అది సాధ్యపడలేదని తేలింది. మూలధన వ్యయం రూ.9.5 లక్షల కోట్లకే పరిమితమైంది.

ప్రతిపక్షాలపై విసుర్లు

గంట పాటు సాగిన నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగంలో... బీజేపీపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్ని తిప్పికొట్టారు. బీజేపీ మెజారిటీ వాదానికే కొమ్ముకాస్తోందన్న విమర్శను ప్రస్తావిస్తూ మోడీ ప్రభుత్వం లౌకికవాదాన్ని బలపరిచే చర్యలు చేపడుతోందని చెప్పారు. అవినీతి ఆరోపణలతో ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న విచారణలను గురించి మాట్లాడుతూ 'గతంలో సామాజిక న్యాయం ఓ రాజకీయ నినాదంగా ఉండేది. మా ప్రభుత్వానికి సంబంధించి అది సమర్థవంతమైన, అవసరమైన పరిపాలనా మోడల్. ప్రజలందరికీ సామాజిక న్యాయం అందేలా చూడాలి. అవినీతిని తగ్గించాలి. బంధుప్రీతిని రూపుమాపాలి' అని అన్నారు.

ప్రమాణస్వీకారంలో ఆలస్యమెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

నెలకొన్నదని మనుసింఘ్వీ చెప్పారు. శాసనసభలో అధికార పక్షానికి 47-48 మంది, ప్రతిపక్షానికి 33 లేదా 32 మంది ఉన్నారని స్పష్టమైందని గుర్తు చేశారు. అయినా గవర్నర్ ఇప్పటి వరకూ ఎందుకు చర్య తీసుకోలేదని నిలదీశారు. మెజారిటీ శాసనసభ్యులు మద్దతు లేఖలు ఇచ్చినప్పటికీ ఎందుకింత ఆలస్యం జరుగుతోందో అర్థం కావడం లేదని అన్నారు. 'మీరు ప్రధాని లేదా హోం మంత్రి కార్యాలయం నుండి ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారా? లేక ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులు జరపడం కోసం చూస్తున్నారా? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించేందుకు వేచి ఉన్నారా?' అంటూ గవర్నర్‌పై మనుసింఘ్వి ప్రశ్నల వర్షం కురిపించారు.

నేడు ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయమే లక్ష్యంగా సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నారు. పోరాటాల పురిటిగడ్డగా భావించే ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. రెండేండ్ల కిందట టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో దళిత, గిరిజన దండోరా పేరిట ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించడంతో భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు.

ఈ సభ విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు ఒక ఊపు వచ్చింది. హస్తం పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సభ దోహదం చేసిందని చెప్పొచ్చు. అదే సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి ఇక్కడే తొలి బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. రానున్న లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనకు ఇంద్రవెల్లి నుంచి శ్రీకారం చుడుతున్నారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతివనం నిర్మాణాన్ని ప్రారంభించడంతోపాటు నాగోబా ఆలయంలో పూజలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. రెండ్రోజులుగా జిల్లాలోనే మకాం వేశారు. ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో సమావేశాలు నిర్వహించి భారీ జన సమీకరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సభకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీ స్థాయిలో జనాన్ని తరలించేందుకు ఆ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి.

కేఆర్ఎంబీ చేతికి సాగర్, శ్రీశైలం !

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చినట్టు తెలిపారు. పవర్ స్టేషన్లపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జునసాగర్‌ను తెలంగాణ శ్రీశైలంను ఏపీ చూసుకుంటాయన్నారు. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయని తెలిపారు. తమ డిమాండ్లపై కేంద్రానికి లేఖలు రాసినట్టు ఈఎన్సీ మురళీధర్ తెలిపారు. ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదని తెలిపారు. నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని భట్టి బోర్డు ఆదేశాల మేరకు జరుగుతుందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వెళ్తాయన్నారు. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదనీ, ఆపరేషన్లు, నీటి విడుదల బోర్డు చూసుకుంటుందన్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటుందన్నారు. నిర్వహణ కోసం సిబ్బంది కేటాయింపు 40: 45 కావాలని కోరుతున్నట్టు తెలిపారు. కృష్ణాజలాల్లో 50 శాతం వాటా డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఢిల్లీ వేదికగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

మాకు అభ్యంతరం లేదు : ఏపీ ఈఎన్సీ

ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపెనెంట్స్‌లో తొమ్మిది తెలంగాణ, ఆరు ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయన్నారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఆపరేషన్ ఇరు రాష్ట్రాల నుంచి సిబ్బంది కేటాయింపు ఉంటుందన్నారు. నీటి కేటాయింపులపై త్రిసభ్య కమిటీదే తుది నిర్ణయమని చెప్పారు. ప్రాజెక్టుల నిర్వహణ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటుదని, లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీలు, మార్చి సమయంలో రైట్ మెయిన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదల చేసేందుకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్‌లో ఐదు టీఎంసీలు ఏపీకి ముందుగానే కేటాయింపులు ఉన్నాయనీ, ప్రాజెక్టుల నిర్వహణ కోసం తెలంగాణ ఒప్పుకుందన్నారు.

గందరగోళంలో రాష్ట్రం : మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రాజెక్టుల నిర్వహణకు కృష్ణా బోర్డుకు అప్పగించడం గందరగోళాన్ని తలపిస్తున్నది. ప్రభుత్వం తప్పుదోవ వెళుతున్నది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం. ఇక నుంచి చుక్క నీరు తీసుకోవాలన్నా బోర్డు అనుమతి తప్పనిసరి. పర్మిషన్ లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేయడం సాధ్యమా ! ఇంజినీర్లు, అధికారులు అక్కడకు వెళ్లలేరు. మార్పు అంటే ఇదా ? రాష్ట్రం హక్కులు, అధికారాలు కేంద్రం చేతిలో పెట్టడమా ? కాంగ్రెస్‌కు మెజారిటీ కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మేలు ఇదేనా ? తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఎవరో ఈ చర్యతోనే స్పష్టమవుతున్నది.

రాష్ట్రాల హక్కులకు భంగం కలగొద్దు: సాగునీటి రంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి

ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగించొద్దు. హక్కులను కాపాడాలి. మార్గదర్శకాలకు అనుగుణంగా నీటి వాటాలు అమలు చేయించాలి. స్వయంగా తానే చేయకూడదు. ఇది రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించడమే. అనవసర సమస్యలు రాకుండా చూడాలి. శాంతిభద్రతలను కాపాడాలి. గెజిట్‌కు భిన్నమైన చర్యలు తీసుకోవద్దు. ఏ ప్రాజెక్టును బోర్డునూ స్వాధీన పరచొద్దు. కృష్ణా బోర్డు అధికారాలను అమలు చేయడం కాదు, ఇరు రాష్ట్రాలతో ఎక్కడిక్కడ అమలుచేయించాలి.

నవచిత్రం

ఈగల్ మ్యూజిక్ అత్యద్భుతం


దేవ్ జాంద్

రవితేజ నటిస్తున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

ఈనెల 9న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్ర సంగీత దర్శకుడు దేవ్ జాంద్ మీడియాతో మాట్లాడుతూ, 'నేను సెల్ఫ్ ఫ్రీ లాన్స్ మ్యుజిషియన్‌ని. హీరో శ్రీ విష్ణు, నేను గీతమ్ కాలేజ్‌లో క్లాస్ మేట్స్. శ్రీ విష్ణుని కలిసినప్పుడు కార్తీక్‌కి కూడా నా ట్యూన్స్ వినిపించేవాడిని. ఆయన రాసుకున్న ప్రతి స్క్రిప్ట్‌కి ముందు నుంచే మ్యూజిక్ కంపోజ్ చేసేవాడిని. అలా కార్తీక్‌తో జర్నీ కొనసాగింది. ఈ సినిమా కోసం మూడు ట్రాక్స్ కంపోజ్ చేసి కార్తీక్‌కి ఇచ్చాను. ఈ మూడు ట్రాక్స్ రవితేజ విన్నారు. ఆయనకి చాలా నచ్చాయి. అలా నన్ను తీసుకున్నారు. ఈ చిత్ర నేపథ్య సంగీతం విని అద్భుతంగా చేశానని రవితేజ ప్రశంసించారు. అది చాలా తృప్తిని ఇచ్చింది. ఇందులో చాలా కొత్త తరహా సంగీతం చేశాం. ఈ సినిమాలో స్క్రీన్ ప్లే, యాక్షన్, దర్శకుడు తీసిన విధానం చాలా యూనిక్‌గా ఉంటాయి. విడుదలైన మూడు పాటలు

విశ్వంభర షూటింగ్ షురూ..


చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న ఫాంటసీ ఆడ్వెంచర్ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా కోసం చిరు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ప్రత్యేకంగా సిద్ధమౌతున్నారు. ఈ వర్క్ అవుట్‌కి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో టాప్ ట్రెండ్‌లో వైరల్ అవుతోంది. వీడియో చివర్లో 'గెట్టింగ్ రెడీ ఫర్ విశ్వంభర' అని మెగాస్టార్ చెప్పడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ నెల నుంచి చిరు ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ అవుతున్నారు.

'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తునారు.వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ : ఛోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కాస్ట్యూమ్ డిజైనర్: సుస్మిత కొణిదెల, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, సంతోష్ కామిరెడ్డి, సాహిత్యం: శ్రీ శివ శక్తి దత్తా, చంద్రబోస్.

ఈ నెలలోనే రిలీజ్



విలేజ్ బ్యాక్ డ్రాప్ లవ్ స్టోరీలోని సహజత్వాన్ని ఉట్టి పడేలా 'రాధా మాధవం' సినిమాను తెరకెక్కించారు. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో, హీరో యిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన ఈ అందమైన ప్రేమ కథా చిత్రానికి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా కథ, మాటలు, పాటలు అందించారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ మూవీ ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్ చూస్తే అందమైన ప్రేమ కథా చిత్రమని తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. హీరో, దర్శక, నిర్మాతలకు మంచి గుర్తింపు తీసుకురావాలి' అని చెప్పారు. 'మా సినిమా ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈనెలలోనే మా సినిమా రాబోతోంది. ఆడియెన్స్ మా సినిమాను చూసి సక్సెస్ చేయాలి' అని నిర్మాత గోనాల్ వెంకటేష్ అన్నారు. దర్శకుడు ఇస్సాకు మాట్లాడుతూ, 'ఓ మంచి పాయింట్‌తో రూపొందిన ఈ సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి' అని తెలిపారు.

సరికొత్త పాయింట్


అమరదీప్ చౌదరి, సుప్రీత

బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.

మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెం 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ప్రసాద్ ల్యాబ్‌లో పూజా కార్యక్రమంతో ఈ సినిమా ఆరంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ కొట్టగా, నిర్మాత ఏఎం రత్నం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శకుడు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, 'భారతీయ సినిమాలో ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్. చాలా చాలా కొత్త పాయింట్' అని అన్నారు. 'మాలాంటి కొత్త వాళ్ళని ఎం3 మీడియా ఎంతో ప్రోత్సహించింది' అని దర్శకుడు మాల్యాద్రి రెడ్డి చెప్పారు.

అమర్ దీప్ చౌదరి మాట్లాడుతూ, 'ఈ సినిమా ఎలా ఉండబోతోందని మేం చెప్పడం కంటే.. మూవీ చూసి మీరే చెప్పాలి' అని తెలిపారు. 'అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థ్యాంక్స్' అని సుప్రీత చెప్పారు.

ఎవరూ ఊహించలేరు..


గీతానంద్

గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ ఆన్'. మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించారు.

ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో గీతానంద్ మీడియాతో మాట్లాడుతూ, 'ఇదొక యూనిక్ స్టోరీ. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. డైరెక్టర్ దయానంద్ మా తమ్ముడు కావడంతో స్క్రిప్ట్ విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్ళం. మేమిద్దరం కలిసి చాలా షార్ట్ ఫిలిమ్స్ చేశాం. రియల్ టైమ్ సైకలాజికల్‌గా సాగే ఈ సినిమాతో ప్రేక్షకులు గేమ్ వరల్డ్‌లోకి వెళ్ళిపోతారు. యాక్షన్ సీక్వెన్సెస్ కూడా చాలా కొత్తగా ఉంటాయి. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది. మధుబాల ఇప్పటివరకు కనిపించని కొత్త క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది. ప్రేక్షకులు ఎవరు ఊహించలేరు అనేంతగా ఉంటుంది. ఆదిత్య మీనన్ గ్రేషేడ్‌లో కనిపిస్తారు. శుభలేఖ సుధాకర్ మా తాత పాత్రలో ఇన్స్పైరింగ్ రోల్ చేశారు. ఈ సినిమాకి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా ఉంటుంది. నిర్మాత రవి కస్తూరి ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. అందుకే విజువల్స్, పాటలు చాలా రిచ్‌గా ఉంటాయి. ప్రీమియర్స్‌కి మంచి స్పందన వస్తుంది. రిలీజ్‌కి ముందే ఈ సినిమా డిజిటల్ రైట్స్‌కు ఫ్యాన్సీ ఆఫర్ రావడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

హైదరాబాద్‌లో కబడ్డీ ఫైనల్

26 నుంచి ప్రొ కబడ్డీ ప్లే ఆఫ్స్

హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ ఫైనల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. తెలుగు రాష్ట్రాల జట్టు తెలుగు టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశమే లేకపోయినా ప్రొ కబడ్డీ లీగ్ నిర్వాహకులు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియాన్ని కీలక మ్యాచులకు వేదికగా ఎంచుకున్నారు. లీగ్ దశలో టాప్-2లో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించనున్నాయి. టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. ఎలిమినేటర్ 1లో నం.3, నం.6 జట్లు పోటీపడనుండగా, ఎలిమినేటర్2లో నం.4, నం.5 జట్లు తలపడతాయి.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.